గా నేరదు" ని బహువిధంబుల బ్రార్థించి సెలవుం గైకొని తోలుకొని యానెగొంది య
నుపురంబున నున్న జగదేకవిఖ్యాతిం గాంచిన కృష్ణదేవరాయలవారి సందర్శనం బొనర్చిన
వారు నీ వెచటనుండి వచ్చితి వని యడిగిన నేను వినుకొండ దుర్గాధీశ్వరులగు భాస్కర
మంత్రులవారి యాస్థాన కవులలో నొకండ నమటు రాయలవా రాభాస్కరమంత్రి యూఁ
తదాతయే యని యాతనిపై నీవు రచించిన పద్యం బెద్దియేనియు నొకటి చదువుమనుడు
నాకవి నిరాఘాటంబుగా మూఁడు పద్యములు వక్కాణించెను.

కం. వగ మాన్పి యర్థి కియ్యని। మగముండకు మీస మేల మరి మూతిపయిం?
దిగ గొరగఁ డాయె మంగలి। రగడందునఁ గీర్తి దోఁచె రాయని బాచా!

కం. ఏరా! రాయని బాచా। యేరా! నీకీర్తి కాంత కేలర గర్వం?
జేరాజసభల నైనను। దారాపట్టంబుగట్టె దానే రాజా.

కం. పసముత్తె మొకటిచాలును। కసవ్రాశ్చిన బిడ్డపెంటలు గంపెడేలా?
రసికం డొక్కఁడె చాలును। రసహీనులు పలువురేల? రాయని బాచా.

అటుల చదువ రాయలవా రాగ్రహాగ్రహగ్రస్తచిత్తులై "యేమిరా? భూమీశ్వరులం
బున మీసామియగు భాస్కరుండు దక్క గీతరులు మగముండలేనా?" యనుచు ద్వారవా
రుం గాంచి యీభట్టువానిం గారాగృహంబునం బడవేయుమనిన విని సరసకవితా [illegible]
[illegible] మనోద్గుప్తుండును, రసికజనవశంవదుండు [illegible] స్వభాషాభిమానసుండును నగు రామరాజ
భూషణకవీంద్రుండు రాయలం గాంచి "యోరాజేంద్రా! యిది యొక్కడి న్యాయము?
బిట్టి కృతులందిన వారు మంత్రులుండగా నర్థప్రవర్తనంబున నెట్టివారలైన నీయట్టి వారు
లేరని వర్ణించుచు వారిచ్చిన సంతసించుచు నీకుండిన నిరసించుచుఁ బ్రవర్తించు [illegible]
[illegible] నేరము? మరియు నాదాతకంటె మిక్కిలి యొసంగినవారిపై నంతకంటె [illegible]
[illegible]బుగా కృతులు రచించెదరు. లోకంబున సామంతు లెట్టివారినైన నిగ్రహానుగ్రహంబులచే
జూడవచ్చుం గాని కవీంద్రులపట్ల తమ గర్వోద్రేకంబు చూపింపరాదు. వారు సంతసించి
దీవించిరేని బ్రహ్మప్రవలై వృద్ధిఁ బొందెదరు కీర్తి నాకల్పంబుగా నాకల్పించుచుఁ గోపించి
తిట్టిరేని బ్రహ్మశాపంబుగా నశించి శాశ్వతంబుగ నపకీర్తిపాత్రింపఁజేయుదురుగా వున
నె తొల్లి భోజాది మహారాజులు కూడ కవ్యాస్థానువర్తులై యుండిరి. రసికుడగువాఁడు కవి
మాత్రిసింగని తోడనే [illegible] వాండ్లచే చెంజెల్లఁజేయక మానడు. తన్మాత్రయింత [illegible]
[illegible] వర్ణించుకన్నెట్టి యాసించువైనను చేపట్టి ప్రోచకుండఁ డెట్టి [illegible]యోగంబులవారును గ
[illegible]రులవలె శాశ్వతంబుగా కీర్త్యపకీర్తులఁ గల్పింపఁజాలరు గావునఁ గవులెంతయు మాన
లే (శ్లో॥ విద్వాన్ సర్వత్ర పూజ్యతే) యనియును (శ్లో॥ కవితా [illegible]
[illegible] యనుట వినలేదా? కాన కృతినొసఁగు నాతఁడు దానందుల

కష్టుఁడను గానోపుదునోయని విచారింపవలయును గాక!" అనుటయు నా రాయలవారాకర్ణించుటనే తమయొద్దనున్నకొని తమసన్నిధిలోని మఱియొక భట్టుకవినిఁ బిలిచి నీనా నియోగివరునిం గాంచి యోడించి రమ్మనుటయు నాతండా పల్లెయని సమస్త బిరుదాభిరాముఁడై వినుకొండకుం జనునప్పటికి భాస్కరమంత్రి మహామహోజ్జ్వలావిధాన దీక్షాదక్షుఁడై గ్రామాంతంబున నాంజనేయాలయంబునందుఁడి యాపద్మవానిం గాంచి యెదురేగిన నబ్భట్టుకవి ఓయీ! భాస్కరుండనువాఁ డెవ్వఁ డెచ్చటనుండు ననుటయు నయ్యా యేన యబ్భాస్కరుండ మీకు గావలసిన పనియేమని నీవేనా యడిగిన తప్పక దాతలకగ్రేసరుండవై యర్థుల కిచ్చువాఁడ వట్లయిన నీపై పద్యంబు చదివెద వినుమని యొకపద్యము చమత్కారముగ చదివెను.

ఉ. ఒక్కఁడు మాంసమిచ్చె నటి • యొక్కఁడు చర్మముఁ గోసి యిచ్చె వే
ఱొక్కరుఁ డస్థి నిచ్చె నిక • నొక్కఁడు ప్రాణము లిచ్చె వీరిలో
నొక్కొకపట్టునం బ్రతిక • నోపక యిచ్చిరో? కీర్తికిచ్చిరో?
చక్కఁగ జూడు మంత్రికుల • సంభవ! రాయనమంత్రిభాస్కరా!

అని పద్యమును జదివిన నీకేమి కావలెనని పలుకఁ నేనిన్ను పొడుగనవలెనని కోరుటయుం బొంచిదనియంగీకరించిన నొకమాసంబు సరిగాని నిన్ను పొడపవని చెప్పి యవధియేర్పరచి యాగు రాయలవారి వృత్తాంతంబు వ్రాసిపంప వారొక క్షత్రియమాయోధంబును, తమసన్నిధిలోని యొకమంత్రినిబంప నాతండేతెంచి భాస్కరమంత్రిని గాంచి నను మా భట్టుకవిచేఁ బొడిపించుకొనుట కియ్యకొంటివా? అట్టిమానస మాధ్యస్థంబు గావలయు నని కొండవీటి ప్రభు గు నల్ల వేమారెడ్డి, జిల్లముకొండ ప్రభువగు ననుమల కొమ్మిరెడ్డి, తంగెళ్ళ మాచిరెడ్డి మొదలగు సామంతులంగోరిన వారిచెంతం బొడుచుటకు నొప్పుకొనిరి యొక నాఁడా భట్టును, భాస్కరమంత్రియును సుస్నాతులై సభామంటపంబునకుం జని భాస్కరమంత్రిని సభామధ్యంబునఁ గూర్చుండ నిడి యాభట్టు కుసుంభరసపూరితంబగు కృత్రిమఖడ్గంబున నమ్మంత్రివక్షంబున శ్రీహరీ యని చేతికొలందిం బొడుచుటయు నప్పుడు లోపలి కృత్రిమరక్తంబు నం జొత్తిల్లుటయు సభాసదులగుం డెల్ల విభ్రాంతులై నిశ్చేష్టులై యుండ భాస్కర మంత్రి నవ్వుచు నోయీ! కవిమణీ! నీవు నాచే బొడుచుకొనుట కోరి పొడుచుకొనుట కేమి? నాకుపోవునాఁటు లేదు. నూటికి గానిం కొకసారి నూఱుసారులు బొడుపవలసి యిష్టంబేని ప్రసాదంబున నే బొడిచిన గంటు మాపునేకాని నేనొకండుఁ బొడిచితి నొక్కనా రుఁడాన కోరితింగాని పలుమారు బొడుపఁగోరఁ గాన నింకఁ బొడుపవల్ల, నీయట్టి ధైర్యశాలిని దానశూరుని జూడలేదని వినుతించుచు నీవృత్తాంతంబు దాపెక యాను రాయలవారికిఁ దెలియవ్రాయ వారు సంతసించిరఁట! ఇట్టి యభట్టుకవి తిమ్మగ ప్రాస్కు

మంత్రిపోఁక రచించిన పద్యము.

సీ. ఫణిరాజు తనశిరోమణు లక్ష్మి కిమ్మనో, యని విష్ణు క్రిందటఁ బణఁగి యుండె
తనలోమణుల శ్రీతజేంచ్చునో యని, వనధిసంతసమును నొందకుండె
సుకరవాక్యము నెవ్వరి కిమ్మనో యని, తరణి యగ్గిరి చుట్టుఁ దిరుగు చుండె
కైలాసవరమే కనికిమ్మనోయని, యుగ్రుఁ డక్కడ కావలుండె బూనెఁ
రాకనీదానవిఖ్యాతి యఖిలదిశల| మించి విలసిల్లె నీకీర్తి నెంచఁ దరమె
తక్షితి దేవేశ గామెనో తండ్రి నిన్ను| ప్రణుతనగధైర్య! రాయని భాస్కరార్య.

అను నీపద్యంబొనరించి సబహుమానంబుగా నాభట్టుకవి తన రాయలవారి యొద్ద [illegible] సాంతంబును వినిపించిన రాయలవా రత్యంత సంతోషాశ్చర్యభర సమన్వితమానసులై [illegible] భాస్కరునిచేఁ బోషింపఁబడిన భట్టుకవి నవలోకించి మ [illegible] యొసంగుమని యడిగిన నతఁడు ప్రాణదానం బొనరించె నడిగిననింక నే మి యొసంగఁగలను? మాంసంబయిన నిమ్మనని చదివిన పద్యము.

క॥ దేహాంత రాయని బాచఁడు| కాకాలు గణించుపిన్న కాలము నాఁడే ;
ఆకేళ్వ మియ్యనేరఁడు| దాకును కొమ్మయ్యఁ డట్టి దాతలు గలరే?
[illegible] ప్రాలయినను ప్రాయయును| నావాప్రియఁడు ప్రాసెనేని వ్యయమయినన్
[illegible] తావకీయ్యఁడు| భావజ్ఞుఁడు రాయనార్య భాస్కరుఁ| డెలమిన్ ॥

అని యిట్లు [illegible] మానంబైన దానంబు చేయునా? అని రాజడుగ నో [illegible] సందేహంబేల? అని భట్టు వక్కాణించిన రాయలవారు తమయాస్థానంబునం గల [illegible] నిరీక్షించి మీరాభాస్కరుపాలికిం జని యాతని భార్యనిమ్మని యాచిం [illegible] భాస్కరుం డర్థిజనజనకుండు మేము కీర్తి పుత్త్రిల మ [illegible] జేయనోపమనియు, నాదాతకును మాకును వర్ణతారతమ్యంబునుం [illegible] నామాత్రంబున కైనను తదీయవర్ణజులఁ బంపుటయుచితంబుగా [illegible] కింబుగా వారలఁ దప్పించుకొనుచు, రాయలు తదీయకులజులగు [illegible] పావించి యిట్టులనే యుపదేశించిన వార లంగీకరింపకున్న నెట్ట [illegible] అపుడు వారిరువురు భాస్కరు సందర్శనంబునకేగి రట్టిసమయంబున [illegible] నొక విప్రశిఖామణియగు సేనమయాజి యనునాతని యగ్రత [illegible] భాస్కరుండు కుటుంబవృద్ధిచే వర్ధిలు నెడ నా సేదమయాజియు నీ [illegible] ద్వితీయపుత్త్రికకు నెచ్చోటం గానక మరలనీ భాస్కరు [illegible] కొనుమని ప్రార్థింప వల్లెయని యుద్వాహంబై కొన్ని [illegible] దదీయ పునస్సంధాన మహోత్సవంబునం దెలుగు చుండ

యనేకభూసురాగ్రహరాదిమార్గణగణంబుల నిష్టార్థవితరణంబులచేఁ బరితృప్తులం గావించుచున్నెడ నీయిరువురు దత్సమీపంబునకుం జనినం జూచి సగౌరవంబుగా వేదమయాజీ బహుబహూకృతుల నొనర్పంబూనిన, వారినిం గనుంగొని నీ వొసంగుబహూకృతులం గైకొన మనిన, నాదాత జామాత యగుభాస్కరమంత్రితో వారల యభిప్రాయముం దెలిసిన నాభాస్కరమంత్రి వారలం గని మీమనోరథం బెద్ది యని యడిగిన వేదన కిచ్చెదవేని కోరెదము; లేకున్న నిన్నపయశోదూషితుం జేసెద మనిన విని, నేనడిగిన వేదన నవిప్రతం బూనితిఁ గాన సందియ మొందక యడుగుం డిచ్చెద ననిన వారిలో నొకఁడు నేను బ్రహ్మచారి నగుటయును నీ కిరువురుకళత్రములు కలుగుటయును తటస్థించెఁగాన నీరెండవభార్యను నా కొసంగు మని వేఁడిన నాభాస్కరుం డత్యంతసంతోషితహృదయుండై పతివ్రతాతిలకం బగుతనరెండవభార్యం గనుంగొని నీవు పతివ్రతవును, సత్కులసంజాతవు నయితివేని పతిమాటలమితి దాఁటరాదనుమాటం బట్టి నాయాజ్ఞ మీఱక, ఈవిప్రవరు నంగీకరించి నన్ను సత్కీర్తిమంతునిగాఁ జేయుమని యొడంబఱచియాబ్రాహ్మణునకు సంకల్పపూర్వకముగా దానం బొసంగిన వేదమయాజీ మొదలగు బంధురాజీ యుత్సాహశూన్యం బైయున్నం జూచి యర్థికిచ్చెద నని లేదనుట మహాపాతకం బనియును, విప్రుని మనస్సంతోషంబువాటింపంజేయుట బ్రహ్మలోకావాప్తి యనియును నే నీతనికి నాతి నొసంగితిని, మున్ను సూర్యవంశసంభవుం డగునొక మహారాజు తన భార్య నొకవిప్రుం డడిగిన నొసంగి విశేషయశోభూషితుండయ్యె నని వారలనూఱడించి సువర్ణభూషణాంబరంబు లొసంగి చందనప్రసూనమాలికాలంకృతులం జేసి యారేయి కేళికాసదనంబున వారల నుంచ నెంచి తొలుత నావిప్రుని లోనికిం బనిచి పిదప దనసతీమణిం బనుప నాబ్రాహ్మణుం డామెం గను రేగి ప్రణమిల్లి తల్లీ! నీవు జగదేకపతివ్రతవు, నేను నీపుత్త్రుఁడ నగుటం జేసి నాయందలివాత్సల్యంబున మజ్జనకుం డగు భాస్కరమంత్రి నుంత నేను మనిన నాసాధ్వి యట్లు లొనరింప నాభాస్కరుం డిది యేమి? అని యాలకించియుం దెలిసికొని, ఓవిప్రులారా! ఇట్టిపని యొనరించితి రిది యేమియుచితం బని యడిగిన నోతండ్రీ! కృష్ణదేవరాయలవారియాజ్ఞచే మేమిట్లు లొనరించియు మీవలన లేదనువాక్యంబుఁ బలికింప నేరమయితిమి. నీవదాన్యత్వం బనన్యసామాన్యంబీ కన్యకామణిం బరిగ్రహింపుము మని ప్రార్థించిన నొల్లక మఱునాఁ డరుణోదయంబునఁ గాలోచితకృత్యంబుల నిర్వర్తించి కొలువుండినసమయంబున నీవిప్రులే భాస్కరునిం గని, ఈమె నేమిచేయుదుము? ఎవరి కొసంగుదుము? అని యడిగిన వారిం జూచి మీయిష్ట మగువారి కిండు! అని భాస్కరుండు వచించిన, బ్రాహ్మణులు నీవే మాకిష్టుండవు. నీకే మేమిచ్చెద మని ప్రార్థింప నొల్లకుండిన నందొకవిప్రుండు చెప్పినపద్యము.

క. బొంకుట సుర సేవించుట
బొంకుట యాయుష్య మడఁగిపోవుట గాదా?
బొంఁ కాదువానిపాలిఁక
అం కాదుదానిభాగము రాయనిబాచా!

అని ఈపద్యము చెప్పి భాస్కరమంత్రి! నీ వాడితప్పని సత్యవ్రతముగల దాన శౌర్యము విడువక యిప్పుడీవు మా కిష్టమయినవారల కిచ్చుకొండని పలికిన మా కిష్టుండవు నీవే యటి గ్రహించుట మమ్ము నొల్లవైతివి. ఈ పతివ్రతాశిరోమణి నీకత్యంతకీర్తిఁ దెచ్చెఁ గాన నీ మంచి కీర్తించుచు మన నెట్టికేలకలు లోనరింప నానందభరితులై యావిప్రులు స్తుతించి చెప్పిన శ్లోకము,

శ్లో. కృతేయుగే బలిర్దాతా, త్రేతాయాం రఘునందనః
ద్వాపరే సూర్యపుత్రశ్చ, కలౌ రాయనభాస్కరః.

అని కీర్తించి మణికనక వస్తువాహనాదుల బహుమాన మంది యాబ్రాహ్మణులు రాయలకడ కేగి తద్వదాన్యావంత కల్యాణగుణగణంబు లుగ్గడించిన నచ్చెరు వంది యా సార్వభౌమశిఖామణి భాస్కరునింజూడఁ దలంచి వినుకొండదుర్గాధీశ్వరుం డగుకోనబు ద్దారెడ్డిగారికేర మీమంత్రి యగుభాస్కరునిం జూడ నత్యంతకౌతూహలం బగుచున్నదిఁ గాన నతనిఁ నాపుణ్యనిధిం బంచిన, తద్దర్శనం బొనరించి కృతార్థుండ నయ్యెద నని యాజ్ఞాపత్రికం బనుపనం జూచి యతం డోమహానుభావా! నీవిచ్చట మంత్రిత్వం బొనరించుటచే నన్నత్యంతకీర్తిమంతునిం జేసితివి. ఇపు డారాజమహేంద్రుం డగు శ్రీకృష్ణదేవరాయలు సమ్ముఖంబునకు నేగి వారిదర్శనం బొనర్చి నన్నుఁ గృతార్థునిం జేయు మనిన భాస్కరుం డిట్లని రాజా! ఇపుడు నాచేత ద్రవ్యము తక్కువగానున్నది అచట ననేక [illegible] నర్పణఁ జేయఁ జెపరు. వారివలన కీర్తిఁ గనుట కసాధ్యంబు. కాన నే ననటి కిం జనఁ జాలనని పరుసవేదిగల యల వేమారెడ్డిమొదలగు మాదృశులము నీకు వశ్యులమై యుండ నీకు ధనలోపంబు కలుగునే? నీ కెంతద్రవ్యంబు కావలయు నంత మేము నీకు నొసఁగెదము అని శపథం బొనర్చి భాస్కరుని రాయలవారిసన్నిధికిఁ బంపిన నతఁ డా విజయనగరము రాజధానిం బ్రవేశించెను. అంత నాయింతాకాంతుం డగు భాస్కరుని రాజు కేగి విశేషసత్కారం బొనరింప నూహింప నక్కడి మంత్రివరుం డగుఅప్పాజీ యను [illegible] గలతిమ్మరుసు మిగులనసూయచే నాభాస్కరునకుఁ జేయుగౌరవముం [illegible] రాజుతో [illegible] గాఁ దగు రెడ్డియొద్దమంత్రి. ఇతని కింత [illegible] సేయఁ [illegible] నెదురేగుటవాని తనయాస్థానంబున కతనిం బిలిపించి [illegible] వం బొనర్చి సముచితంబగు గృహంబున నుండ నియమించి కొన్నిదినంబు లామఁ

త్రిపురనితో మైత్రిసలిపి యొకనాఁడా భాస్కరునిఁగని యోమంత్రి [illegible]
దినములలో నొకమార్గ్యగ్రహణము పట్టు నప్పుడు మన మిరువురు [illegible] స్నానమా
చరించి దానాదికంబుల విప్రులందనియించఁ జేయవలయునని భాస్కరుం [illegible]
జదేవేంద్రా! నీ వఖండనవఖండభూమండలాఖండలుండ వేను [illegible]
కాంతరము కలదు. నీతో సమంబుగా దానం బొనర్ప [illegible]
తుంగభద్రానదిలో స్నానదానంబు లాచరింపఁ [illegible]
టులనాచరింపక తీఱదని నిరోధింప నియ్యకొని [illegible]
బుత్తెంచి యగణ్యధనంబుఁ బంపుఁ డని వ్రాసిన [illegible]
చూచుకొని వారలతిఘనంబగుధనంబు స్వకీయ [illegible]
గంబునఁ దద్ధనంబు లాధనంబు మార్గమధ్యంబున [illegible]
రాయల కొప్పగించిన వారి నొరు [illegible]
గక భాస్కరమంత్రి తనప్రభువులకు [illegible]
తొలుతటిపనె మిగుల ధనంబు పంపఁ దద్ధనంబులను [illegible]
చుకయును దనకుఁ జేర కుండుటచే భాస్కరుండు [illegible]
డ్డివారి నెడ్డివారిగా నెఱుంగక మోసపోయితి [illegible]
గంబు సేయ నిశ్చయించికొని విపసంగ్రహం [illegible]
బరుదేర వారిరువురుం దుంగభద్రానదికి స్నానంబు [illegible]
స్నాతులయి యుర్వీసుపర్వుల కభీష్టదానంబులు [illegible]
నీతం బయినధనంబు చెంగట నిడుకొని భాస్కరుండు [illegible]
ను. ఇట్లు పరస్పరము నామ్రేడితంబుగా నొసంగుచుండి [illegible]
బు పరిమితం బగుటచే నీషదవశేషం బగుటంగాంచి [illegible].

శ్లో. ద్రవిణం పరిమిత మమితవ్యయినం, జన [illegible]
హీనాంశుక మిన పీనస్తనజఘనాయాః [illegible].

అనుశ్లోకం బుగ్గడింపుకొనుచు నిఁక లేవనుచుండు [illegible]
రణం బని యెంచుకొని స్వాభీష్టదైవంబగు శ్రీరామచంద్రు [illegible]
డుకొని ధ్యానించి విపపాత్రంబునైఁ జేయిడి శ్రావుబట్టె [illegible]
రుండగు శ్రీరామచంద్రుండు భక్తవత్సలుండు [illegible]
పాత్రంబున స్వకీయముద్రాంకంబులగు శ్రీరామ [illegible]
మాగ్రహప్రాప్తంబులగు శ్రీరామమాడల నొసంగసాగెను. [illegible]
ప్రభు విడుధనంబుకంటె నామ్రేడితముగా నొసంగినను [illegible].

[illegible] రాత్రి [illegible] హామంబులవనుక నిచ్చి యిమ్మంత్రివరున కింతధనం బె [illegible] దనరు ధనాభావంబును నలసత్త్వంబును గ్రిమంబు [illegible] యిష్టవాక్యమూర్ధన్యుండు ధన్యుండుగావున భగవ [illegible] కిరణకృణీకృతరాధేయుండయి యున్నవాడు. [illegible] రెల్ల పంపినధనంబును మనకోశాగారం [illegible] గా నంతయు నొసంగిరం జాలవయ్యెను. అతనితో సాటి [illegible] మనటులను, వసుంధరాదేవి నిక్షేపయూ [illegible] క్రమంబుగా సమధికంబుగాఁ దోఁచుచున్నయది. కావున [illegible]. ఇఁక మనము విరమించుట లెస్స యని పలికి [illegible] ఇలాబృందారక బృందంబు లీరా [illegible] దానశాలి [illegible] విశదంబుగా వసువులం బ్రసరించుటను నిస్తేజస్కు [illegible] పూర్వకంబుగా కోలాహలం బొనర్పసాగిరి. అం [illegible] భాస్కరుండు ద్వారపాలకులం జూచి [illegible] తన సంశితుండ వగుచున్నవాడు సంతుష్టి [illegible] యంతఃపురంబునకుం జనియె. మీఁదట [illegible] యరుణోదయం బగుటయు నవ్వాసరంబున నస్తమ [illegible] ధనరాశీకంబులు దనుపుమ నటుల వాసరత్రియంబు గడిపె. అట్టి [illegible] దానదీక్షాధురంధరత్వమునకు నారాజశిఖామణి వెఱఁగంది సపరివా [illegible] మంత్రిదేవేంద్రా! నీవిట్టి దేవతాప్రసన్నుండవగు [illegible] చినయపరాధంబుల సహింపు మని ప్రణామపూర్వకంబుగా [illegible] యాస్థానంబునకుం దోడితెచ్చి సముచితాసనాసీనుం జేసిభట్టుమూర్తిం [illegible] యిమ్మంత్రిచంద్రుండు [illegible] భాస్కరుండు సుమీ! అని ప్రశంసించిన నారా మరాజభూషణ కవీంద్రుండు రచియించినపద్యము:

మ. [illegible] రిపు డేల భాస్కరులు? భా[illegible] సునాథ!; పుత్రా! వసుం
[illegible] దొక్కఁడు మంత్రియయ్యె; వినుకొండ [illegible] రాయనామాత్యభా
స్కరుఁ [illegible]; నయినన్ సహస్రభుజశాఖల్ లే; వవేయున్నవే!
[illegible] దానము నేయుచో రిపుల హేతిన్ వ్రేయుచో వ్రాయుచోన్

అని యిటుల నుతియించిన భాస్కరుండు భట్టుమూర్తిని గాఢాలింగనం బొనర్చి [illegible] యాదరించెను. ఆసమయంబునఁ గృష్ణదేవరాయ [illegible] వారా మంత్రితిలకంబునకు వనర్ఘ్యంబులును, దేవతాదత్తంబులు నయినపచ్చలకడెయుం

బులు బహుమానంబుగా నొసంగఁబూన నేను దాతను గాని ప్రతిగ్రహీతం గాను నవ మయంబునఁ దొలుత రాయలు గాంచిన భాస్కరుండు పెంచివచ్చెను బిచ్చి భాస్కరుని గాంచి కుయువార్రం బొనర్చి ఇదియేమి మంత్రిశేఖరా! నీ మహాదాతృత్వదాక్షిణ్యా తుగ్యంబులకు మెచ్చి యీరాజు నీవు భాస్కరుండవు గావున కిరణంబులు బట్టి యభ్యు దయంబు నొందఁ దలంచి సవినయంబుగాఁ బ్రార్థించి యమూల్యంబుగా మహాయం బుచే నీ మరకతకంకణంబుల సమర్పింప నేల యొల్లవు? నీవు బ్రాహ్మణుండవే! నియమ నయనసమయంబునఁ బిత్రుసన్నిధిని భిక్షం గయికొంటివిగదా. ఈ రాయ లఖండభూ మండలాధిపతుండు గావునఁ బిత్రుసమానుం డితఁ డిచ్చినం బుచ్చుకొనుట సముచితంబు. నీ ప్రతిక్షిప్తంబులు పలుకక స్వీకరింపు మనినం గయికొనియెను. అప్పుడా భట్టుం జూచి నిన్ను పెంచి యింతవానిం జేయుట చేతఁగదా యిటులఁ బ్రాప్తించె నని యారాజ సార్వభౌముండు నిన్ను వంచింపఁదలంచి ప్రాణమానదానంబుల కతసంకీర్తులనే నడిగిం చిన నీ విచ్చితి వితఁడే వంచితుఁడయి నీవు మహానుభావుండ వని నిన్ను ప్రార్థించి పూ జించె నిది కష్టంబుగాఁ దలంచి నాయం దాగ్రహింపకు మనిన భాస్కరుండు వారిం జూచి సుతుం డెట్టికష్టం బాచరించినను తండ్రి సహించుట యుచితంబు కావున కీర్తిప త్రింపఁ దగునే వొనరించు కష్టంబు లయిన నిష్టంబులుగాఁ దలంచితి నని యతనిం దనసమీ పంబునఁ గూర్చుండ నియమించి నప్పు డాకవి చెప్పినపద్యము.

క. ముసలావె వేర్లిందన్నుల, పసనంటిది లోభివానిబ్రతుకు సకతిగొ్‌సె
పసిబాల ఐయసువంటిది, రసికుని జీవనము మంత్రిరాయని బాచా!

అని నీ వత్యంతసరసాగ్రేసరుండ వనూనదానకర్ణుండ వనుటం జేసి నిన్ని రాజ దే వేంద్రుం డిచటికిఁ బిలువ నంపి కృతార్థుండయ్యె నని మఱియుం జెప్పినపద్యము.

క. పన్నిద్దఱుభాస్కరులని, యెన్నికఁ జూచినది కల్లయిద్దఱు గాదా?
మిన్నున నొకభాస్కరుఁడును, పన్నగ వినుకొండ నున్న భాస్కరుఁడొకఁడున్.

అని నుతించు నెడ రాయలా భాస్కరుం జూచి నీవు మహానుభావుండ వనేకవంది మాగధసంస్తూయమానకీర్తిధుర్యుండ వగుట సర్వలోకప్రసిద్ధుండవు. నీపద్యంబులం దిం టి పేరు మదీయనామాంకితంబగునటుల ప్రతిపద్యమునందును నానామాంకం బిడవల యు నని ప్రార్థించె నది మొదలు తొంగరుచీటి వారనుగ్రహనామంబు విడిచి రాయని భాస్కరుం డను నామ మమరిచి తత్పూర్వగృహీతపద్యములను దిద్దుబా టొనరింపఁజేసె యాచంద్రతారార్కంబగు సత్కీర్తి బ్రహ్మాండకటాహంబునఁ బ్రకాశింపఁజేసెను.

ఇది మొదటి దగురాయనింమంత్రిభాస్కరుని చరిత్రము ముగిసెను.

శ్రీరస్తు.

రెండవమంత్రియు భాస్కరునిపుత్రుండును నగు కొండనామాత్యుని చరిత్రము.

సీ. పరవాతయై మఱి ◆ వలయముల్ కవి కిచ్చె, దండిభాస్కరుసూతి ◆ కొండమంత్రి

ఒకానొకనాఁ డీకొండనామాత్యుండు సకల సముచితపరివారపరివృతుండై వాహ్యాళి వెడలినం జూచి యొకమాగధవంశజుండగు పరిస్థాతి రామరాజు యనుమహాకవి యాదండనాథుని కెదుటఁ దటస్థించి ఓహో! యీతండు సకలమంత్రిపుంగవాగ్రేసరుండగు రాయనభాస్కరమంత్రీంద్రునందనుండు గాన ప్రభు! కావున నాఁడిట్టి యుత్సాహసామర్థ్యంబులు కారణంబు గాదు. ఇతండు, "యథావిజస్తథాంకురః" అనునట్లు లోకమంతయు తా దక్షతాదక్షమంబులు గాఁ బొంచుచుండె నని సంతసించి కైవారంబుగాఁ జెప్పినపద్యము.

శా. కాండాపీర్ణవభాండభూపతిన్నృప ◆ వైరిక్షమాశైలేయాసూ
కాండాటోపకేతుమాతుల బలా ◆ కాశసప్రింబితీమదు
తాండాఖండలమండిపాండురయశః ◆ కర్పూరకోటిభవ
త్కొండా! రాయనిమంత్రిభాస్కరునికొం ◆ డా! దండనాథాగ్రణీ!

అని యీపద్యముం జదివిన కొండనదండనాథుండు తనవిద్యాగురు వసుభట్టాచార్యులవారిం జూచి యీకవి రచించినపద్యము నాలించితిరే? అనిన నప్పండితాఖండలుండు నప్పద్యంబు హృద్యంబుగా నుండుటకు చోద్యం బంది యోమంత్రికుమారా! నీవను సమస్తశాస్త్రాలంకార విజ్ఞానభాసురుండవు. రసికాగ్రేసరుండవు. దానరాధేయుండవు రాయనమంత్రిభాస్కరుని నందనుండవు. నన్నడుగం బనియేమి? పద్యమెఱుంగినకవికి బహుమానం బిచ్చుట కీర్తి యని మీతండ్రి బిరుదుచేత వహించి నిగంతరదానవినోదశాలి యయ్యె నదియునుం గాక,

గీ. కూడు యుడకయున్న ◆ పీనెనపద్యమే, ప్రభువువారి యిల్లు ◆ పాడుసేయు
ఔషధంబు పథ్య ◆ మలనడ కుండిన, మృత్యువగుచు రోగి ◆ మ్రింగుకరణి.

క. పద్యముచెప్పినసుకవికి, హృద్యముగా నీయనట్టి ◆ హీనాత్ముని నా
పద్యము పాపై కఱచును, ప్రద్యోతితకీర్తికాండ ◆ భాస్కరుకొండా!

గీ. పడుచు గడినవాని ◆ పద్య మిచ్చినవాని, కడుపు కిడినవాని ◆ నడుపవలయు
నడుపలేనివాని ◆ నయవిదు లెంతురా?, భువిని భాస్కరేంద్రు ◆ పుత్ర! కొండ

ష్టు శిక్షింపుట వంచించుటకుఁ గాదు. రెండవకడియంబునుం గూడ నొసంగి సన్మా[illegible] నించుటకుగానఁ గయికొమ్మని యిచ్చి యిట్టి నన్ను దూషించుట పాడియే? అనసక్క[illegible] [illegible] మూడుపాదంబు లిట్లని రచియించె.

“ గండా మొండికిఖుఁడిబండలకు లెక్కల్ సేయఁ బెక్కల్ సుమీ !
చండారాతికలాటవీదహనచంచద్జైత్రయాత్రిలస
త్కాండా! రాయనిమంత్రిభాస్కరునికొండా! దండనాథాగ్రణీ!

అని స్తుతియించి బహుమానంబు లంది దీవించి చనియెనఁట. ఇట కొండమంత్రి [illegible] బహుకాలంబు సత్కీర్తి వడసెను.

ఇది రెండవమంత్రియగు రాయనిమంత్రిభాస్కరుని కుమారుం డగుకొండవదండ నాథుని చరిత్రము ముగిసెను.

మూడవమంత్రి.

రాయనిభాస్కరమంత్రి మనుమం డగు

రామలింగభాస్కరునిచరిత్రము.

[illegible] భాస్కరునకు కీర్తియనకు [illegible] ఘనరామలింగభాస్కరుఁ డొకండు॥

[illegible] భాస్కరుని [illegible] కాలమున చిన్నవాఁటు నుండియు [illegible] [illegible] [illegible]. ఇటు ఉండ నొక నాఁడు [illegible] [illegible] [illegible] విందు [illegible] జని భాస్క[illegible] [illegible] [illegible] పెద్దనిఘంబులం జేర్కొనుచు [illegible] జని యతండు న తించుట విని యామహా[illegible] [illegible] [illegible] జనించినవారిలో నిపుడున్న వారిలో నున్న [illegible] కాన నీవలన నామహాత్ముని చరిత్రంబు విని కృతార్థుల మయితి మని [illegible] యొకపద్యం [illegible]

చ- సహజ[illegible] [illegible]జాతులు గూఢచరోదయ[illegible]
మహిమలు, గోత్రవిద్విషద • మాత్యులు రాత్రిచరానుకూలధీ
సహి[illegible] మందవర్తనులు • సర్వసమానులు రాజసేవక
గ్రహ[illegible] గానవచ్చె మన • రాయనిభాస్కరుఁ డస్తమించినన్.

అని యీపద్యముఁ జదివి తదీయ పౌత్రుఁడగు రామలింగమంత్రి నిక్షేపించి యిట్టుని పద్యం బొకటి పఠియించెను.

" క. రాయని బాచనితోడనె। పోయెఁగదా। కీర్తికాంత " అని భట్టు చదివిన విని రామలింగమంత్రి పోదన భట్టేదియన నిదిగో। అనిరత్నఖచితంబగుపూర్వము భాస్కరుఁడు సంధ్యాఁదన మొసర్చుకొను బంగారపుటరివాణఁబోసంగ గయికొనియిటుల పఠియించెను.

" అయనమనుమఁడ వని నిను। పాయదురా! రామలింగ ♦ భాస్కరమంత్రీ! అని ఇటుల నప్పద్యంబు సంపూర్ణంబయ్యెను.

క. రాయని బాచనితోడనె। పోయెఁగదా కీర్తికాంత, పోదే దిదిగో।
అయనమనుమఁడ వని నినుఁ। బాయదురా। రామలింగ ♦ భాస్కరమంత్రీ।

అని తొలియాఁడి మరియునుం జెప్పిన పద్యము.

సీ. కడఁగి మేఘుం డేక ♦ కాలంబువనెగాని, కామరాష్ట్ర నేవేళఁ ♦ గురియఁగలదె?
కల్పభూరుహ మొక్క ♦ కాలంబునవెగాని, గరిమ నేవేళలఁ ♦ గాయఁగలదె?
కామధేనువు నేక ♦ కాలంబునవెగాని, పెంపొంద నేవేళఁ ♦ బిదుకఁగలదె?
కమలారి తానొక్క ♦ కాలంబునవెగాని, యేవేళ సమ్మతంబు ♦ [illegible]
పలుచనైకాఁక నాపుల ♦ పాటులేక, పట్టువెందక చిల్లర ♦ [illegible]
అనుదినం బర్థులకొసంగెందారశ ! ఘనిని, మనసునగణ [illegible]

ఇట్లు [illegible] భట్టు విడిముట్టు [illegible] జటిలి పట్టు మేలు మేలుగణంబులుగల యలతిమాకడ్డి సుతుఁడవు [illegible] రాజ్యాధిపత్యంబున కెల్ల స్వాతంత్ర్యాధికారం [illegible] భువన కథుంత్యైశ్వర్యయశస్సమృద్ధుల నొసఁగుచు [illegible] రసాయనంబులును ననపాయంబుగఁ [illegible] తా గణసూర్త్ణ [illegible]

ఇది మూఁడవ మంత్రి యగు రామలింగభాస్కరమంత్రి [illegible]

నాలుగవ మంత్రి యగు

గోపరాజు రామప్రధాని చరిత్రము.

సీ. గణకనిర్వాహంబు ♦ కల్పించెనూరూర, మహి గోపరాజు [illegible]

ఈ మంత్రిశేఖర పరమేశ్వరుండిప్పుడు చెప్పుచున్న కృష్ణదేవరాయలకంటె పూ

య్యెంపగు గజపతి సంతతిసంభవుండయిన గణపతిరాయ క్షితిపతికి నమాత్యసత్తముండై
యి యతని సామ్రాజ్యం బఖండిత కళింగ భూమండల సముద్దండంబుగఁ బాలింపుచుండి
యొకనాఁడొక విప్రుం డనన్యసామాన్యంబగు బ్రాహ్మణార్థంబునకు నామంత్రణంబుఁ జేసిన
నావిప్రుండియ్యకొని తాను దారిద్ర్య పీడితుండగుటం జేసి యవలంబించిన కృషివ్యాపా
రంబు గలవాఁడగుటఁ దద్గ్రామాధికారియగు నొక యగసాలి కరణము పన్నరయాకలా
సంగు మరి చేయు నిర్బంధంబుచే బ్రాహ్మణార్థంబునఁ దనాజ్ఞాబద్ధుండై యతనిరచ్చసావ
డియొద్దిక బడియుండెను. అట్టియెడ మంత్రిసార్వభౌములందగు రామప్రధాని యావి
ప్రుని స్వానార్థము తెలుపందగువారలు బనుప నావిప్రుఁడు నామంత్రణంబుసేయ
నాబ్రాహ్మణుం డాకరణపాలిం జూచి యోయీ! యాకలు రేపుచెల్లించెదను. మంత్రిం
మనవి జేసి నా [illegible]. నేను భుజించి వచ్చిన గాని తక్కిన విప్రులందరు
[illegible] ప్రతిజ్ఞ [illegible] చెను. అనుటయు రాతరి
[illegible] చెల్లించ వయితి గని దండించు యాప్రేమ
[illegible] నంగీకరింపుము. ఇత్యాద్యనేక
[illegible] సేనసముతి గయికొందు నని [illegible]
[illegible] బ్రాహ్మణార్థంబు నటింగవు
[illegible] లినేదరివావపు రేపు [illegible]
[illegible] కాలు [illegible] దైవము నిద్ర [illegible]
[illegible]
[illegible] చేయుచు నొక్కమ్లేచ్ఛభటునిం జూచి ఘనం
[illegible]
[illegible]
[illegible] ఇట్టిదుర
[illegible]
[illegible]
[illegible]
[illegible] మేమాపాక [illegible] మరియు నా బ్రాహ్మణుని [illegible]
[illegible] యాద్యంతంబు దెలుప
వాఁడు బ్రాహ్మణాజ్ఞయటుగాని యాక లాసంగక యావిప్రుం బోని ననియును, తన
కంతయవసరం బున్న నందు యాక లాసంగి విప్రునిం బిలిపించుకొనవచ్చు నన నా

వార్తవారేగి మంత్రివరున కిట్లెంగింత నాహా! ఎంతమునకు రాజుండు? వీని నీ యుద్యోగంబునుండి తొలఁగింపఁజేయవలయు. కానిండు. అయాకల మనభాండాగారంబులోని విం గొనిపోయి యావిప్రుని గొనిరం డాపిమ్మట జూతమని యాద్విజు రావించి పితృకార్యంబు నిర్వర్తించుకొని యాగసాలి కరిణీకంబులం దొలంగించి బ్రాహ్మణుల కయ్యధికారంబు లిప్పింపఁ దలంచి తద్విషయంబులగు శాసనపత్రిక లనేకంబులు లిఖించి తదాలోచనాయత్తచిత్తుండయి యుండ నొకనాడు దైవజ్ఞముఖోద్దీపితంబగు రాఁగల సూర్యోపరాగవృత్తాంతంబు నాలించి తద్దేశవాస్తవ్యులగు ధరామరుల నెల్ల రావించి యాగ్రహణసమయంబున మనగణపతి దేవరాజేంద్రుండొసంగు గోభూసువర్ణాదిమహాదానంబులం దెవ్వరి కేదియిష్టంబగు సాధనంబు వారు కోరిరేని దత్సమయంబున మీర లెవ్వరవ్వసుమతీపతికి దృగ్గోచరులు కావలదు. [illegible] నియమించి వారిచే ననేక ప్రమాణంబులం బడసి తానును వారికిం దగువారికిం దగునిష్కృతి [illegible] యుండునంత నయ్యుపరాగం బేతేర స్నానార్థంబు మంత్రియును ధరణీశ్వరుండును నదీతీరంబునకుం జని స్నానంబు సేయుగమకించునెడ నచ్చోట నొకరుండైన బ్రాహ్మణుండు గనుపడమింజేసి రాజు మంత్రింజూచి ఇదియేమి? బ్రాహ్మణు లొక్కరుండైన నిక్కడఁ గానంబడఁడక్కజంబుగా నున్నదని దేవా! [illegible] కాని మతిరహితుండు కానరాఁడు. పుణ్యసమయం బతిక్రమించుచుండె. సంకల్పంబు చెప్పవే. స్నానం బొనర్పమనిన రాజతనిం జూచి నేనీసమయంబున దానం బిచ్చుట. నీవు నియోగి వగుటంజేసి బహుమానార్హుండవే కాని దానార్హుండవు కావనిన నమ్మంత్రీశ్వరుండు తవసార్వభౌముండునుగాళున నప్పుడ రచియించి చదివిన పద్యము.

ఉ. మానసుండు బ్రాహ్మణకులంబున [illegible] కాని దు
ర్దానదురన్నముల్ గొనఁడు [illegible] కార్యముల్
దీనులఁ బ్రోచు [illegible] వేఁడఁబోనఁడిం
పూనినభక్తితోడుత నియోగి [illegible]?

అనుపద్యము విని నియోగి దానార్హుండు కాఁడని యేశాస్త్రంబు పల్కాణించె? చెప్పు మన నారాజు నిరుత్తరుండై [illegible] నియోగికి దానమీవచ్చుంగాని నాచెంత సంతతంబును లెక్కవ్రాయుచుండుటంజేసి దానార్హుండవు కావని రామన్న మాటలాడ జెప్పినపద్యము.

ఉ. వ్రాయుట దోసమా? [illegible] సుతదారరక్షణా
పాయముకై నియోగి నయి పార్థివసేవ యొనర్చి నంత నే
పాయెనె వంశశీలములు? బాగుగ మున్నలచిత్రగుప్తులున్

వ్రాయరె యెల్లలోకముల • వారలు చేసినపుణ్యపాపముల్.

అను నీపద్యము జదివిన రాజు నిర్వచనుండై కొంతతడ వుండి వ్రాయువాఁడ వయిన నీవమ్ముంగాని కవి వసటచే బహుమానార్హుండవు గాని దానార్హుండవుగావనిన మరల రామప్రధాని రచించినపద్యము.

చ. కవి కమలాసనుండు త్రిజ • గత్పతియైన పినాకపాణియున్
గవియె తలంపఁగాఁ గవులు • గారె పరాశర బాదరాయణుల్
కవికృతపుస్తకగ్రహణ • గర్వితు లబ్బురు పూజ నొందఁగా
కవులటఁ? దానపాత్రములు • గారఁట? యిట్టివెపో విచిత్రముల్!

అని యీపద్యము జదివి మహారాజా! నీ విచ్చుదానం బిపుడు పరిగ్రహించెద, క్షేత్రంబు నిరీక్షించి బీజనిక్షేపంబును పాత్రంబు పరీక్షించి దానంబునుం గావించిన నిహపర సౌఖ్యంబులుం గలుగు నని పండితోత్తములు వచింప వినియుంటివేగదా! నీవొసఁగు దానంబునకు నేను పాత్రుండ. నేనును వేదవేదాంగవేత్తను. కావున నవశ్యంబు దానం బిమ్ము. పరిగ్రహించెద నన మంత్రిని జూచి రాజు మంత్రి! నీ వేమి కోరెదవో యిట్టిసమయంబున దాని నొసంగ కూడిన రాజధర్మంబుగా దిచ్చినఁ బుచ్చుకొని న న్నేమి చేసెదో యని మదీయచిత్తంబు సంశయాయత్తంబగుచున్నదనిన మంత్రీంద్రుండు మహారాజసార్వభౌమా! స్వామిద్రోహం బొనర్చునట్టి మంత్రి పంచమహాపాతకంబు లొనర్చినం గలుగు నరకంబులం బడు. నేనట్టిద్రోహినిగా ననుట దేవరదివ్యచిత్తంబునకు విశదంబే యయినను నేనయినం బ్రమాణం బొనర్చెద నమ్ముమని త్రిమూర్త్యాత్మకమగు సూర్యనారాయణపరబ్రహ్మంబు సాక్షిగాఁ ద్రిలోకపావనియగు గంగ సమీపంబున ననృతం బాడుదునే? నమ్ముమని రాజునకభయప్రదంబులగు ప్రమాణంబు లాచరించి తదనంతరంబ సంకల్పంబు చేయించి యారాజును సుస్నాతుం గావించిన నతఁ డేమికోరెద వనుడు నిచ్చెద ననిన నోమహారాజచంద్రా! నీప్రభుత్వకారణంబు లగుశాసనముద్రాంకంబుల వాసరత్రయంబు నాకొసంగి మదీయచిత్తానుకూలంబుగా నడుపు మనిన నట్లెయని రాజటు లొనరించె. పిదప నారామమంత్రి యఖండభూమండలస్వతంత్రాధికారియయి తద్దేశగ్రామవాసులగు గణకోత్తముల రావించి యాయావేళ శాసనపత్రికల నొసంగెనపుడు వారల కతిశుభసూచకంబు లగు నిజనీతిధర్మంబు లిట్లుపదేశించె.

క. అధికార మబ్బినప్పుడు, బుధులు ప్రమోదించి వీఁడె • పురుషోత్తముఁడం
చధికంబుగఁ గొనియాడెడు, విధమున వర్తింపఁదరమె • వేల్పులకైనన్.

మ. విధిసంకల్పముచే నొకానొకఁడు తా • విశ్వంబు పాలించుచో

బధిరంబెక్కువ చూపుతక్కువ సదా • భాషల్ దురుక్తుల్ మనో;
వ్యథతో మత్తతతోడ దుర్వ్యసన దు • ర్వ్యాపారతన్ జెందు న
య్యధికారాంతమునందుఁ జూడఁబలదా • యాయయ్య సౌభాగ్యముల్.

క. ఉద్యోగ మొదవినప్పుడు, సద్యోమద మొదవు పూర్వ • సరసతలుడుగున్
విద్యావంతున కైనను, విద్యాహీనునకు వేరె • వివరంబేలా?

ఉ. పండితులుం గవీంద్రులును • వందులు మాగధు లర్థులాశ్రితుల్
నిండినవేడ్కతోఁ గడు • నేర్పున సత్కృతి సేయకున్న వా
రొండొకవేళఁ గోపమున • నుగ్రమతిన్ శపియించిరేని యు
ద్దండతఁ దిట్టిరేని ఘన • దైన్యము నొందరె యెంతవారలున్.

భగవంతుఁడును బ్రాహ్మణోత్తముల నధీనులుగా వచియించె.

శ్లో॥ దైవాధీనం జగత్సర్వం, మంత్రాధీనంతు దైవతం
తన్మంత్రం బ్రాహ్మణాధీనం, బ్రాహ్మణో మమ దేవతా.

అని యుండెను. మఱియును భీమకవిప్రముఖులాగ్రహించి శపించినపద్యములు.

ఉ. వేములవాడభీము నొక • వెట్టిగఁ జూచి కళింగగంగుఁ డీ
జామునఁ గాదు రేపు కడు • సందడి తీఱినవెన్క రమ్మనెన్
మోమటుచూడఁగాఁ దగదు • ముప్పదిరెండుదినాలలోపటన్
జాము తదర్థమందతని • సంపద శత్రులపాలుగావుతన్

బంగారుకామయ్యం దిట్టినపద్యము.

క. అంగజసంహారుఁడదగ, సంగరభీముండు వ్రేళయు • సమరాంగుళ్లిం దై
యింగలపుకట్టెఁ జూచిన, బంగరుకామయ్య మేను • భస్మం బయ్యెన్.

అని యీరీతిగా కవి తిట్టిన నిట్టులయ్యెంగాన నిహంబున నపయశంబును పరంబున నరకావాసంబును కలుగునుగావున నట్టివారిం బాధింపఁదగదని యొన్నని యోగ్యకుల నుపదేశించి కరిణీకంబు లొసంగి తనకీర్తి ప్రకాశింపఁ జేసెనట.

శ్లో. శ్రీమాన్ గణపతిక్ష్మాపో, గణపత్యన్వయోద్భవః
గోపరాజాన్వయామాత్యో, రామాఖ్యోగణకాగ్రణీః
గణకానాంహితార్థాయ, సద్వ్యవస్థాపనాయచ
గోత్రశాస్త్రాంకేంద్రాణాం, సంఖ్యాయాంశాలివాహనే
రక్తాక్ష్యబ్దేభాద్రపదే, శనివారేర్యమగ్రహే
గ్రామస్థావరవృత్తీనాం, సాక్షిణస్సర్వదేవతాః

అనిస్థాపించిన నారామమంత్రీంద్రునిం గని స్వకీయకవియగు నందికయందు

మొగతాటివెంకటరాజు చెప్పినపద్యములు.

సీ. తనకీర్తియాచంద్ర • తారార్కముగమంత్రి, కులులకుఁ గరణిక • ముల నొసంగె
నతిథిసంతర్పణ • మనుదినంబు నొనర్చి, ఖ్యాతిగా హరిహర • ప్రీతిచేసె
వర్ణాశ్రమాచార • నిర్ణయంబులనెల్ల, వేదోక్తరీతిగా • వెలయఁజేసె
ఘనవిప్రవందిమా • గధకవీంద్రుల నెల్ల, నగ్రహారము లిచ్చి • యాదరించె

నతఁడు శ్రీగోపరాజాన్వ • యాబ్ధిచెందురుఁ, డనఁగ విలసిల్లెఁదనసాటి • ఘనులు పొగడ
మంత్రిదేవేంద్రుఁ డనఁగ స్వ • తంత్రలీల, మంత్రికులహేళి రామయా • మాత్యమౌళి.

సీ. ఏఁడెవో దుష్టారి • వీరమంత్రికఠోర, భూధరంబులకు దం • భోళిధార
వీఁడెవో కవిరాజ • గాఢదారిద్ర్యాంధ, కారంబు లణఁగించు • కమలహితుఁడు
వీఁడెవో బహునీతి • విద్యానిరూఢిచే, సురగురు గెల్చిన • శుభకరుండు
వీఁడెవో చతురబ్ధి • వేష్టితావనిఁ గల్గు, బహుమంత్రికులసార్వ • భౌమమూర్తి
ఈతఁడే సర్వదేవతా • ప్రీతికరుఁడు; ఈతఁడే గోపరాట్కుల • శీతభానుఁ
డని కవీంద్రులు పొగడఁగ • నతిశయిల్లె, మంత్రిజంభారి రామయా • మాత్యశౌరి.

ఇటు లాయువేశజనంబులకు కరణీకంబులు కల్పించె నది మొదలు వైదికంబున నియోగంబు ననుభేదంబునకెక్కెఁ గాన్పించుటయ కాని శాఖాభేదం బించుకేనియు లేక యటున్నెకరీతిగా నుండెనట. ఈమహానుభావుండు సమస్త సుజనాగ్రగణ్యుండయి కీర్తి యాచంద్రతారార్కంబుగాఁ బ్రవర్తింపఁజేసెను. ఇది నాలుగవమంత్రి యగు రామమంత్రిచరిత్రము ముగిసెను.

కరణము మల్లమంత్రి చరిత్రము.

సీ. దుర్గమయ్యక శత్రు • వర్గంబుతోఁ బోరెఁ, జెల్లుగాఁ గరణము • మల్లమంత్రి

ఈయన రామగిరిదుర్గంబున నొకగడిమన్నె కోటకధికారి యగు సాళువ చెంచుభూపాలుఁ డను రాజసింహునిమంత్రి. ఆరాజసింహుఁడు మోక్షప్రదంబు లగుసప్తపట్టణంబుల యాత్రలు సలుప నేగునెడ నీ కరణముమల్లమంత్రికి సర్వస్వతంత్రాధికారం బొసంగి చనియె నంత విని యిది సమయం బని శత్రురాజన్యులసేన లాదుర్గంబు ముట్టడింపఁ దలంచి ముట్టడిం గావించిన శక్తిత్రయచతురుపాయపంచాంగషాడ్గుణ్య నైపుణ్యాగణ్యుండు సకలజనవిరాగ్రగణ్యుఁడు దోర్దండలాగ్రంబున నఖండంబుగా భండనం బొనర్చి చువైరికాండంబుల యుద్దండవేదండహయకాండపదాతిమండలరథప్రకాండంబులఁ జెండుచెండుగా ఖండించి విజయలక్ష్మీసమేతుండై యధికసత్కీర్తిశాంతుండయి ప్రబలుచుండునెడ యాత్రాసమాప్తి గావించుకొని యాగోత్రాంతకుం

డై తెంచి తద్వృత్తాంతంబంతయు విని యత్యంతసంతోషాద్భుతకరుణాక్రాంతస్వాంతుం డై యా మంత్రివరుని నాలింగనాదిబహుబహూకారంబులచే సంతుష్టుం గావించియనే కాగ్రహారాదు లొసంగె నయ్యెడ నతని యాస్థానకవియగు మాగధవంశజుండైనకూటి సుబ్బరాజు స్తుతియించిన పద్యము.

క. గంటము ఖడ్గముతోడుత, వంటిన జగదీశ్వరులయు ♦ నవసరమైనన్
గంటము శంతముకో యకా? కంటకరిపువ్యూహభల్ల! ♦ కరణముమల్లా!

క. వంచింపఁజనదు మంత్రికి, వంచించినఁ గీర్తిగలదె ♦ వసుమతిలోనన్
బెంచవిసిన కోయనునా, కం చవిసిన మాయ గాక ♦ కరణముమల్లా!

క. కరణము గ్రామాభరణము, కరణము తమకంకవారి ♦ కాభరణంబౌ
కరణము నృపునుపకరణము, కరణముకులవార్ధిచంద్ర! ♦ కరణముమల్లా!

అనియనేకవిధముల నుతియించె నామల్లమంత్రియు నఖండకీర్తిమంతుండై సౌఖ్యభోగంబు లనుభవించుచుండె నిది యాయుదయమంత్రి యగు కరణముమల్లమంత్రి చరిత్రము ముగిసెను.

బండారు కేతన్న మంత్రిచరిత్రము

సీ. ఆత్మీయతపముచే ♦ నర్థినాలుకమడ్డు, కేడించె బండారు ♦ కేతమంత్రి

బండారుకేతన్న యను నొకమంత్రికరుం రాయల సభలో వ్యాపారికుండుగా నుండి యొకభట్టును పెంచి విద్యాధికునిం జేసి పోషించుచుండెను. అవందితుండగు రామరాజు బండారు కేతనమంత్రిని తప్ప నితరరాజులను మంత్రులను గూడ కయివారంబుచేసి నుతింప నని ప్రతిన గావించి సంచరించుచుండెను. అట్టియెడ ననేక పర్యాయంబులు కృష్ణరాయలును తన్మంత్రియును నప్పరుసు గాంచి కయివారంబొనర్పకుండుటచే నారాజవరుం డాసంగతి గ్రహించి మంత్రించినాంచ నిది యేమి అప్పా భట్టులు కయివారంబొనర్పకుండుట వింతగా నున్నది. నీవెట్టి నియమంబు పెన్నడైనఁ గంటివే? అని యాభట్టువని యాస్థానంబున నుండువాని నడిగి యడిగె రాజకవివృత్తాంతం బంతయుం దెలిసికొని యాబండారు కేతన్న నపటికిం బిలిపించి నీభట్టునన్నుఁ గని కయివారం బొనర్పఁడయ్యె నట్టినుతభిమానం బితనియందె కంటిని. ఇతనుండుచుండుగాన మని యడిగిన నాకేతనమంత్రి యతనిస్వభావం బట్టిది. కాని గర్వము కాదనివి న్నవించిన రాజాభట్టునుం జూచి కయివారం బొనర్పవేమీ? లేదా? అని యడుగగా భట్టు బండారు కేతన మంత్రిని నుతించిననాల్కతో నితరు లెట్టివారైనను నేను నుతింప నని ఖండితముగా నాడిన నాగ్రహించి నీవు ననుఁ బొగడ కుండిన నీనోటి లో నుండుకునీసపుముద్దు పోయించెద ననిన మద్దు పోయించినను నేనతని పద్యమే పఠి

వేదను గాని యితరుల నుతింపనని పలికిన రాజప్పుడే సీసము కాచించి యాతని నోటం బోయించు నెడ నాబట్టుతన యిష్టదైవమగు శ్రీరామచంద్రుని హృదయారవిందంబున నిడిబండారు కేతనను నుతించి నాలుకచే మడ్డుపట్టిన పద్యము.

ఉ. ఆలములోన నోడమికి ♦ నన్యవధూటులదిక్కు వోమికిన్
మేలిమికైనఁ జొక్కమికి ♦ మెచ్చివచో వృధగామికిన్ మహీ
పాలితకీర్తిలోలుఁడగు ♦ బండరు కేతన నీతిపాటికిన్
నాలుక మడ్డు పట్టెద మ ♦ నంబున రాముని నిల్పి వేడుకన్.

అని కాఁగిన సీసపుమడ్డు నోటఁ బట్టినచేఁ దలపై యమృతోపమానం బయ్యె అదిచూచి రాజు వెఱఁగుపడి ఆహా! నీకిట్టి యపాయంబు కాచించి నీమహాత్త్వం బెఱుంగక మూఢత్వంబున నిటుల సలిపితిని. నాయపరాధంబు సహించి యనుగ్రహంబుచే నాశీర్వదింపు మనియు నిన్ను యిటుపలుకుటకు గాని చర్మమాంస నిర్మితకంఠంబుగాదు. ఇట్టి మహిమ నెచ్చటం గనుటయు, వినుటయు గూడ లేదనియు, భట్టును బహువిధంబులఁ గొనియాడి బండరు కేతనమంత్రిం జూచి నీకవియును నీవును నన్నుం గరుణింపుఁడనిన నామంత్రి యాజ్ఞాపించిన వానింగయికొని యాసుకవి దీవించి యథాసుఖంబున నుండెను. కేతనమంత్రియు నిందుకు రాజచంద్రునిచే మునుపటికంటె నధికంబుగాఁ గారవింపఁబడుచు విశేష విఖ్యాతిం గాంచెను. ఇదియే అవమంత్రి యగు బండారు కేతనమంత్రి చరిత్రము ముగిసెను.



ఏడవమంత్రియు మంత్రిభాస్కరుని మామయు నగు వేదమయాజి చరిత్రము.



సీ. కవి పామువేఁ జావఁ ♦ గను నాయువాతని, కైయిచ్చె వేదమ ♦ యాజిఘనుఁడు॥

ఈవేదమయాజి యనుప్రధానశేఖరుండు పెల్లముకొండ యనుదుర్గమున కేగి వందికులుం డగు మొగతాటి రామభద్రరాజసుకవి యీ వేదమయాజిపయి నొక కృతి రచియించుకొని యా పెల్లముకొండ యనుదుర్గములోని కరుగునంతకు సాయంకాలమగుటచే నారాత్రి యుక్కడ వసియించి రేపటియుదయంబున నాఘనుదర్శనంబు గావింతు ననుకొని గ్రామాంతంబున నున్న శ్రీమదాంజనేయస్వామి వారి యాలయంబున నిద్రించిన నాఁటి నిశీథసమయంబున నొకకౄరసర్పం బతనిం గఱచి పంచత్వంబు నొందించెను. తత్ప్రాతఃకాలంబునం దాదేవతాపరిచారకుం డావార్త వేదమయాజి కెఱింగిం

చిన నామంత్రి పరమేశ్వరుండు విషాదాకులస్వాంతుండై యచ్చోటికేఁగి యాతనిం జూచి యతని పరిచారకులతో మీరెవ్వరిచటి కరుదెంచుట కేమికారణంబని యడిగిన వారలయ్యా! మేము కీర్తిం గొనియాడెడి భట్టుకులులము మమ్ముం బోషించుచున్న యీకవి మీపయి నొక్క పద్యంబు రచియించి మీదర్శన మొనర్చి మీయనుగ్రహంబున సంప్రాప్తం బగు ద్రవ్యముం గొని మమ్మును తన కుటుంబమును పోషింపం దలంచి యిచ్చటి కరుదెంచి పాముచేఁ గఱువంబడి కాలధర్మంబు నొందె నని వార లత్యంత చింతతో విచారించుచు విన్నవించిన వారల నూరడించి తనయిష్టదైవం బగు వాయునందనుం జూచి ప్రార్థించి తద్వరప్రసాది యగుటచే నా కేళి నుపలక్షించి స్వామీ! లోకంబున నపకీర్తికంటె మరణం బతిశుభం బని యార్యు లెన్నుదురు. నన్నాశ్రయించి సంపదలందఁ గోరి యీకవి యిచ్చటికేతెంచి పంచత్వంబుఁ గాంచె నట్టియపకీర్తి నొందుటకంటె నితనితోఁ గూడ నేనును బరలోకంబున కేగినం బరమశుభం బగు నని తద్దేవతాపగణసమీపంబున దా నొకగండకత్తెరం బరిగ్రహించుకొన నూహించిన తత్స్వామి తనయుం డతని ధైర్యసాహసానుగ్రహపరోపకారాదిగుణంబుల కత్యాశ్చర్య మంది తన కతఁ డతిప్రియభక్తుండు గావునఁ బ్రసన్నుండై యో మంత్రివర్యా! యిట్టి దారుణకృత్యంబు సలుపుట కేమిపని? కాలంబు సమకూడె. ఇట్టి పని కీ వికనైన కార్యం బొనరించుట యుచితంబు కాదు. నీ కేబది వత్సరము లాయువు కల దిప్పుడేల నీపని యవలంబించెద వనిన నాస్వామిని స్తుతియించి దేవా! నీవు నాయం దనుగ్రహించి నా యాయువులో సగ మీతని కిచ్చి రక్షింపు మని సవినయంబుగా వేఁడిన నతని కారుణ్యంబునకు మెచ్చి యాకవిని సంజీవితుం జేసి యయ్యాంజనేయమూర్తి యంతర్హితుం డయ్యె. నాకవి నిద్రించి లేచినటుల దిగ్గన లేచి చాల ప్రొద్దెక్కె నని యావలావలం జూచునెడ నతని పరిచారకులా నేదమయాజి చేసినవృత్తాంతంబు విన్నవించిన భట్టు విని యద్భుతచిత్తుండయి కయివారం బొనర్చి స్తుతియించిన పద్యము.

ఉ. మీఁదవెలుంగు హస్తశశి ◆ మేటికళంకముఁ గప్పఁ, గ్రిందటెక్కె
రోఁదముదున్న శేషఫణి ◆ రోచులఁ గప్పఁ, సుధాపయోధిలో
నీఁదెడు కృష్ణుఁ గప్పఁ, పర ◆ మేశ్వరుకంఠముఁ గప్పఁ, గప్పి మా
నేదసుయాజికీర్తి యిల ◆ నిల్లెను దిక్కులఁ బిక్కటిల్లుచున్.

అని నుతించిన నతని కనేక సత్కృతు లొనర్చి డిగ్గ తవిశ్రాంతకీర్తికాంతుండయి సుఖంబున నుండెను. ఇదియేడవమంత్రి యగు నేదసుయాజి చరిత్రము ముగిసెను.

ఎనిమిదవమంత్రి యగునాదెళ్ల యయ్యనమంత్రిచరిత్రము.

సీ. పేటాలుపునియల ♦ విసుతులఁ జెండాడె, నాజిలో నాదెళ్ల ♦ యయ్యలయ్య॥

ఈమంత్రి కంఠీరవుం డలవేమారెడ్డియొద్ద దండనాయకుఁడు. ఇతనియేలిక యగు నా రెడ్డికడకు కృష్ణదేవరాయ లొకజాబువ్రాసెను. అది యేమనిన, రెడ్డిని వంచింపఁదలంచి చదువుకొనినయెద్దు, సంసారివాగ్వ్యభిచారి, లాజెపతివ్రత, మాఁసిదున్న అను నీ నాలుగువస్తువులు మీసంస్థానములోఁగల వని వింటిమి గాన చూడవలయు నని యభిలషించెదము. ఆవస్తువు లతివేగంబునఁ బంపవలయునని వ్రాయించిన జాబుంగని తనమంత్రి యగు మామిడి సింగన్నను బిలిపించి యిట్టిజాబు వ్రాయించుటకుఁ గారణం బేమి? మనతావున నీవస్తువులెటు లున్నవి? అని యాలోచించుచుండ నీ యయ్యన్నమంత్రివరుఁడు మహీవరుం గని దేవర యాజ్ఞ యొసంగిన నీనాలుగు వస్తువుల నారాయలసంస్థానంబునందే కాన్పించి వచ్చెదననిన వల్లె యని యాతం డాజ్ఞయొసంగిన జని తిమ్మరుసుం గనిన నతఁడితనిం గని నీ వెవ్వఁడ విచ్చటి కేల వచ్చితి వన నేను నియోగిని. నాయింటిపేరు నాదెళ్లవారు. నాపేరయ్యపరాజు. మీరఖిలవిద్యావిశారదులు. మీయొద్దఁ గొన్ని విద్య లభ్యసింప నిట వచ్చితి ననిన నీ విదివఱకేమివిద్య లభ్యసించితి వని యడిగిన నయ్యా! యేఁబదియారు దేశములనుంచి వచ్చిన యుత్తరములం జదివి వానికి జబాబులా యాభాషలతో వ్రాయఁగల ననిన నప్పరీక్షం గావించి సంతసించి యతనిచేతికి తనదస్త్రమిచ్చి యింటిపెత్తన మతని యాధీనం బొనర్చి యతని రాయలసభకుఁ దోడ్కొనిచనియె. తద్వృత్తాంతం బంతయు రాజున కెఱింగించిన నతఁడత్యంత కౌతూహలంబున నీదస్త్రము దెచ్చునట్టి యధికారం బితనికి నిమ్మని సెలవొసంగె. అట్లతఁ డొనరించు నొకానొకనాఁడు ఢిల్లీపాదుషా పంపిన పారశీక రాజ ముద్రాక్షరచిహ్నంబులుగల జాబు రాయలవారీక్షించి యప్పా! చదువు మనిన నాతఁడయ్యయ్యన్న చేతికిచ్చి చదివించి మాటలఁ దాఁ గయికొని తాను సింహాసనాధీశుని వానికిక్రింద నుంచుకొని యితరగోష్ఠిచే [illegible] బసకుఁ జనియె. అది రాజవరుం డుపలక్షించి సభవారు లేచి వెడలిన పిమ్మట మఱల నపటికిం జని యాజాబుఁ గయికొని యీయప్పయనున కింతగర్వ మేనిచ్చిన యధికారంబునంగదా యని తల పంకించి వీని శిరచ్ఛేదముఁ గావించు మని లోకమంత్రి నుంచెను తాను స్వగృహంబున కేగి శయనించె. ఈ యప్పాజీ గృహంబునకుం జనితన యంగీజేబులోఁ గంపపత్రికల వీక్షించి యాజాబు లేకుండుటచే నత్యంత చింతాకులస్వాంతుండై తనగృహంబునఁ గల పసుపంజలో వాడినవస్తువులు జాబితా వ్రాసి సుతుండు బాలుఁడగుటంజేసి తనభార్యను రావించి యీయయ్యన్నం జూపి యితఁడతిమతిమం

తుండు; మనపుత్రునివలె నితఁడు మిమ్ము బోషించు; ఇతనియాజ్ఞలోనుండి గృహకృత్య
ములు సలుపుఁడని సెలవొసంగి యయ్యన్నకు ఈచిన్నవాఁడు నీకు సోదరుండు డీయిల్లాలు
నీతల్లి; కావునఁ గాపాడు మేసేగెద ననిన నయ్యన్న స్వామీ ! మీకిట్టి మనశ్చాంచ
ల్యము కలుగుట కెద్ది కారణంబనిన నాయప్పరుసును వానింగనుంగొని డిల్లీజాబు తివాసి
క్రిందనుంచి మఱచితి నది రాజునకు దొరకు, దానమోసంబు సంభవించు ననిన నవ్వి
యన్నపుత్రుఁ డింతటిపనికేనా మీవంటి ధైర్యహీనాదు(?)లు చింతించుట, నేనాజాబు
సృష్టించి మీకు మిక్కిలి మేలొనర్చెద నని యాయుత్తర మాయుత్తరక్షణమందే యిం
చుకయు భేదంబులేకుండ వ్రాసి యతనికిం జూపిన విశ్వసించి మిగుల సంతసించి య
తం డుదయసమయంబున లేచి కాలోచితకృత్యంబులు నిర్వర్తించుకొని రాజదర్శనా
ర్థంబు చనసముద్యుక్తుఁ డగువంతకుమున్న రాజు సభలోనికి వచ్చి యాగ్రహంబున తిమ్మ
ర్సును బిలిపించి యాజాబేది? యని యడిగిన నయ్యన్న చదువుమనియె. ఇదివఱకు త
న చేతియుత్తర మొకవకీలుచేతి కిచ్చి రాజు జాబు పరీక్షించు మని నియమించె. అందు
తప్పు గలిగిన నూరకుండుము లేకున్న సరిసరి యని చెప్పు మని యాజ్ఞాపించి యతని
నొకచోట నునిచి యాయప్పర్సునొద్ద నున్న యయ్యన్న నీక్షించి యేది నీజాబు చదువు
ము వినియెద మని యాగ్రహంబునఁ బలికిన అయ్యన్న జాబు దీసి చదివిన రాయల వకీ
లాద్యంతంబుగా విని సరిసరి యని వక్కాణించి యో మహారాజ ! మాతృక పుత్రికవలె
పుత్రిక మాతృకవలె నున్న దని విన్నవించిన రాజు తిమ్మర్సుం గాంచి యీయుత్తరం
బెవ్వరు సృజించిరి? నిజంబు చెప్పవేని శిరంబు ఖండించెద ననిన నీయయ్యపరాజు సృ
జించె నని యథార్థంబుగా నుడివిన దస్కతు మొహరు లేవి చూపు మనిన నల్లీశ్వరు
మొహరు దస్కతులు సృజించిన తద్రూపము లని తెలిపి శిక్షింప నయితి. దేవర సెల
వొసంగిన ట్లొనర్చెద ననిన చూచి మెద్ది యని యభయం బొసంగి వటుల గానించె
అందులకు మిగుల విస్మయం బంది అప్పాజీని ప్రాణమానంబు లితఁడు కాపాడె. ఇతఁ
డు నీకొడుకు గావలె నన మేనల్లుఁ డగును నని చెప్ప నట్లేని నీకూఁతు నితనికొసం
గి పరిణయంబు సేయుమని రాజానతిచ్చిన తిమ్మర సట్లు గావించె. ఆపట్టణంబున తి
మ్మర్సుగారి గృహసమీపంబున నొకవేశ్యపుత్రిక సౌందర్యాతిశయంబుచే నించియుండ
దాని నీయయ్యపరాజు చూచి కోకోక్తకసాముద్రికాది సమ్మతంబుగా పద్మినీ లక్ష
ణంబు లుపలక్షించి దాని తానె భోగిని గా నుంచ నిర్ణయించి యుండె. అట్టియెడ నావే
శ్యరజస్వల యయిన, తనమాత తత్కులాచారపద్ధతిగా నెవ్వరేని యొక్క ధనశాలిచేఁ
గన్నెరికంబు గావించుట కూహించిన నాకన్య తల్లిం గని అమ్మా! నే నయ్యపరాజు
వరించితి, ఆతనికంటె నితరు నొల్ల నాతనిఁ బ్రార్థించి దోడితెమ్మన నవ్వేశ్యమాత య

ట్లు గావించెనట! కతిపయవత్సరంబు లరిగిన కాలంబున తిమ్మరుసుకూఁతునకు యుక్త
వయస్సు ప్రాప్తించిన నిషేకంబు సేయం దలంచి యారాత్రి కేళీగృహంబున దంపతు
ల శయనింపఁ జేయ నయ్యప్పరాజు తనభార్య కొప్పుచేతంబట్టి యొకదెబ్బ గొట్టిన న
ప్పుమారి యతిసుకుమారి గావున నబ్బాధ కోర్వఁజాలక విలపించిన నేతెంచి తిమ్మరుసు
తనపుత్రియేమని పిలువఁ దీయకున్న నారాత్రి రాయలసన్నిధి కేగి యాగ్రంథం బెఱిం
గించిన నతఁడాయయ్యప్పరాజు శిరచ్ఛేదంబు గావింపుఁ డని యాజ్ఞాపింపఁ గింకరు ల
ప్పూర్వంబున నుదయకాలంబున నతని నూరేగింపఁజేయుచు రాజవీధిఁ జనుచుండ
నవ్వార్త యాలించి వేశ్యకన్యకయొకతె సువర్ణ భూషణంబులతో పసపుఁ గుంకుమ
యు సువాసినుల కొసంగుచు సహగమనంబొనర్ప పరేతనిలయంబున నొకగుండంబు గం
ఘటింపఁజేసి యందు తదుపకరణంబులుంచి యయ్యప్పరాజుతోఁగూడ వెనువెంటం
జనుచువధ్యస్థానంబుదరికిఁజేరె. అచట నాతలవరు లతని వేగ శకటారోపణంబు గా
వించి నిలువంబెట్టిన నయ్యయ్యప్పరాజు వేశ్యం గని నీ విచ్చటి కేల వచ్చితి వన నది
దేవా! దేవరతోడ సహగమనం బొనర్ప వచ్చితి ననిన నీ కేమి వేశ్యపుత్రిక క నేకులుం
దురు, నీయభిప్రాయం బెఱుఁగుమనిన స్వామీ! నామన సెఱిఁగి యిట్లాడుట మీకుచి
తమేనా? ఇంక సన్నిట గురువచనంబు నలయింపకుఁడని మ్రొక్కిన నతిముదమున
ది యాథలుం గని యోతలవరులారా! మీరాజుతో నొకమాట చెప్పవలయు నేను
న నేనెవమారెడ్డిమంత్రి నగునాదెళ్ళయయ్యప్ప యనువాఁడ మీరాజు మారెడ్డికిపెను
వాల్గువస్తువు లుంపుమని వ్రాసె నవి యచ్చట లేవిచట నే కనఁబఱచి యే సేగవ నవి
మీరాజుతో విన్నవింపుఁడు మీరా తలగొట్టువారు? భేతాళాంశజుండ నగుట యెఱుఁగ
కచే యని యట్టహాసంబు సేసిన వారదరి బెదరి రాజనికటంబున కేగి గడ గడ వడంక
చు నవ్వార్తఁ దెలిపిన నాతని నిటకుం దోడితెం డని తగువారి నంప వారట్లొనర్ప న
య్యన్న నాం గాంచి నాల్గువస్తువు లిట గాన్పించెద నంటివట లంజ పతివ్రతయగు నా
యోగిన నయ్యన్న తన్ను వరించినవేశ్యను జూపి దానివ్యాపారంబుఁ దెలిపి రాజు పరు
త్రియం గావించె నట! రాజు సంసారి వ్యాభిచారిం జూపుమన తిమ్మరుసు కూఁతు
ను దవాకించి నాప్రాణమోసంబు గావించునట్టి సంసారికంటె వ్యాభిచారి యెందుం
డు నన రాజు చదువుకొన్న యెద్దెచ్చట నండు నన్న తిమ్మరుసుం జూసి డిల్లీబాబుఁ
జూచి చిత్రీకంబడుఁబుకిరింద నిడి మాటచె తనికంటె చదువుకొన్న యెద్దెందుఁగలదనిన
రాజు మానిసీమవ్వం జూపుమనిన నాభార్యగుణశీలంబులఁ బరికింప చేత నొకదెబ్బ
గొట్టి నది మొదలిడ దానితండ్రి నీకుఁబెల్ల విమర్శింపక శాతలగొట్టుమని యాజ్ఞాపిం
చిన నీకంటె మనుష్యాశువు వేఱుఁ గలదనిన విని రాజు నిక్కేప్సితుఁడయ్యె. భయ్యా

యట్టన్న రాజుం గాంచి నన్నుఁ ద్రుంప నీవెంతవాఁడవు? నీయభీప్సితంబులకు నా ల్లువస్తువు
లు నీకు నగపడుచుండెఁగదా! మదీయప్రభువు నివాసం బగు కోఁడవీటికిం జనియున్న నని
జయలు వెడలి తనమామగారింటికింబోయి యుత్తరువలన నను జ్ఞాతుండై తద్భార్యం దోడ్కొ
ని యావేశ్యతోఁ గూడ రాజవీథిం జనునెడ నొక వజీరు తిరుమల్లు[illegible] కృష్ణరా
యలవారి సేనానాయకుఁ డనేకయుద్ధములు గెలుపు గాంచిన శూరాగ్రగణ్యుఁ డగు
టచేత నతని రాజత్యంత గౌరవంబున మన్నించు అప్పేచ్చుం డనుదినంబు నొకవేశ్య
తోఁ బుష్పశయ్యాగతుండై శయనించి యుదయంబున నాశయ్యాంతర్గత కుసుమంబుల
మాలికం గూర్చి రాజవీథి కడ్డంబుగా తోరణంబు గట్టించి దానిక్రిందుగా సమస్తజనం
బు లేగునట్టుల రాజుచే నాజ్ఞ వడసె. అది యత్యపరాధంబు గాన నచ్చటి
కేతెంచి యచ్చటివారల నాఁడు తీసికేయుఁడు లేకున్న నేఁ దెగద్రుంచి యేగెద నని
న వారు తేగి తద్వృత్తాంతంబు పాదుశహున కెరింగింప నతఁ డాగ్రహవ్యగ్రహృదయుం
డై యచటికి బోగి బాపడికింత శౌర్యము గలదా? ఇద్దండక్రిందుగా మారి పొమ్ము లేకే
ని నాతోఁ బోరి గెలుపుగొని దండ తెగవేసి పొమ్మనిన నీరాజు కెఱింగించి [illegible] వని
యొనర్చెద గాన నాతనికి చెప్పి యిటకు రప్పింపు మతఁ డెటుల [illegible] సేయుం
మనిన నట్టుల విన్నవింప నారాజు వీరిపై మాత్సర్యంబు గలవాఁడు గాన నచ్ఛిద్రక
ర్ణుఁడై గణపతి ఖండించు నని నిశ్చయించి పెనుతుపాకి కాలింపుడని సెలవొసంగి యచ్చ
టి కరుదెంచి చూచుచుండ నయ్యురుభూపతి రౌద్రాకారుండై పరిపరివిధంబుల పరస్ప
రజగర్జ [illegible] దుర. బోనరించు నెడ నయ్యవనుం జూచి యోరీ [illegible] శస్త్రతీరంబు గత
పలమను ఎంతవాడవు పోరెద వీవు నతఁ డట్లాన్నర్చి నందుల కాలిగుదు శస్త్రముగా
డగు మంత్రిపుంగవుం డతని నిస్సారునిగా నాశ్రమ్మూహించి వికవిక నగి నీవు నను జ
యింప నేరవు నిను నే గెల్చితి నిక నీ పండ తుండెంబులుగా ఖండించి చనియెదననిన
రాజు లత్యంత కోపాటోపంబున నీ వాని నెట్లు గెలిచితి వితని ఖండించి దండధరు
మనిన మంత్రి, రాజదేవేంద్రా! నీ యాస్థానంబున నితం డత్యంతశూరుఁడు. ఇట్టి యో
ధుఁ డుండిన నీస్థానంబున కత్యంతగౌరవంబు గలుగు చున్నయది యని రాజు
హుమాన్నా నీ యపుడు అది యేదీ వీని జయింపు చూతె మను నెడ [illegible] లకు జట్టెను
బొట్టును లేవు. ఇతనికి బొట్టు నుంచెదఁ జూడుమని తనవాలంబున నుదుట తిలకంబు
దిద్దిన దోట దోట రక్తంబు దొరిగినఁ గని రాజు జలఖిన్నుండయ్యె నయ్యయ్యన్న యిఁక
నీ శెట్టని గెల్చితి నిఁక చనియెద నన రాజాగ్రహించి వీని దునియలుగా ఖండించి చను
మన నెన్ని తునియలుగఁ గొట్టవలయు నన రాజు ఖండంబులుగఁ గొట్టి చను
[illegible] రెండు తునియలుగా నజ్జము [illegible] మండటిపసంబులను నాలు

తునియలుగా వేటాడుతునియలను మాట పాటిగా ఖండించి యాదండ చండాడి రాజుచే బహుబహూకృతు లంది విజయలక్ష్మీసహితుండై నిజనివాసం బగు కుండిన పురంబునకుఁ జని యావృత్తాంతంబు సాంతంబుగా తనయేలికయగు వసవేమారెడ్డి కెఱింగించిన రాజు సత్కరించి యానందించె. అప్పు డాతని యాస్థానకవియగు భట్టు కప్పానూడపరాజు నుతించిన పద్యము.

క॥ నాదెళ్ళ నున్నరిపులకు, నేదండను నైనతిరుగ • రెల్ల ధరిత్రిన్
ఏదండ నయిన విజయము, నాదెళ్ళయ్యన్నదండ • నాథాగ్రణికిన్॥

అని నుతింప విశేషబహుమానంబు లొసంగి సమస్తపరివారంబులతో నిరస్తారివారుండై సుఖంబున నుండె. ఇది యెనిమిదవమంత్రి యగు నాదెళ్ళ యయ్యపరాజు చరిత్రము ముగిసెను.

తొమ్మిదవమంత్రి యగు రణతిక్కన్న చరిత్రము.

సీ॥ పోరిలో నసహాయశూరుఁడై తెగి వెన్కఁ బ్రతికె సిద్ధయతిక్కఁ డతులితముగ।

ఈమంత్రి వార్తాయందు సిద్ధయతిక్కఁ డనియు, పోలసుతిక్కఁ డనియూ, మయిలమతిక్కఁ డనియూ, ఖడ్గతిక్కఁడనియు, రణతిక్కఁ డనియు నైదునామంబులు గలవాఁడును యఖండభూమండలాధ్యక్షుండగు రాజరాజేంద్రుని ప్రభుత్వ కాలంబున గణుతికెక్కిన కొమ్మనామాత్యుని ముగ్గురి పుత్రులయందుఁ జిన్నవాఁడయి, యెన్నికగాంచె. ఇతనియగ్రజుఁడు కవితిక్కఁడు భారతము నుత్తర రామాయణము రచించిన తిక్కనసోమయాజి. మరియొకఁడు నెల్లూరిప్రభువు జేలుసిద్ధమనుమ నృపాలునికడ మంత్రియగు మంత్రితిక్కఁడు వీరియిరువురికి నడుమ తమ్ముఁడయి నెల్లూరిసంస్థానంబున దండనాయకుండయి యుండ, నొకనాడు నెల్లూరిమీఁదికి గొల్లరాజులగు సిద్ధిరాజు పెద్దిరాజు మొదలగువా రసహాయులై యుండ, విజయాధిపుఁడు సేఁను మహాచతురంగ బల సమేతంబుగా సిద్ధమనుమనృపాలుని జయింప యుద్ధసన్నద్ధుండై యేతెంచినఁ నవిజయసేనానాయకుండగు నీరణ తిక్కమంత్రి యుద్ధార్థియై యెదుర్కొని కొంత సేనను బరిమార్చి యలసి యింటికి వచ్చి పవళించి యున్నం జూచి కోపంబున తండ్రియగు కొమ్మనామాత్యుఁడు చెప్పిన పద్యము.

సీ॥ విజయాధిపునివాడి • వెనువెంటఁ దగిలిన, ప్రాణముల్ దాచిన • పందగజము

పెనుజల్లిపల్లెలో ♦ బిరుదులన్నియునైచి, పరుగెత్తివచ్చిన ♦ పాఱుబోత
గుఱ్ఱములోఁ జావక ♦ దొరలెల్ల హసియింప, మంచాన కొరిగిన ♦ కొంచెగాఁడ
చతురంగబలముతో ♦ సమరంబుసేయక, మానంబు విడిచిన ♦ మందబుద్ధి
గీ॥ యనుచు నార్వేలవారు ని ♦ న్న పహసింప
ధరణి నెల్లూరిలో నెట్లు ♦ తిరుగఁగలవు ?
వైరులను గెల్చి సత్కీర్తి ♦ బడయుమయ్య
మంత్రికులహేళి ! తిక్కనామాత్యమౌళి !॥

అని తండ్రి నిందించిన సేచి స్నానమొనరించి రణంబున కేగువాఁడయి జలంబులం దోఁపు మనిన తల్లియగు ప్రోలమ్మ యొక్క విజనస్థలంబునం గూడక మంచి యచ్చటఁ బసుపుముద్దయు గుంకుమ బరిణయు నుంచి యొక్క మంచం బడ్డిడి కుమారుండగు రణతిక్కనిం బిలిచి స్నానమాడు మనవఁ దిక్కఁడది చూచి స్త్రీలు స్నానమాడు విధముగాఁ బసుపుగుంకుమలుం నుంచి మఱుఁగున జలంబు లిడితివి గారణం బేమి యని యడిగిన నెంతయు నన్న భార్యయు, రణంబునం బాఱివచ్చిన నీవాఁడుదానవుగాన నిటులొనర్చితి నింతియకాక నేనును నీతల్లియు గుర్తుర మాఁడువార మింటమునటిమి. ఇప్పుడు ముర్వురము మైతి మని చెప్పిన పద్యము.

క॥ పగఱకు వెన్నిచ్చినచో, నగరే మిము యాఱువేల ♦ నాయకులందుం ?
ముగురాఁడువార మయితిమి, వగ పేటికి జలకమాడ ♦ వచ్చినవేళన్ ?॥

అని భార్య చెప్పిన విని లజ్జితుండయి యతిత్వరితగతిం జని పెన్నలో స్నాతుండయి వచ్చి భోజనంబు సేయునెడ తల్లి విరిగినపాలు వడ్డించిన నమ్మా ! పాలు విఱిగిన వేమన నీవు రణంబునకుం జనిన పసులును బొలంబునకుఁ జనియె నీవు విఱిగివచ్చినవనియును విఱిగివచ్చె, పాలును విఱిగె నని తల్లి చెప్పిన పద్యము.

క॥ ఆసన్నశోమున శత్రువీరులఁ, బసమీఱఁగ గెలువలేక ♦ పందకియ నీ
వసి వైచి విఱిగి వచ్చిన, బసులు న్విరిసినవి తిక్క ! ♦ పాలు న్విఱిగెన్॥

అనిన విని యుద్ధసన్నద్ధుండయి యశ్వారోహణం బొనర్చి యొక్క ఘోటకవితోఁ బోవ నరిగి యరివరులఁ జెండాడి చతురంగంబుల యంగంబుల భంగించి పద్మవ్యూహం బభిమన్యుండు భేదించునట్లు సందులం గొందులం గలపాఱుబోతుల రక్షించుము పీనుంగు పెంటలం జేసి రణరంగంబునకు వన్నె వెట్టినవిధంబున వివిధాయుధశస్త్రాస్త్రావయవంబులచే నిండించి రక్తార్ణవంబు గావించి విజయాధిపుండను విరోధి పర్యాయ నీవాధుని సేనలో నుండు పడవాండ్రు మన్నీలు పజీర్లు నెందలగువారి వెను వెంటఁ దగిలి తిక్కఁ

గార్చిన నపరి వేసరి పెరి యెదుర్కొఁజాలక పాఱు నెడ తన వెనువెంట వచ్చిన ము
క్కంటి పట్టభద్రరాజను భట్టుకవి చెప్పిన పద్యము

చ. పటలము సేసి రావుతుల • పైకురికించుచు తిక్కఁడార్చినం
బెదరి భ్రమించి ఖేతిపడి • పెన్నఁగ చూముక్కులు వంచలింపగా
నదె యదె వాజి వాల్ మెఱుఁగు • ల్లవె యాతఁడె తిక్కఁడంచుఁ బె
ల్లదరి చరించి రారి రిపు • లందఱు శౌర్యము తిక్క పోవఁగన్॥

అట్టియెడ నావిజయాధిపుఁ డమరాజు సేనల నాఁపి పురికొల్పుకొని మరల యుద్ధంబునకు పంజి మట్టుముట్టిన నామంత్రి శేఖరుం డగణ్యపరితాపనైపుణ్యంబున సాహసంబు నెరప్రమ వైరులం దునుముటఁ జూచి యావిజయాధిపుండు సహింపఁజాలక శతఘ్ని ప్రహారకప్రయోగంబు గావింప ఖడ్గ తిక్కఁ డొరిగి ధరంబడినఁ దదీయాశ్వంబతిచ వ్యక్తినిఁగా నెఱింగి తచ్ఛిరంబు గొనికొని నోటం గఱచి నెల్లూరి కేగి తిక్క గ్రిహాద్వారంబున శిరంబు డించి కంఠప్రాణంబు కరాళించిన విని తజ్జనకుం డగు కొమ్మనామాత్యుఁ డేతెంచి శిరం బీక్షించి యతిదుఃఖితుం డయి మఱల ధైర్యం బవలంబించి చెప్పిన పద్యము.

ఉ॥ తిక్కనిక తల్లి పండ్రులము • ధన్యతఁ గన్న ఋణంబు దీర్చె మా
తిక్కనమంత్రి సోమశిల • దేవుఁడు సాక్షిగ పెన్న సాక్షిగా
మిక్కిలి మారుకొన్న రణ • శూరులు సాక్షిగఁ గోఁడ సాక్షిగా
నెక్కినవాజి సాక్షిగ ర • వీందుముఖగ్రహరాజి సాక్షిగన్॥

అని యాశిరంబుం బట్టి ముద్దుకొని దుఃఖించుచుఁ జెప్పిన పద్యము.

సీ. ధైర్యంబు నీ మేనఁ • దవిలియుండుటఁ జూచి, చలియించియుండదా • చలమదిరిగ
గాంభీర్య మెల్ల నీ • కడనుండఁ గాఁ జూచి, కాముఁ నే వార్ధి • కట్టువడియె
వల లక్ష్మి శ్రీయుర • స్థలి వసింపఁగఁ జూచి, హరివోయి బలిదాన • మడుగుకొనియె
నాకార మెల్ల నీ • యందు నాఁగుటఁ జూచి, మరుఁడు రుద్రునికంటి • మంటఁగలసె
గీ॥ తిక్కదండనాథ • దేవేంద్రపురికి నీ
వరుగ తెలిసి నగము • దిరుగ టుడిగె
నబ్ధి కట్టువిడిచె • హరి యుక్కణయుఁ దీరె
మరుఁడు మెలఁగ నేర్చె • మగలరాయ॥

అని తండ్రి దుఃఖించుచున్న నతని భార్య యగు మయిలమ్మయుఁ జక్కనిం గల
పెన పోలమ్మయును సుతుని శిరం బీక్షించి యనేకవిధంబుల విలపించుచు పోలమ్మ

తిక్కఁడు లేని యీ విక్రమ సింహపురంబను నామాంతరము గల యీ నెల్లూరి పట్టణంబు ఛిన్నంబై దీపంబులేని గృహంబువలె నున్నదని యాక్రోశించిన భట్టు చెప్పిన పద్యము.

ఉ॥ వెన్నెలలేనిరాత్రియు ర ♦ విప్రభలేని దినంబు నీరు లే
కున్న సరోవరంబు కడు ♦ నొప్పగ దీపము లేనియిల్లునై
బిన్నదనంబు నొందె మన ♦ విక్రమ సింహపురంబు చూడఁగాఁ
బున్నమచంద్రుఁబోలు మన ♦ పోలమ తిక్కఁడు లేమి నక్కటా

అని భట్టు చదివిన విని యావాక్యంబుఁ జెవియుండెడి [illegible] ఖడ్గ తిక్కని భార్య యరుదెంచి పతియుత్తమాంగంబుఁ జూచి యత్యంత దుఃఖాక్రాంత స్వాంతయై ఘూర్జిల్లుచు నిట్లని తల్లి. రేమి తపంబు చేసి కనియెనో యీతఁడు మద్భాగ్య [illegible] భాగ్యమున నే నేమి నోములు నోచితినో యని చింతించు నవసరంబున భట్టు చెప్పిన పద్యము.

ఉ॥ ఏమి తపంబు చేసి పర ♦ మేశ్వరు నేమిటఁ బూజఁ జేసిరో
రాముని తల్లిదండ్రు బహు ♦ రాముని తల్లి [illegible] తల్లియున్
గాముని గన్న తల్లియును ♦ గంజదళాక్షుని గన్న తల్లియున్
శ్రీమహిళాభిరాముఁడగు ♦ సిద్ధయ తిక్కని గన్న తల్లియున్!

అని భట్టు చదివిన విని కొమ్మనామాత్యుఁడు మొదలగు తత్సంబంధిజనంబులు ఖడ్గ తిక్కఁడు వీరస్వర్గవాసి యయ్యెఁ గాన వీనికై వగవం బనిలేదని శోకంబు [illegible] తిక్కనిభార్య యగు వీరలక్ష్మి తనమామం జూచి మామా నా ప్రాణనాథునితో సహగమనం బొనర్చెద నాజ్ఞ యొసంగుమని దండప్రణామం బొనర్చిన నంగీకరించిన నచ్చిత్రస్థలంబున నొకకుండంబు నిర్మించి యం దుపకరణంబులఁ [illegible] చేయించి తల్లీ! నీయిష్టప్రకారం బొనర్చు మనినఁ దిక్కమంత్రి శిరంబు [illegible] పంచమహావాద్యంబులతో నుత్సవం బొనర్చుచు నప్పతిపత్ని తనకుఁ గల భూషణాంబరాదులు కుసుమకుంకుమలతో ననేక సువాసినీ జనంబులకు సమర్పించుచు [illegible] వందనంబు లొనర్చుచు వచ్చునెడ దైవికంబుగా నామె ప్రాణ్యావశేషమున నచ్చటి కేతురుగా వచ్చుచున్న మహాకవిసార్వభౌముం డగు వేములవాడ భీమకవి [illegible] మొక్కిన నతండు 'దీర్ఘసుమంగళీభవ' యని యాశీర్వదింప నామె వెంటనున్న పరిచారబంధువర్గంబులో కవి సార్వభౌము భీమునిగా నెఱింగి యయ్యా! యీ మె పతి యుద్ధంబున పరవీరులచేఁ జచ్చి వీరస్వర్గనివాసుండయ్యె నతని శిరంబుతో సహగమనం బొనర్పఁ బోవు పతివ్రతాశిరోమణి యగు నీపిన్నది. వచ్చుచున్నది. ఇప్పుడు మీరు [illegible]

మీ కీర్తి నాశీర్వదించితిరి. మీవచనం బమోఘంబుగదా యనునెడ నాయమ భీమకవి పద్య పాదపద్మంబుల వ్రాలి తండ్రీ! నీకేను బుత్రికను నీవు మదీయ జనకుండవు నీకారుణ్యంబున నీ దీవెన సఫలంబుగా నాప్రాణనాథు బ్రతికింపుమని పునఃపునః ప్రణామంబు లాచరించిన నాకవి సార్వభౌముం డాసాధ్వీ జూచి నేనొక్కటి దప్పైదవది నిరుక్తంబుగా నెంచక చేసెనే యనిన దండ్రివగు నీవాక్యంబు విరుద్ధం బగునే యెట్టిరీతి యానతిమ్మన నా భీమకవి నీకోర్కె యొనఁగూర్చెద నీపతి శిరం బిచ్చట నున్నది; కళేబరంబు గానరాదు. ఎచ్చట నున్నదో తెచ్చినం బ్రతికించెద నన నప్పురంధ్రీ రత్నం బానదీ జలం జూచి నాప్రాణనాథుని కళేబరం బారణాంగణంబున నున్నది. దానిం జూపెద రండనిన వారందఱ నచ్చటికిం జని నీపతిక బంధంబని మాకెట్లు గలుగు నన నప్పతివ్రత వారిం జూచి యయ్యా! నాపతి కళేబరంబునందు నేఁ బిలిచిన నిలిచి నృత్యం బొనర్చు లేకున్న నూరకుండు నని యొక గుఱు తెఱింగించి రణక్షితిం గల కబంధంబు నుపలక్షించి శత్రుసేనా సంహారం బొనర్చి బంధుప్రియం బొనరించి దేవతా వినోదంబుగా రణక్రీడఁ గావించితి నలసి నిద్రించు విధంబున నుండియుండుట యనుచితంబు గాదు. భీమకవీంద్రుండు మొదలగు కవిపుంగవులును ధ్వజ్ఞ్యవకాంత బంధువర్గంబులును నాశీలంబుఁ జూడఁదలంచి నీకళేబరంబు దెచ్చిన సజీవునిం గావించెదమని యాభీమకవీంద్రునిచే వరమొసంగించిరి. కావున నీదివ్య కళేబరంబు వీక్షించెద లేచి నర్తనంబు సేయుము సూర్యమండలంబుఁ జూచి నమస్కరించునప్పు డాగాత్రఖండంబులు నృత్యంబు సేయుచు నప్పతివ్రతాతిలకంబు సమీపంబున కేతెంచునప్పుడు భట్టు చెప్పిన పద్యము.

ఉ॥ శ్రీయలరార శత్రుపులఁ • జెండితి నాయ్యలు మంత్రి పద్యులా
ర్వేలఘును లుంతించి రల • వేల్పు దొరల్ ముదిత్వంద మెచ్చిరో
లాలిత శౌర్య ధైర్య జయ • లక్ష్మి ప్రియంబున నిన్ వరించె నీ
లీల హెచ్చెఁ దిక్కనిక • శేబరమా యిటు నిల్చి యాడవే॥

అని చదువునప్పు డాసాధ్వీరత్నం బాకళేబరం బుపలక్షించి మీ తండ్రియగు కొమ్మనామాత్యుండును మాతండ్రియగు భీమకవిముఖ్యుండును విచ్చియున్న నెలవునకుం జనినయప్పుడు నిన్ను విశ్వసించెద ననిన నా కళేబరంబు వారిసమీపంబునకుం జని జరగ నరిగి నట్టియెడ నచ్చటి జనంబు లీమెపతివ్రతామహాత్మ్యం బింత యొప్పునే యని యత్యాశ్చర్య మగ్నమానసులైరి. భీమకవివర్యుం డామెఁ జూచి తల్లీ! యిట్టి పరీక్షం గావించితి వని కోపగింపకు శిరఃకళేబరంబులు రెండును గలసినం గాని సజీవునిఁ గావింప వలనుగాదుఁ గాని మరియొండు గాదని పలికి యిప్పుడ బ్రతికించెదఁ జూడుమని చెప్పిన పద్యము.

క॥ గణనుతులవిధానమగుమన, రణతిక్కఁడు తాఁగఁ జేబ ♦ రంబున శిరముం
గణుతి మెయిఁ గలయ బ్రతుకును, బ్రణుతాఖిలవైరిమకుట ♦ భాసితపదుఁడై॥

అని దీవించి చెప్పిన ఖడ్గతిక్కఁడు తొల్లిటికంటె సత్త్వబలతేజఃపౌరుషాది సంపన్నుండై లేచి తనతండ్రియగు కొమ్మనామాత్యుని పదంబులకును భీమకవీంద్రుపదంబులకును నమస్కరింప నందఱు నానందభరితాంతఃకరణులైరి. అప్పుడు భీమకవీంద్రుఁడు రణతిక్కని ఖడ్గంబునైఁ జెప్పిన పద్యము.

చ॥ గరళపుముద్ద లోహ, మవ ♦ గాఢమహాశనికోట్లు సమ్మెటల్
హరునయనాగ్ని కొల్మి, యుర ♦ గాధిపుకోఱలు పట్టుకార్లు ది
క్కరులశిరంబు దాయి, లయ ♦ కారుఁడు కమ్మరి, వైరివీరసం
హరణగుణాభిరాముఁ డగు ♦ మైలమతిక్కని ఖడ్గసృష్టికిన్॥

అనివర్ణించి యథేచ్ఛంజనియె. వీరును నందఱుం గలసి సుఖోపభోగంబు లనుభవించుచుండిరి. ఇది తొమ్మిదవమంత్రియగు రణతిక్కనిచారిత్రము ముగిసెను.

పదియవ మంత్రియగు కోటసింగరాజు చరిత్రము.

సీ॥ పట్టిసపురవీర ♦ భద్రుని ప్రేమచేఁ జెన్నొందె శ్రీకోట ♦ సింగరాజు॥

ఈకోటసింగరాజనుమంత్రిచూడామణి నిరతాన్నదానదీక్షాధురంధరుండై యతిథిసంతర్పణంబు లాచరించుచుండు నట్టియెడ బలువురు భట్టుకవులు మూడుదినంబు లుపవాసంబుగా నన్నంబులేక క్షుధాతురులై యతిఘోరంబగు వర్షంబునం దడిసి యార్ద్రవస్త్రంబులతో గడగడవడంకుచు గాఢాంధకారంబగు నమావాస్యనాఁటినాఁడు రేయి నొకమార్గంబున నడచుచు నట్టియెడ మనకన్నవస్త్రంబు లొసంగి యాదరించువా రెవ్వరేని గలుగుదురే యని చింతించునెడ నందొకభట్టు మనల నాదరించుటకు సమర్థుండగు దాత యేతత్ప్రాంతంబున నొక గ్రామంబునఁ గలఁ డచ్చటికేఁగుద మనిన నందొకభట్టు మనమిట్టియర్ధరాత్రంబున నట్టిసత్పురుషుల కాయాసం బొనర్చిన మహాపాతకం బగు నని చదివిన పద్యము.

ను॥ నిరతాన్నప్రభు లైన సజ్జనులకున్ ♦ నిష్కారణాయాసమె
వ్వరు గావింపఁ దలంతు రట్టికుమతి ♦ వ్రాతంబుల న్నిల్ప నీ
నరకశ్రేణులు చాల వంచును బురా ♦ ణవ్రాతము ల్పల్కుచో

ధరఁ గావించిన యిట్టి దుర్గములవా • ర్తల్ దెల్పఁగా నేటికిన్॥

అనిన నందు శేరోకభట్టు నిరతాన్న దాతలకు కీడు గావించుటవలన పాతకంబు గాని తదీయవ్రత నియమితాయాసంబు కలుగఁజేయుట దోసంబుగా దని యంతటి నో డంబడి యప్పుడయ్యార్యు లేరి తద్గృహసమీపంబున కేఁగి తద్ద్వారంబున నిలిచి "నిరతాన్న దానపవిత్ర దురంధరా! సింగరాజమంత్రి పురందరా!" యని యొక్కట నెట్టు న శంకలుం బిలిచిపిలిచిన విని మీరలెవ్వారని యడిగి తద్వృత్తాంతంబు దెలిసి యారా త్రి యమావాస్య యగుటచే భోజనాభావంబు గాఁబన నిద్రించుసమయం బగుటయుఁ బరిచారకు లందఱు స్వమందిరంబుల కరుగుటయు సర్వ లోకంబు జీకటిగుటయు, నింట సిద్ధాన్నంబు లేకుండుటయు నిశ్చయించి జింతించు దైవంబీ రాత్రి యతిథులన్న మడిగిన లేదనఁ జేయుం గాఁబోలు నని చింతించునెడఁ బరమేశ్వరుతోఁ బార్వతియుం బోలె నతనిభార్యయగు గంగమాంబ స్వామీ! యేల చింతించెదరు శిష్యురాల నయిన నేను వండి వడ్డించి వారిని దృప్తులం గావించెద వారి నార్ద్రవస్త్రంబుల విడిపించి యనుకూ లాంబరధారులం జేసి చలిదీరనలుల నుష్ణసంచయంబుల జ్వాల గావించి కాల క్షేపంబు చేయుచుండుండనిన నట్లు చేయుచుండ నంతలో నామె యనేకవ్యంజనంబుల తో నప్పుతోపహానం బగునన్నంబు వెట్టిన భుజియించి తృప్తులై వారలామెను స్తుతిం చిన పద్యము.

గీ॥ కోటసింగ రాజు • మాటవాసియె కాని
గంగమాంబవలన • ఘనతగనెగె
గంగమాంబశోభి • గయ్యాళియైనను
సింగమంత్రియేమి • సేయఁగలఁడు॥

అని స్తుతియించె నందు వంకిమహాశివభట్టు వల్లపరాజు చెప్పిన పద్యము.

క॥ వరజన్మంబునఁ బుట్టిన, కరణీకమె యుత్తమంబు • కరణంబైనన్
పురుషార్థపరుఁడు గావలె, శిరసెత్తినఫలము కోట • సింగమవర్యా॥

సీ॥ రావూరుపురిఢిల్లి • రాజ్యంబులం దుండి, సింధుబర్బరమధ్య • సీమనుండి
పాంచాలమాళవ • పాండ్యభూములనుండి, కటకకల్యాచల • గయలనుండి
ఘోట్టాణకొంకణ • ఘూర్జరోర్వులనుండి, మళయాళ కేరళ • మహలనుండి
భోటకర్ణాటకాం • భోజభూములనుండి, సాల్వాంధ్రముఖ్య • దేశములనుండి
గీ॥ చాల నేతెంచుసద్ద్విజ • సంఘములకు
నన్న దానంబు గావించు • చున్నదొరవు

భవ్యచారిత్ర కొండయ ♦ ప్రభుసుపుత్ర
కుటిలమతమంత్రి మదభంగ ♦ కోటసింగ॥

చ॥ కడుసరిలోభియర్థమది ♦ కన్నపుదొంగల బందిపోటుకుం
బుడమిని వారకాంతలకు ♦ భూపతికిం జను కోటసింగనీ
పడసినయర్థపూర్తులకు ♦ బాంధవకోటికి యాచకాళికిన్
గుడికిని సత్రశాలలకుఁ ♦ గూపతటాకవనప్రతిష్ఠకున్॥

అని స్తుతించిన ననేక బహుమానంబులిచ్చి యఖండభూమండలంబునఁ దనకీర్తి నిండనుండె. ఇది పదియవమంత్రియగు కోటసింగరాజు చరిత్రము ముగిసెను.



పదునొకండవమంత్రియగు నిట్టల హారియని చరిత్రము.

సీ॥ ఇలు చూర యాచకా ♦ ళికి దాతలదాత యైయిచ్చె నిట్టల ♦ హారివరప్ప॥

ఈతఁడు శ్రోత్రియజనవరిష్ఠుండును వితతవితరణగుణ గరిష్ఠుండును, విశేషధన పటిష్ఠుండును నగుటచే భాస్కరాది మంత్రివరుల గుణలవమ్మంశం బాలించి మనమున నావలె వీర లేఁగలరా యని యహంకారంబుతో నుండ నీతని నపకీర్తిభాజనంబుగాఁ జేయందలచి యితరులగు సచివసత్తములు తమతమ కవులగు భట్టులంబిలిచి మీరు యేకీభవించి యాతని పాలికిం జని యాగ్రహంబు వచ్చునటుల పద్యంబులం జెప్పిరావలయు ననవేడు వారలందఱేకీభవించి యొక్కపెట్టున నంజని రందుముందుగ నొకకవి యీయన ధనికుం డనియును ధనమస్థిరం బగుచో నులికిపడునని యుం దలంచి చెప్పిన పద్యము.

క॥ నిజమా రాజ్యసుఖంబులు, నిజమా తరుణీవిలాస ♦ నిరుపమలీలల్
నిజమా సంపచ్చయములు, నిజమా యీజీవనంబు ♦ నిట్టలహారియా॥

అనిన విని యానందించి మదీయాంతరంగం బెట్టులెఱింగితి వనియును నేనిటు లనే తలంచెద ననియు నా సుజ్ఞానికి నీవు మోయఁ గలయంతసువర్ణంబు నీకిచ్చెదఁ-గయికొను మనుడు నాకుఁ గావలయునెడ నడిగెద నని నుడివియుండ నొండొకకవి వరుం డిట్లని హృద్యం బగుపద్య మొకండు సెప్పె.

క॥ ధీరోదార గుణంబులు, గారణ జన్మనకు వేరె ♦ గలవఁగవలెనా
ధారుణిలో వెంకాయకు నీరెవ్వరు పోసిరయ్య ♦ నిట్టలహారియా॥

అని చెప్పిన నవ్వుచు నాకవి నవలోకించుచు నీవు నాయభినివేశంబు దెలిపితి గావున నీయెత్తుసువర్ణం బిచ్చెదఁ గొను మనిన నాతఁడును మునుపటి కవివలెఁ బలికె, నప్పు డితరకవు లందఱు నీఘనదాతృత్వమునకు మన మందఱము నొక్కమాఱు పాత్రంబుల మైతిమేని యావజ్జీవము సకుటుంబముగా బ్రతుకవచ్చు నని పలంచి యేకముఖంబుగా స్తుతించిన పద్యము.

క॥ నిట్టలహారియుండయి యిలఁ, బుట్టెను సురధేనుకల్ప • భూరుహములు నా
మట్టుల గాకుండినచో, నెట్టులనిడు నర్థికోటి • కీప్సితఫలముల్॥

అనిన మీకంపతికి నేమీవలయునని యాఘనుం డడిగిన మాకందఱకు నీయిల్లు చూరవిడువవలయు నని కోరిన నల్లె యని యొకజాము చూరవిడిచిన నందఱును మోయఁగలిగినంత ధనము గొని యంతసేపు నిట్టలహారియని దేవిడియొద్దనె పడవేసి కొన్ని జాములైన వెనుక నేఁక ధనముండునా యని యోచించి తొల్లింటివారిరువురును మావరంబు లిపుడు దయసేయుం డనినఁ గళత్రపుత్రాదుల యలంకారంబులు సమితము తులనిడి తూచినను కవికి కొంచెము సువర్ణము కొఱఁత యగుటయు నపుడా మతిమంతుని సతి పతియభిప్రాయం బెఱింగి యొకపసపుకొమ్ము సూత్రమ్మున ధరించి తతమానంబుల నిడుటయు వారలాసాహసంబునకు సంతసిల్లి చెప్పిన పద్యము.

క॥ దాతల దాతవుగదరా, భూతలమున నెట్టిసుకృత • ముం జేసితొకో
ఖ్యాతిగలనిన్నుఁ గనుటకు, నీతలిదండ్రులు గడింగి • నిట్టలహారి హరా॥

అని తమవచ్చిన వృత్తాంతము చెప్పుటయు నంత నాపండితాఖండలుని భాండాగారంబు లెప్పటివలె నిండి యుండె నఁట. ఇది పదునొకండవమంత్రి యగు నిట్టలహారియని చరిత్రము.

పండ్రెండవమంత్రియగు కొట్ట వెఱ్ఱన చరిత్రము.

సీ॥ తనదు మీసముతీసి • తాకట్టుగా నుంచి కొట్టవెఱ్ఱండర్థి • కోర్కెఁ దీర్చె॥

ఈమంత్రిశేఖరుండు కృష్ణదేవరాయలవారి యాస్థానంబున నుండు దండనాథుం డత్యంతదానధోరేయుం డగుటచే నాధునికరాధేయుం డనుప్రసిద్ధి నొంది వందిమాగధులచే నఖండంబుగాఁ గీర్తింపం బడుచుండి తానెచ్చోటి కేగినం దోడ ననేకవందిమాగధకవీంద్రులు స్తోత్రంబులు గావించుచు వెనువెంట నేతెంచునట్లు బ్రవర్తించు

చుండె నట్టి యౌదార్యధుర్యత్వాది గుణంబులం దిమ్మరసు అరసి యరసికుండు నంబోలె మాత్సర్యంబుచే నొకనాఁడు కృష్ణదేవరాయలవారితో మీకంటె నధికముగా కవీంద్రులచేఁ బరిశీలింపఁబడి యెల్లవేళల మీకంటె విశేషంబుగ కీర్తివహించుట కేమిహేతు వనిన రాజు మందస్మితాననుండై యోమంత్రీ ! యేల యిట్లు ఆడితివి మనసభలో నిట్టికీర్తిశాలి యుండుటవలన మనకేగదా యట్టివిశేషవిఖ్యాతి యని మిగులఁ గొనియాడి యాతనినిర్వచనుం జేసె నటుల కతిపయదివంబులు జరిగినపిదప నొకనాఁ డాకృష్ణదేవరాయలవా రుద్యానవనంబున విహరించుచున్న సమయంబున నయ్యారామ సమీపంబుగ నీవెట్టన్న యనుమంత్రి పరుండు వాహ్యాళి కేగ వలయు నని చను నెడ ననేకవందిమాగధ కవిబృందంబులు గొనియాడుచు నేతెంచునట్టి కోలాహలంబు విని యప్పుడు రాజేంద్రునకుం జూపి వీని నేవిధముగానైన మనకడనుండు భట్టుకవి నంపి యవమానింపఁ జేసి యపకీర్తిపద్యంబుఁ జెప్పింపవలయు నదైనం గాని యీతనియాటోపంబు లోపంబు నొందదని రాజిచ్చకొని యటుల నొకభట్టుకవి నంపి నీ వీసమయంబున నడిగి లేద పించి దూషణపద్యంబు చెప్పి యవమానించి రమ్మన నతఁడేగి యమ్మంత్రిం గని యో వెట్టినామాత్య ! నిను కయివారం బొనర్ప సమయంబిది గా దేమన నీచెంత విత్తంబు రిక్తగానుండెఁ గాన నిచ్చట నిలువుము నీవడుగు ముంగిడినం దిట్టెద నని బిరగీసి నిలు నిలు మనిన యా వెట్టిన్న యిదియేమి కవిశేఖర ! యిట్టి గట్టియాజ్ఞగావించితి వని నిలిచిన నక్కవి దానరాధేయుండగు నా మంత్రిం జూచి నీవిచట నిలిచిన పట్లనే నయ్యాలు లీయ లేనియెడఁ దిట్టెద నిచ్చితివేని దీవించెద నందు నీకెద్దియిష్టం బనవుడు మంత్రి యోకవీంద్రా ! నాతోడ గ్రామంబునకు రమ్మంచట నీయభీష్టంబు దీర్చెద యశం బందెద కోరుసమయంబునకు నీకీయకుంటి నెట్టింపుగా నొసంగెద ననిన నిప్పుడ తప్పక యియ్యకున్న దూషించెద ననిన వెట్టన్న వీసము వడివేసి నే నపకీర్తి పాలగుదునా యిట్టి కఠినయాచన గావించి దూషించుట సుకవులకుచితమే నా ప్రాయం మదీయపురాతనసుకృతం బెట్లుండె నట్లగు నని కోపాటోపంబుతో వీసంబు నులివెట్టి దత్సమీపంబున నొకవెంట్రుక యూడిరా నది యా భట్టునకుం జూపి నీ వడిగిన ధనంబునకు కుదువఁబెట్టి దూషింపు టుడిగి భూషించి చను మన నబ్భట్టు పుట్టక రోమంబు తాకట్టు పట్టునట్టి వారెవ్వరైన నెచ్చటనైన నుందురా యనిన మంత్రి వెట్టన్న వీసంబు కొనవెంట్రుక యని దెలుపుము విపణిమార్గంబున నరుగుమంటివేని విననవారలు మేము మేము యిచ్చెద మని పయింబడి పుచ్చుకొని యిచ్చెదరు గాని నాఁడు నీవు దూషించుచున్న నీవింతఁ జూతమని గయికొని యట్లు గావింప నొక మహాప్రభుండగు డను వణిగ్వరుండు నే నిచ్చెద నని దానిం గయికొని యాసనం బొసంగ బుచ్చుకొని

యాకవి రాయలవారి సమీపంబునకుం జనియె నావెట్టన్నయుం గొంతదడవున కిలుసేరి యాధనంబు వృద్ధితోఁ గూడఁ బట్టుకొని వచ్చునెడ భట్టుకవి యెదురై యమ్మంత్రిం గని కరుకురు మీసమునకు గుంపుదిరిగిన మీసమునకు మెఱగల మీసమునకు, మెలచిన మీసమునకు మిండా! కొత్తవెట్టా! నిత్తలరాయపుత్రా! మహాప్రధానశేఖరా! దానరాధేయా! సత్యవ్రతధురంధరా! జయ! విజయీభవ! యని కైవారం బొనర్చి చెప్పిన పద్యము.

ఉ॥ వీనులు సంతసిల్లు నిను • విన్నఁ; గనుంగవ వాఁడిదేరు నీ
మానితమూర్తి గన్న; నను • మంత్రిశిఖామణి యన్న నాలుకం దేని
య లొల్కు నీవొసఁగు • దివ్యవిభూషణ చందనాదులన్ మే
న ను నాసికేంద్రియము • మెచ్చుర కొత్తడ వెట్టధీనిధీ!

అని స్తుతించి యావృత్తాంతంబు కృష్ణదేవరాయలవారి కెఱిఁగించిన నాశ్చర్యమంది యామంత్రిని బిలిపించి గాఢాలింగనం బొనర్చి నీయట్టిదానధౌరేయుండ వెందుఁగలం డని గారవించి యనేక బహుమానంబు లొనర్చ నవి యక్కవి కొసంగి కీర్తికాముఁడై సుఖం బుండె నిది పండ్రెండవమంత్రియగు కొట్టవెట్టనమంత్రి చరిత్రము.

పదమూడవమంత్రి గుంగయ్య చరిత్రము.

సీ॥ గణపతిదేవుని • కరుణబట్టుకుమణి యపసం బొసంగె గుం • డార్యవరుడు॥

ఈమంత్రి రాయఁడు రాయలయొద్ద సేనఁగుల మీఁదనధికారి. ఇతఁడొకనాఁడు రాయలసభ కేతేర రాయలతనిం జూచి చిఱునగవు నగి గుండన్నా నీవొకభట్టునైన సంభావించి పొగడించుకొనవయితివి గదా యనిన నాగుండమంత్రి రాజేంద్రా! నన్ను బొగడెడు వారెవ్వరు? నేనెంతవాఁడ నని రాజుతోఁ బలుక నట్టి సమయంబున రాయలవారిచే పోషింపఁబడు నట్టిభట్టు గుండమంత్రిం గని వినఁగొనియాడిన నేమిచ్చెదవని యడిగిన కవి వేఁడిన వస్తు వెద్దియైన నొసంగెద నని పలికిన గుండన్నం జూచి నీవాడి తప్పని సత్యవ్రతుఁడవు గాన గణపతి నుపాసించి యాదేవుని వరంబునం బడసిన మణిఖచితం బగుమండపం బొసంగెదవే యని యడిగిన నిచ్చెద నన నయ్యెడ నాసత్కవి రచించిన పద్యము.

క॥ నెట్టన గణపతిదేవుని, పట్టణమున గల్గువీర • భటసామంతుల్
చుట్టములు దాతలే ధళి, గట్టిగ గుండన్న కరుణ • గల్గినకతనన్॥

అని స్తుతించిన నాయడపం బొసంగి యాదానకర్ణుం డనేకకవులు గోరిన ద్రవ్యం
బు లొసంగుచు నఖండకీర్తివంతుండై యుండె నిది పదమూడవ మంత్రియగు గుండ
న్నమంత్రి చరిత్రము ముగిసెను.

పదునాల్గవమంత్రి సింగన్న కుమారుఁడు మాచన్న చరిత్రము.

సీ॥ అష్టసహస్రంబు ♦ లర్థికిచ్చి సుకీర్తి మహిని సింగనమంత్రి ♦ మాచఁడందె॥

ఈమంత్రిశిఖామణి కృష్ణరాయలవారి భాండాగారనియోగి యధికారి. ఇతఁ
డొకనాఁ డానెగొందె యను పట్టణము బయలు వెడలి తుంగభద్రానదీతీరంబున శృం
గారముగా విహరించుచున్నఁ దత్తటంబున నొక వందితుఁడు ఘాడభట్టు నృసింహరా
జనుకవి వచ్చుచున్నఁ బిల్చి నీ వెవ్వ రెచ్చటి కేగెద వని యడిగిన నే భట్టుకవిని రాజుపై
పద్యంబులు రచించి తెచ్చితి నాసార్వభౌముదర్శనం బొనర్చిన నభీష్టదానంబుఁ దృ
ప్తి యొనర్చు నని దలంచి యిట కేతెంచితి ననిన మాచనమంత్రి సాయంతన సమయం
బగుటయు దత్తీరంబున సంధ్యాకృత్యంబుల నిర్వర్తించి యాభట్లుం దోడ్కొని నిజ
నివాసంబునకుం జని భోజనాద్యుపచారంబులఁ దనియఁజేసి యేకాంతంబున నక్కవి
వరునితో నిట్లనియె. నీవు కృతి యొనరించి తెచ్చితి వని యారాజున కెఱింగించి నీకు
దర్శనంబు సేయించువా రెవ్వరు? ఆప్రభుశిఖామణి యాస్థానంబు భోజునిసభ తెఱంగు
న ప్రచండ పండితమండలీ మండితంబై యుండు నందు అష్టదిగ్గజంబులనెడు మహాకవు
లెనమండ్రు గలరు వారియెదుట మాటలాడ నైన నితరుల కశక్యంబు అయిన నీవా
రాజుపై రచించిన పద్యంబు లెవ్వి చదువు మాకర్ణించెద నని చదివించి విని మాచనమం
త్రి యంతరంగంబున సంతసం బంది తండ్రి యగు సింగనమంత్రికడ కేగి యావృత్తాంతం
బయ్యెడ నతనికిం దెలిపిన నతికుతుకంబున నుప్పొంగి యయ్యా! నీవాకవి నేమి గోరి
నను ఇచ్చి తత్కృతిఫలంబంది సత్కీర్తి వడయుము మా యిల్లే యని మాచనమంత్రి మరు
నాఁడు సూర్యోదయంబున భట్టుకవిం గని నీ విచ్చటనే యుండు మని యొక గృహంబున
విడియించి సముచితోపచారంబు లతనికిం గావింపు మని పరిచారకులకు నియోగించి
యతనితో సరసప్రసంగంబు లాచరించుచు నట్లుండి యొకనాఁ డక్కవితో నీపద్యం
బు లారాజున కెవ్వరు వినుపింపఁ జేసెదరు? వాని విని ఆరాజేమి యొసంగు నీ కీప
ద్యంబులవలన నారాజేమి యొసంగు నని నీకభిప్రాయంబు గలదు దెల్పు మన నివి యె
నిమిదిపద్యంబులు ఈపద్యంబుల కెనిమిది వేలవరహా లొసఁగిన సంతోషించెద ననవుడు

నీకెవ్వరేని యష్టవహాసంబు లొసంగినం గృతి యిచ్చెదవా? యనిన నాకవి యిచ్చినం బుచ్చుకొనువా రెవ్వరనిన నే నీకృతి గైకొనియెద నని యతని కభిమతం బొసంగి కృతి నొందిన పద్యము.

సీ॥ తల్లిదండ్రులం బ్రోవ • తనయుండు తనయుండు, తగురాజు చేపట్టు • ధరణి ధరణి
యభిమానవతియైన • యంగన యంగన, యక్కర కొదవిన • యర్థ మర్థ
మారు కాంతనోడని • పురుషుండు పురుషుండు, వేడని యాంతని • విద్య విద్య
సంగరాంగణమునం • జచ్చుట చచ్చుట, యతిరిక్తతం జేయు • వ్రతము వ్రతము
గీ॥ పరులు మెచ్చంగ పాడిన • పాటపాట
పగ యెఱుంగక బ్రతికిన • బ్రతుకు బ్రతుకు
భానునిభ తేజ! లక్కమాం • బా తనూజ!
మనుజ మందార! సింగన • మంత్రిమాన!!

సీ॥ న్యాయంబు దప్పని • నరపతి నరపతి, నరపతిప్రేమయు • నాడు నాడు
నాడెతెంగిన దొర • పోఁడిమి పోఁడిమి, పోఁడిమి సొబగైన • బుధులు బుధులు
బుధులు సంభావించు • పురుషుండు పురుషుండు, పురుషోత్తమునిఁ బోలె • బుద్ధి బుద్ధి
బుద్ధిమంతునికగు • పుణ్యంబు పుణ్యంబు, పుణ్యలక్షణమైన • పొలఁతి పొలఁతి
గీ॥ పొలఁతి యది పత్ని గాఁగల • కలిమి కలిమి
కలిమి స్థిరమని నమ్మని • తెలివి తెలివి
తెలివిగలిగిన చదువుల • తేట తేట
భానునిభ తేజ లక్కమాం • బా తనూజ!
మనుజ మందార! సింగన • మంత్రిమాన!!

సీ॥ కులమున నధికుండై • గుణవంతుఁడయ్యెనా యాకారహీనుఁడై • యలుసుమంతు
నాకారలక్షణం • బంతయుఁ గల్గెనా సౌభాగ్యత లన్నియు • నొప్పకుండు
సౌభాగ్యత లన్నియు • నొప్పగ నుండెనా గర్వాంధకారంబు • గప్పియుండు
గర్వాంధకారంబు • గప్పకయుండెనా యనుకూలసతి లేక • యవయుచుండు
గీ॥ సొమ్ము గలిగిన సంతతి • కొఱకు వగచు
పుత్రసంతతి మొదలుగాఁ • బొందె నిన్ను
భానునిభ తేజ! లక్కమాం • బా తనూజ!
మనుజ మందార! సింగన • మంత్రిమాన!!

ఇవి మొదలుగ నెనిమిదిపద్యములు కృతినొంది యాపురంబున నెచట వినిన నీ

పద్యంబులె వ్యాపించి యుండునటుల యనేకుల కసంఖ్యాక ధనంబు లొసంగి జదివిం పంజేయ నను క్రమంబున రాజేంద్రుఁడు నాలకించి యామాచనమంత్రిం బిలిచి నీకీపద్యంబు లెటుల లభించె ననిన నతం డావృత్తాంతంబు దెలుప నారాజీపద్యంబులు నాకొసంగుము నీవిచ్చిన ధనంబుకంటె నిబ్బడిగా నీకిచ్చెద నన మంత్రి ప్రాణంబులైన నొసంగుదుఁగాని పద్యంబు లీయజాలనన రాజు భట్టుం గని నీయభిమతార్థంబు లొసంగ నేరుండ నీగణికున కెట్లిచ్చితివన నక్కవి యమ్మంత్రి గావించిన మోసమంతయు నెరుంగింప నారాజు మాచనమంత్రింగని యీకృతికి తగిన బహుమానం బివ్వవైతివి రెట్టింపుధనం బేనిచ్చెద నాకొసంగెదవా నీవిచ్చి నిల్పుకొనియెదవా యన నట్లొసంగి యఖండకీర్తిం గాంచె. ఇది పదునాల్గవమంత్రి యగు మాచనమంత్రి చరిత్రము.

పదిహేనవమంత్రి సాహిణిమారుని చరిత్రము.

సీ॥ కొనియె భాస్కరునిచేఁ • దెనుఁగు రామాయణంబారూఢి సాహిణి • మారమంత్రి॥

ఈయన ప్రౌఢదేవరాయ లను మహాప్రభుకడ గుఱ్ఱములమీఁద నధికారిగా నుండె. ఈయన యొకానొకనాఁడు వాహ్యాళి వెడలినట్టి సమయంబు భాస్కరుండను మహాకవి. యా మంత్రివరున కెదురుగా వచ్చుచున్నం గని వారెవ్వరో తద్వృత్తాంతంబు నామూలాగ్రంబుగాఁ దెలిసి రమ్మని చారులం బనుప వార లాకవి నడిగిన వారలతో నేను గవి నయ్యెద రాజదర్శనార్థంబున కేతెంచితి ననఁడు వార లావార్త మంత్రివరున కెఱింగింప నాతఁ డాకవి నెదుర్కొని సవినయంబుగ గౌరవంబొనర్చి తనభవనంబునకుం దోడ్కొనిచని సముచితోపచారంబు లొనర్చుచు నతని కొకవిడిది నొసంగి యయ్యా! మీ రేమిజదివితి రని యడిగిన నాభాస్కరుండు వేదశాస్త్రపురాణేతిహాసాదులలో నే నెఱుంగని విద్యలు లేవని వచించిన సవినయంబుగా మ్రొక్కి యా సాహిణిమారుఁ డాకవీంద్రునితో లోకంబున ననేకులు పండితమ్మన్యు లుండినను సమస్త విద్యాపారంగతులు మీరు దేవరవా రధికవిద్యాధికులు గాన నవియెల్లను బోధించి నన్నుం గృతార్థుని గావించుట మీయధీనంబు. విద్యలెల్లను విని కృతార్థుండనై మూడుదళములుం గలయొక తులసిదళము సమర్పించి నమస్కరించుట నాయధీనం బని పలికిన కవీంద్రుండు సంతసించి వేదాది విద్యలెల్ల సాంగంబుగా నెఱింగించిన విని సంతసించి సకలోపచారంబులు సేయుచుండ రెండు సంవత్సరము లరిగినప్పు డక్కవి యిక సెల వొసంగిన నింటికిం జనియెద ననినవిని యీదినంబు శుక్రవారంబు గావున

విచ్చేయఁ గూడ దనినకవి మనంబున నీతఁడు బహుమానంబు నీయలంచెఁ గాఁబోలుఁ గాన శుక్రవారం బని సందేహించె నని యాషాప్రిద్ధారకుండి మరునాఁడు సెలవడిగిన నీవాసరంబు మంచవారం బిట్టి దుష్టవారంబునఁ గూడదనియు నాదివారంబు శూలయని ఈ మరునాఁడు దుష్టనక్షత్రమనియు నామరునాఁడు మంచితిథి గాదనియు దక్షనావాసపిరోజాగా సహిష్ణుత్వంబునఁ గొంతకాలంబుగడపి యంతట నొకనాఁడు ఇఁక నిలువక కవి యరుగునేమో యని భయపడి గొప్ప బంగారపుఁ బళ్లెరంబునఁ నిండఁ గ్రముకకస్తూరాదిపరికరంబులతోఁ దాంబూలదళంబులు గప్పి యాపైఁ దులసిదళం బిడి యక్కవి పాదంబులసన్నిధి నిడ నాకవి యాలకుము జూచి యీయాకుల క్రింద నేమో నిష్టదీనారటంకంబులు నోసె నని యూహించునెడ మంత్రి రాజకవీంద్రా! పూర్వము మీరిచ్చట ప్రవేశించునెడ మీకుఁ దెలిసినవిద్యల నుపదేశింపవలయునని నే నొక తులసిదళం బిచ్చెదనని మనవిఁ జేసితి నట్లుసమర్పించితి నిఁక నమస్కారంబె కొఱఁత. ఇదిగో! పదిపేలదంకంబులిఁక విచ్చేయుం డనిపలికిన నిశ్చేష్టితుండై కవి చిత్రాకృతిఁ జెందిన సభవారువీక్షించి యారమఁడి రట్టిరయుఁ గవీంద్రునిం జూచి యయ్యా! యిఁక విచ్చేయుండని లేచి నిలిచిన సాహిణిమారునిం జూచి తలయూఁచి వెళ్ళివచ్చెద నని నగరు వెలువడిన నిచ్చట నుండుం డని నిలిపి సాహిణిమారుఁడంతఃపురంబున కేగిన భాస్కరుం డితఁ డేమో గృహంబుననుండి మణిగణంబులు దెచ్చి నాకివ్వనీయునని యూహించె నంత నచ్చోట నిలచియుండిన నాధీశుండు రెండు చేతులు గుప్పిళ్ళు పట్టుకొని భాస్కరుని కడ కేతెంచి సఖ్యం సాప్తపదీన మని మీరలు సెలవొసంగిరి గదా! మిమ్ములను సప్తపదంబుల పర్యంత మంపవలయు నని యాయన పిరుందం జని యచట నిలిచి యయ్యా! మీ రిచట ప్రవేశించిన మాసం బెయ్యది సెలవిండనిన భాస్కరుం డతనిం జూచి చైత్రశుద్ధవిదియ యనిన నగు నగు నని చైత్రాదిమాసంబు లెంచునెడఁ బట్టుకొనిన గుప్పెళ్ళవేళ్లు క్రమంబున విడిచినం గనుంగొని నిరాశుండై జనుమన్నచో మరలం బిలిపించిన భాస్కరుం డితఁడు నావ్యాదుఱుంబు పరీక్షించుటకై యిటు లొనర్చెం గాని వేరొకటి గాదని నిశ్చయించి తదాస్థానంబునకుం జని యాసీనుండైన నామంత్రివరుం డాకవీశ్వరునితో నిట్టులనిరి. ఓకవీంద్రా! మిమ్ముల నొక ప్రశ్న యడుగం దలంచితి. సమస్త విద్య లెరింగియుండెడ బ్రహ్మకుఁ బూజ లేని హేతువు చెప్పరయితిరిగదా! యాసంశయంబు తెలియుటకు మరలం బిలుపించితి ననిన భాస్కరకవి యిట్లని చెప్పిన శ్లోకము.

శ్లో॥ అజాగళస్తన ముష్ట్రిపుష్టం నాసాంతరే శ్లేశ మధాండయుగ్మం
వృథా సృజంత్సాహిణిమారలుబ్ధం పూజాంనలేభే॥

అని పఠించిన దీనియర్థం బేమి యనఁ జెప్ప విని నీవిట్లొకదాతఁ డైన నిట్లు చెప్పిన నీయభీష్టం బొసంగక నిన్నిట్లు రిక్తహస్తంబులతో నంపుదునే యని ప్రణామం బాచరించి యమితానంతద్రవ్యంబును వినూత్నరత్న ఖచితభూషణంబులును సువర్ణ సువర్ణాంబరంబులును సమస్తముక్తాహారాగ్రహారంబు లాదిగాఁ గలబహుమానంబు లొసంగి భాస్కరకవీంద్రునిచే రామాయణంబు గృతి నొందిన నతనిమీఁద నొకకవీంద్రుఁ డిందు రచించిన పద్యము.

క॥ ఇంతులమనముల నరిసా, మంతులమనములకు బుద్ధి ♦ మాతుల మదిలో
చింతింతుమనిబ్రతుకేటికి, సంతతిసత్కీర్తిహార ♦ సాహిణిమారా॥

తెనాలి రామలింగకవి సార్వభౌముండు చెప్పినపద్యము.

క॥ అప్పులిడునతఁడు ఘనుఁడా, యప్పుడొసఁగి మరల నంచు ♦ నతఁడున్ రాజా
చెప్పఁగవలె సాహిణిమా, రప్పను దానమున ఘనుఁడు ♦ రాజు నటంచున్॥

భాస్కరుండు రచించిన పద్యములు.

క॥ శ్రీరమణీరమణసుధా, ధారాశరదాశటాక్ష ధామస్మితదృ
క్కైరవవిశరణకరణవి, శారదబుద్ధ్యయకుమార ♦ సాహిణిమారా॥
క॥ శ్రీహిత నయవిలసితవా, ణీహితమృదువచన ధార ♦ ణీహితగుణసం
దోహ త్రివిక్రమవిక్రమ, సాహసనగధైర్యసార ♦ సాహిణిమారా॥
క॥ శ్రీరామకుచయుగళీ, హారిద్రోల్లసితవక్ష ♦ హరిచరణపరో
జారాధ్యుఁడు మారయవర, ణీరమణోత్తముఁడుసాహి ♦ ణీతిలక మిలన్॥

ఇవి మొదలుగ ననేకకృతు లంది సాహిణిమారమంత్రి నిరంతరయశోవిశదీకృతదిగంతరుండై చెలంగుచుండె నిది పదునైదవమంత్రి యగు సాహిణిమారుని చరిత్రము.

పదియాఱవమంత్రియగు మామిడిసింగమంత్రికథ.

సీ. ఆంధ్రనైషధకావ్య ♦ మందు శ్రీనాథుచే మామిడిసింగనా ♦ మాత్యమౌళి॥

ఈయన కొండవీటి సంస్థానాధిపతియగువన వేమారెడ్డి యనుమహారాజశేఖరుని రాజ్యంబులో బలిజేపల్లి యను నొకయూరి కరణంబుగా నుండునెడ కవిలోక సార్వభౌముండగు శ్రీనాథునితో ఆ యన వేమారెడ్డి శ్రీహర్షప్రణీతం బగునైషధకావ్యంబు మదంకితంబుగాఁ దెనిఁగింపవలయు ననియును నటులనొనర్చినాఁడు నీకర్థరాజ్యంబు

పన్నాసంబుగా నిచ్చిన నలియనంబలికి తాంబూలాంబరాదు లొసంగినం గైకొని
చని యాకవీంద్రుండు బహుసదుక్తిధోరణీరమణీయంబుగ నాభవ్యకావ్యంబు తనభవ
నంబునం దనింగించి యాభూపతికి కృతియొసంగ జనుచుండునపు డీసింగన యుండు
నూ రామార్గమధ్యమునందలిది యగుట నాయూరికడకు నాకవినాథుని యానంబునూరొ
దియాదినమేక మామాధికంబగు ప్రొద్దుగడచుటయును నపుడు వర్షర్తు వగుట ప్రొద్దుటి నుం
డియు క్రమశః వర్షం బధికంబగుచుండుటయును నితరులగు పరిచారులతోడ బాసలనుగా
కయు నొంటిగా వచ్చిన నీయనకీర్తి ప్రసిద్ధులివలకీకరణంబు వినియున్నవాడు గావున
సభక్తికంబుగా నెదుర్కొని యానంబును నిలుపం జేసి మహానుభావా యీదినంబున నా
జన్మంబు సఫలంబయ్యె నేను కృతార్థుండ నైతి నాపూర్వు లందఱుందరించి రనుచు
వినయపూర్వకంబుగా మీర లీదినం బిచట మాయింట వసియింపవలె నని ప్రార్థించిన
సుగుణపక్షపాతియును సుకుమారుండును నగుటం బట్టియు ముందు మజిలీ దూరం బ
గుటయు శిష్యాదిపరివారంబు వెనుకం బడుటయుం దలంచి యీవేళ నాకు వేఱ్య నొ
సంగ లేని యుండు నని పలికిన మంచిదని యంగీకరించి యింటికిం గొని చని యాది
నం బాసింగన యింట పితృకార్యం బగుట ప్రయత్న సమాసాదిత సరసపదార్థంబు లీ
యనకు భుజింపం బెట్టి తనకళ్యాణసదనంబున శయ్యాదులు పొందుపఱచి పరుండం జే
సి వేశ్యకయి యత్నింప నాదినంబు దుర్దినంబు గావునను నాయూర వేశ్యలు లేకుండు
టయును తత్ప్రాంతస్థ మహానదీ ప్రవాహాంతరణ యోగ్యంబగు గణపవరం బను నొక
యూర వేశ్యలుండుటవలనను వెలయాలు దొరకమిం జేసి సముకూర్పకుండిన నీకవిశిఖా
మణి శయింపుననుభయంబున చింతాక్రాంత స్వాంతుండై యుండి పరమపతివ్రతాతిలకం
బును స్వాజ్ఞాప్రవర్తినియును సురూపవతియును నగు సతిం గని నీవీ యుపద్రవంబుగ
డపక తీఱవ, నీయాజ్ఞకు వేర నిర్వాహణీయంబులు నాదరణీయంబులును నాకుంగల్గనే
యనినఁడివి యలంకృతయై తద్గృహంబునకుం జని వీవనంగొన వీచుచుండునెడ నాకవి
నాథుండును నాయువతి భక్తివిశేషంబున నిట్టిరోజున నెట్టులీ పదార్థంబులు సముకూ
ర్చె నిది యగుంగాక మామకస్వప్నసంచారసనంబు గకుండ వెలవెలంద నెటుల సమకూ
ర్పంగలండు చూతమటంచు నెంచుచుండ నీమెపసరుసురభిశ్వాసన స్పర్శముపలన కనువి
చ్చిచూచిన నీమె భర్తగఱపినకరణి గణికవలె నమస్కరించిన గైకొని నీవెవ్వతెవు దాన
వని యడిగిన తద్గ్రామసమీపస్థ గ్రామవాసిని యగు నొకగణికకూతు నని చెప్పిన నాయా
న మహానుభావుండగుటచేతను నివివఱకా జన్మప్రభృతి ననేక వేశ్యానుభోక్త గావునను
నీమె యింగితాదులు వేశ్యేతరంబులుగాం గానంబడుటయు నరసి యిదియేమో విచిత్ర
గానున్నదని యూహించుకొని నీవెవ్వతెవో నిజంబు దెల్పుమనిన నీభర్తగా నట యని

యొప్పిడిన మహాపతివ్రతగాన నిజంబంతయుఁ దెలుప నాశ్చర్య మహానుగ్రహమగ్నమానసుండై నీకరణము తనపితృదేవతలకన్న నన్నధికునిగా భావించి నాకాకలి దీర్పన్నంబు భుజియింపంజేసె మతియును నావిషయముగా నిజపత్నిం బంపుటయు నిట్టియుపకారికేనేమి సేయంగల నని తలంచి యామెపాదంబుల కెరఁగి యమ్మా నీప్రశ్నంబులకుఁ బ్రతిజను మని యప్పుడా గ్రంథంబు నీయక కృతజ్ఞత నెఱపేఁజాలదని తలంచి తొలుతటి కృత్యాద్యాశ్వాసాంత పద్యములు వెడలించి యీయనకు నామాంకితముగా పద్యములు రచించి యీసింగనమంత్రికిం గృతియొసంగి రాజధానికిం జని యీవృత్తాంతంబు రాజునకెఱిగించిన రాజు తనకు లేకునికి చింతాక్రాంతుండై యీయనపుణ్యంబునకు సంతసించి నీకిచ్చెదనన్న రాజ్యార్థంబు గొనమన్న నాకవివరుండు నారాజ్యార్థం బామంత్రికిమ్మన నతఁడు కృతికర్తయగుకవికిమ్మనియె నిట్లియ్యరువురుం గొంతదడవంగీకరింపకున్న రాజర్ధరాజ్యంబు కవివరునకును సర్వరాజ్యమంత్రిత్వంబు సింగనమంత్రికి నొసంగె నప్పుడు శ్రీనాథుండు మరల తనయర్ధరాజ్యంబు రాజున కొసఁగి మంత్రిని స్తుతించిన పద్యములు.

క॥ శ్రీరాజరాజపేమ క్ష్మారమణకృపాకటాక్ష ♦ సంపద్రితల
క్ష్మాక్షితబుధలోకోదార గుణాధార సింగ ♦ నామాత్యమణీ॥

క॥ శ్రీసార సుకవికవితా వ్యాహారకథాసుధారి ♦ సాన్వాదనుమ
శ్రీపార్శ్వోదయ విశత సమాహితమహితాంతరంగ ♦ మామిడిసింగా॥

క॥ శ్రీపుష్కరణాంభోరుహ చామీకర కటకఘటిత ♦ సమరారాతి
స్తోమయయాఘుస్మర మామందిరలసదపాంగ ♦ మామిడిసింగా॥

క॥ శ్రీపాదాంభోరుహనంస్థాపితమణిఘటితకటక ♦ రఘునారఘుశనిరదా
టోపకరకంకితవిమత క్ష్మాపాలకులాంతరంగ ♦ మామిడిసింగా॥

ఇవి మొదలుగాఁగల యనేకపద్యంబులచే నాశీర్వదించెఁ దత్ప్రీతిచేఁ గా నా మంత్రివరుం డఖండైశ్వర్యంబు లనుభవించు చుండె నిది పదియాఱవమంత్రియగు మామిడి సింగనామాత్యుని చరిత్రము.

పదియేడవమంత్రియగు కొరవియనామాత్యుని కథ.

సీ॥ ఘనదాన కర్ణుండై ♦ గండపెండెము దాల్చె కొరవియనామాత్య ♦ కుంజరుండు
ఈమంత్రిచంద్రుండు కవిబుధద్విజవంది మాగధబృందంబుల కమందంబుగా

నిచ్చవచ్చినరీతి ద్రవ్యంబిచ్చుచు తపంతరాయంబు లేకుండునటుల పరితంబుపూని గండపెండెరముదాల్చి నాస్తియను నక్షరద్వయమువచింపకున్న నది చూచి సహింపక కృష్ణరాయలును తన్మంత్రియును తమకడనున్న యొకభట్టుకవిం గని నీవతని చెంత కేగియతని వ్రతంబు భంగంబు నొందించి యపకీర్తి పద్యంబుఁ జెప్పి రమ్మనిన నాభట్టుకవియు తని గృహంబునకుం జనె నట్టి యవసరంబున నన్నామాత్యునింట నతిథిసంతర్పణార్థంబుగా కొయ్యతోటకూర నొక యున్నతంబగు వేదికపై నుంచుకొని యన్నప్పతల్లి వంగి యాకూర పరిశోధించుటం గని యాభట్టుకవి యీయవ్వ యెవ్వరని యడిగిన నన్నామాత్యునితల్లి యని యచ్చటివారలు నుడువ సమీపంబునకుం జని యామె వీపుపై నశ్వారోహణం బొనర్చునటుల నారోహించి యతఁ డష్టాంగ యోగపరిపీడనం బగుటఁ జేసి యూర్ధ్వశ్వాసంబున తనతనువు వెడలుపఱచి యామె యాభార మందకుండునటుల నాసీనుండైయుండె నది గని యచ్చటివార లాశ్చర్యంబుతో నేగి యామంత్రివరున కెఱిగించిన నతఁడు మందస్మితాననుండై యచ్చోటికరుదెంచినం జూచి యాభట్టు కైవారం బొనర్పక యూరకుండె నప్పుడు పుత్రునిం గని యతనితల్లి పుత్రా నన్నీభట్టు వాఁడిట్టి దురవస్థ నొందించుటఁ జూచి యూరకుండుట నీకుచితంబే యని దుఃఖించిన నగి తల్లీ నన్ను నవమాసంబులు గర్భంబున మోసి మలమూత్రముల కసహ్యపడక దినదినాభివృద్ధి నొందించి నన్నింతవానిగా నొనర్చితి నేను ప్రతిగ నీయప్పు నీకీర్తిపుత్రుఁడితని నొక క్షణమాత్రంబు నీవీపున భరించుట యుచితంబుగాని యనుచితంబుగా దిట్టిపనికి చింతింపం జనిలేదని తల్లి నూరార్చి భట్టుకవిం గని యన్నా భోజనమైనద్భుతివా లేదా యనికుశలం బడిగి గౌరవించిన నాకవి లజ్జాభరితుఁడై కొండొకసేపూరకుండి యతని సాహసౌదార్యము గ్రహాక్రమదమాదిగుణగణంబులకు సంతసించి కైవారంబొనర్చి చెప్పినపద్యము.

కం॥ హరి సిరిఁ వలచు సిరియును నరుదుగ హరిఁ గోరు కౌరవి • యన్నయ యెప్పుడున్
పరకీర్తిసతిని వలచుచు పరుసన్నా కీర్తి యతని • వలచు సతతమున్.

అని నుతించి యతనిచేత ననేకసత్కారంబు లంది రాయలకేత నీవృత్తాంతం బంతయుఁ జెప్పిన ప్రభువర్య మంత్రిప్రముఖులింతటివాని వినియుండగని యుండలేదని ను నుతించి రతఁడును సత్కీర్త్యైశ్వర్యంబు లెసఁగ సుఖంబున నుండె నిదెపదు నేడవ మంత్రియగు కౌరవి యన్నామాత్యుచరిత్రము.

పదునెనిమిదవ మంత్రియగు బమ్మయసింగరాజుకథ.

సీ॥ పగతుఁ జుట్టమటంచుఁ • బల్కఁగా ధనమిచ్చి చేపట్టె బెమ్మయ • సింగరాజు॥

ఈ మంత్రివరుండు దానధురంధరుండగుటఁ జేసి యొకబ్రాహ్మణుం డితని పైన త్యంతవైరంబుచే నొక దొంగ భటుని నతని చంపుమని యంపిన వాఁడచటి కేతెంచి సింగరాజు శయనించు గృహంబునను కన్నము ద్రవ్వి లోపలఁ జొచ్చి నిద్రించు సింగరాజుం గాంచి యయ్యో యీమహాత్మునిఁ జంపుటకు నా బ్రాహ్మణుఁడు నోరెటులాడె నాదుర్మార్గంబు చెప్పి యంపిన నేనెటుల నిటకేతెంచితి నిట్టిధర్మాధికుండగు నితనిపై ద్రోహము దలంచినవానికి కీడొదవుంగాని మేలుసమకూడ దని నిశ్చయించుకొని యయ్యా నేను దొంగవాఁడ నిచటి కేతెంచితి నీముఖ చంద్రదర్శనంబుచే నాయజ్ఞానాంధకారంబు వదలె నాసుకృతంబు సఫలంబయ్యె నని పలికిన లేచి వానిం గని నీ వెవ్వఁడ వనిన వాఁడు తనవృత్తాంతం బంతయుం బలుక వాని యంతఃకరణంబున కత్యంతసంతోషం బంది యోరి నీవీకన్నము ద్రవ్వుటకు నీ చేతు లెంతనొచ్చెనో నన్నుఁ జంపు మని యొకఁ డంపిన నీగాఢాంధకారంబగు నర్ధరాత్రంబున నిచటి కేతెంచు నెడ నెంత యాయాసంబు నొందితివో నీబుణం బేను దీర్పఁజాల నైనను నీకిష్టంబగు భూషణాంబరాది ద్రవ్యంబులు పుచ్చుకొని చనుమని యొసంగిన నావాఁ డంబంతేగె నామరునాఁడరుణోదయంబున నిత్యకృత్యంబులు దీర్చి తన్ను హింసింపఁ జోరునింబంపిన విప్రునింటికి సపరివారంబుగాఁ జని ప్రణామంబాచరించి యయ్యా ధనంబు గదా యెట్టి సాధుజనునికైనను కామక్రోధాదిదుర్గుణంబులఁ బుట్టించునది యట్టిద్రవ్యంబు కొఱకు నను నిర్జించి నీకీయిహంబున నపకీర్తియుం బరంబున నరకావాసంబును దుఃఖంబును దలఁచితివి శరీర మేమి శాశ్వతము దాన ధర్మపరోపకార ప్రముఖకీర్తులు బలి చక్రవర్తి మొదలగు దాతలర్థులం బోషించి కీర్తిఁ జెందరే యని యతనికి సవినయంబుగా బోధించిన నామహాపురుషవర్యు నుపదేశంబుచే తన్మాత్రత్వంబు వదలి నాయజ్ఞానంబున నొనర్చిన నపరాధంబు క్షమింపుమని పాదంబులం బడి శరణుండైన సింగరాజత్యంతకారుణ్యంబున ననంతద్రవ్యంబు నొసంగి యతని రక్షించె నట్టియెడ మాగధకులస్థుఁడగు కొత్తచెఱువు నృసింహరాజు చెప్పిన పద్యము.

ఉ॥ మాడలమీఁద నాసగల • మానిసి కెక్కడికీర్తి కీర్తిపై
వేడుకగల్గునాతఁకి • విత్తము మీద మరెక్కడాసయీ
రేడు జగంబులందు వెల • యొచ్చిన కీర్తిధనంబు గాంచి స
త్ప్రాభవ మూరకంబుఁ జేకొనియె • బమ్మయసింగఁడు దాతకగ్రుఁడై॥

ఉ॥ పెట్టక కీర్తి రాదు వల ♦ పింపక యింతికి నింపు లేదు తా
తిట్టకవాదు రాదు కడు ♦ ధీరత వైరుల సంగరంబులో
గొట్టకవాడ లేదు కొడు ♦ కొక్కఁడు పుట్టక ముక్తి రాద యీ
పట్టపు రాజులైన నిది ♦ పద్ధతి బమ్మయసింగధీమణీ॥

అని నుతించిన బహుమానించి సుఖంబున నుండె నిది పదునెనిమిదవమంత్రియగు బమ్మయసింగరాజుచరిత్రము.

పందొమ్మిదవమంత్రి నండూరిభీమన్న కుమారుఁడగు గుండమంత్రికథ.

సీ॥ గులుజగత్త్రయదాన ♦ గుణమూర్తియై మించె నండూరిభీమన్న ♦ గుండమంత్రి॥

ఈయన జగద్విఖ్యాతదాత ఈయన వితరణ గుణాతిశయంబు గాంచి రాయల వార లక్ష్మీరాధేయుం డని బిరుదొసంగి రట్టియెడ భట్టిమాగధుండు సరికొండపాపిరాజతనిపై చెప్పినపద్యము.

మ॥ ధరణిం దానగుణుండ వీవని కవీం ♦ ద్రశ్రేణి వర్ణింపఁగా
బిరుదుల్ నిండిన గుండయేంద్రుఁడవు గం ♦ భీరప్రభావోన్నతిం
దొరకుం గా కతిలుబ్ధులైనగణక ♦ స్తోమంబుకున్ గల్గినం
గిరికిం బెట్టినచందమౌ నితరులన్ ♦ కీర్తింపఁగా నెట్లగున్?

అని స్తుతించిన నసేక బహుమానంబున నుండె నిది పందొమ్మిదవ మంత్రియగు నండూరిభీమన గుండనామాత్యునిచరిత్రము.

ఇరువదియవమంత్రి విస్సన్నయను మంత్రికథ.

సీ॥ ప్రాణికోటికి నెల్ల ♦ బహుభక్ష్యభోజ్యాన్న, సత్రము పెట్టెవి ♦ స్సప్రధాని॥

ఈమంత్రివరుఁడు నిరతాన్న దానదీక్షాధురంధరుం డితనిపై నొకసుకవితిలకం బు రచించినపద్యము.

క॥ అనుదినము నన్నదానము, ఘనభూదేవతలు మెచ్చఁ ♦ గాఁ జేసితి వా
నినుఁ గాంచి నేర్చుకొనిరొ వినయజ్ఞులు దానమెల్ల ♦ విస్సయమంత్రీ॥

అని స్తుతించిన బహుమానించి సత్కీర్తిం గాంచుచుండె. ఇది యిరువదియవ మంత్రియగు విస్సనామాత్యుని చరిత్రము.

ఇరువదియొకటవ మంత్రియగు తిమ్మరసుకథ.

సీ॥ భట్టుమూర్తికి కిన్క ♦ రెట్టింప పచ్చల, హారమర్పించె తి ♦ మ్మరసమౌళి॥

ఈయన రాయలవారి యొద్ద ముఖ్యప్రధానుఁడు. తిమ్మరసను పేరుగలవాఁడు బహుబుద్ధిశాలి ఈయనను రాయలు పితృసమానుఁడని యప్పాజీయని పిలుచుం గావున నప్పాజీ యనియుం గూడ నామంబు గలదు. ఈ యన సర్వాధ్యక్షుండుగా రాయలవారియొద్ద నుండు నపుడు భట్టుమూర్తి యొకనాఁడును కైవారంబుసేయ కుండుటచేమనంబున నించుకమత్సరంబు గలవాఁడై యుండి యీకవికెన్నఁడు వందనము గావించెదనని యూహించుచుండ పెద్దన్న, రామలింగము మొదలగు వారును తాము రాజస్థానమున దిగువం గూర్చుండి యుండ మూర్తికవి రాజుతో నర్ధసింహాసనారూఢుండై యుండుననుచింత నెంతయు నతనితో నాసమయమున వెలుపరింప నతఁడును మీర లూరకుండుఁడు ఏనేమిసేతు మీర లాతని క్రిందికి దించు ప్రయత్నంబుఁ జేసిన నేను సహాయభూతుఁడ నయ్యెద నని వక్కాణించె నిట్లుండ నొకనాఁడు రాయలసభాంగణంబున రామలింగము రాయలవారింగూర్చి యొక పద్యమిట్టుల చెప్పె.

క॥ నరసింహ కృష్ణరాయని కరమరుదగు కీర్తి వెలసె ♦ కరిభిద్గిరిభి
త్కరి కరిభిద్గిరిగిరిభి త్కరిభిద్గిరిభిత్తురంగ ♦ కమనీయంబై॥

అని చెప్పనందఱు నానందింప భట్టుమూర్తి యూరకుండిన నేమి యూరకుండితి ఏపద్యం బెట్టులుండె ననవిని నందఱకుం బాగుగా నుండ నాకుం బాగుగా దే యన నప్పర సిరి యేమోశ్లేషగాఁ బలుక నొప్పునన రామలింగ మిది బాగుండకుండిన నింతకు బాగుగా నీవుచెప్పిన నాసింహాసనంబునం గూర్చుండుము లేనియెడ దిగుమన తిమ్మరసు ఔను రామలింగని మాట బాగుగా నుండె నన నప్పుడు భట్టుమూర్తి యాగ్రహించి నన్ను సింహాసనంబు దిగుమని తిమ్మరసు పలికెం గాన యిదిగో తిమ్మరసుని నిప్పుంగూడఁ దిట్టెద నని వక్కాణించుచుఁ జెప్పినపద్యము.

ఉ॥ లొట్టయుదేటిమాట పెను ♦ లోభులతో మొగమాట మేల దాఁ
గుట్టకయున్న వృశ్చికము ♦ గుమ్మరపుర్వని యందురేగదా

పట్టప్రాజ్ఞ పట్టి సరిపల్కె • సరాసరెయిత్యాను వ్యా నేఁ
[illegible]ట్టనమాన నాపుతము • తీవ్రము హాగ్రభయంకరంబుగా
[illegible]ట్టితినామహాగ్రహము • తిఱ మకరగ్రహాజఘ్నీభటా
పట్టప్రకట్టఫాలఘణి • భర్తృబహూకృత పక్షటస్ఫుటా
ఘట్టనదట్టకాలకవి • ఘట్టకనిగ్రహరాజ భృత్యకీ
[illegible]ట్టవటాభ్రచుంబిచన • జఘ్నకీలలు రాలఁగావలెఁ
[illegible]ట్టి[illegible]గత • [illegible]చితినాకజితాద్ర్యధిత్యకా
[illegible]ట్టా[illegible]గగత • భవ్యనిభూవదనానుషంగసం
[illegible]ట్టి[illegible]గపుంగ • హాల్లకజాలసుధాతరంగముల్
[illegible]ట్ట[illegible] • చోద్యముగాభవాదంబుగామరిం
[illegible]ట్టితినా [illegible] • [illegible] వ్యసనిహారాధ్వజా
[illegible]ట్ట[illegible] • [illegible] తటీతటీ
[illegible]ట్ట[illegible] • [illegible] గభీరనాసపం
[illegible]ట్ట[illegible] గతి • గావలె దీవన పద్యమిచ్చి చే
[illegible]ట్టితినా [illegible] • [illegible]భూషణభాసురాంబరా
[illegible]ట్ట[illegible] • రాజద మాల్యసునాతపత్రభూ
[illegible]ట్ట[illegible] • [illegible]పంక్తి చిరాయురసామయంబునై
[illegible]ట్ట[illegible] • గావలెనెక్కువకీవిజూడుఁడీ
[illegible]ట్ట[illegible] • [illegible] చిరయే
[illegible]ట్ట[illegible] • [illegible]ముచమ్యనములకా
[illegible]ట్ట[illegible] • [illegible]ముఖోద్భటాకృతిం
[illegible]ట్ట[illegible] • [illegible] కేనతి భక్తిపారెఱఁగ
[illegible]ట్టితిమ[illegible] • గాఁగలనూట పదాఱు చెయ్యడన్
[illegible]ట్ట[illegible] • రాయచిమార్గమెఱుంగఁ జెప్పితిన్॥

అని సాగ్రహించిన రాయకీర్తి బ్రాహ్మణుం గాననరించు నీదురాలోచన నేనెఱుంగ నీయాన వన్నెల దిట్టైద వని యనర్ఘ్యబహుమానం బొనర్చి గాఢాలింగనంబు గావించి న సంతసించి భట్టుమూర్తి రాయలమీఁదఁ జెప్పినపద్యములు.

అబ్జముఖీ మనోజవర • సాధిపనందన కృష్ణ నీయశం
బబ్జ కరాబ్జజాబ్జవయ • నాబ్జవిలాసము నీపరాక్రమం

బబ్బకరాబ్జజాబ్జనయ । నాబ్జ విలాసము నీవితీర్ణిమం
బబ్బకరాబ్జజాబ్జనయ । నాబ్జవిలాసము చిత్రమిద్ధరన్॥

అని స్తుతించిన రామలింగని పద్యముకంటె బాగున్న దని పెద్దన మొదలగుకవులు సంతసించిన రాజు గారవించె నపుడు భట్టుమూర్తి తిమ్మరసుం జూచి రాజీదురాలోచనంబు గానఁడు. నీప్రోత్సాహంబున కవులీవిషమాలోచనంబు గావించిరి నేనీకు కైవారం బొసంగకుండుట కారణంబుగా వీరిం బురస్కరించుకొని నన్ను వంచింపం జూచితి వైనను నీవృత్తాంతంబుఁ జెప్పెద వినుమని చెప్పినపద్యము.

శా॥ గుత్తిం బుల్లెలు గుట్టి చంద్రగిరిలో । గూడెత్తి పెన్గొండనో
సాత్తిం సత్రియునందు వెండి బలుసు । గ్రాధీశతాంబూలపుం
దిత్తుల్ మ్రోసి పదస్థులైన ఘనులం । దీవింప

అని మూడుచరణంబులు చెప్పఁజాలను తిమ్మరసు దుష్కీర్తిభీతుండై రాయలవారు పట్టాభిషేకంబు తానొనర్చునపు డిచ్చినయమూల్యంబగు గారుత్మతరత్నహారంబు కవికంఠంబున నలంకరించిన పూర్తి చేసిన నాలవచరణము.

దీవించెదన్, మత్తారాతియయాతి నాగమనుతున్ । మంత్రీశ్వరున్ దిమ్మనున్॥

అని దీవించి మరియును రచించినపద్యము.

క॥ అయ్యావనిపించుకొంటివి, నెయ్యంబున కృష్ణరాయ । నృపపుంగవుచే
నయ్యా నీసరియేరీ, తియ్యని విలుకాడనయ్య । తిమ్మరసయ్యా॥

అని కైవారం బొనర్చిన నప్పటికి కొంతకాలంబునకు ఇదిగోడలు సత్యంబుగా నుండి చిరంతనైశ్వర్యంబు లనుభవించుచుండె. ఇది ఇరువదియొకటవ మంత్రియగు తిమ్మరసుచరిత్రము.

ఇరువదిరెండవమంత్రియగు బెండపూడి అన్నామాత్యునికథ.

సీ॥ ఘనవైభవంబుదాత్రి । శ్రీరామ భీమేశుఁడెకొల్చె బెండపూడి । యన్నమంత్రి॥

ఈమంత్రి యీశ్వరారాధనం బొనర్చి యత్యంతైశ్వర్యవంతుండై యాయురైశ్వర్యంబు లస్థిరంబులు ధర్మకీర్తులు సుస్థిరంబులని దేవబ్రాహ్మణగురుభక్తియును దదీయోచితధర్మార్థ వివేకంబును బంది మాగధజనావనంబును దీనజన రక్షణంబును నొనర్చుచుండునెడ నితనివితరణంబుఁ బరీక్షింపఁదలంచి యనవేమారెడ్డి దాక్షారామంబున

కధికారియగుటచే నచ్చట నీబెండపూడన్నమంత్రిపాలికింబోయి గిరిగీసి యందుండ లక్షవరాల నిమ్మని యడిగి యియ్యకుండినం జట్టుమని యొకభట్టుం బంప నాతం డట్లు చేయ తత్క్షణంబునం బరిచారకులవలన తద్ధనంబు శకటంబులంబూన్పించి యొసంగ నసంతుష్టుండై యాభట్టు చెప్పినపద్యము.

సీ॥ అలుక గ్రంథిసం ♦ తాడ్గళంబుగవ్రాయు జననాథ దిగ్దేశ ♦ శాసనములు
కువలయాక్షులమిందు ♦ గుబ్బచన్నులవ్రాయు కుంకుమపత్రంపు ♦ కాంకురములు
గర్వితారాతివ ♦ క్షస్థలంబులవ్రాయు నసిధారరక్తారు ♦ ణాంకురములు
వర్థిసందోహంబునకు ♦ శాసనమువ్రాయు లక్ష్మీమనోహరి ♦ లక్షణములు
పసిఁడిగంటంబుచే జయ ♦ ప్రకటకీర్తిఁ
జెంది కవిపరిరక్షణ ♦ శ్రీలఁజెలఁగ
రామమంత్రికుమారుండు ♦ రాజవినుతుఁ
డతులగుణహారి బెండపూ ♦ డన్నశౌరి॥

అని నుతించిన ననేక భూషణాంబరధరాదికంబులు పారితోషికం బొనరించి సత్కీర్తివడసి సుఖంబున నుండె. ఇది యిరువదిరెండవమంత్రియగు బెండపూడన్నామాత్యచరిత్రము.

ఇరువదిమూఁడవ మంత్రియగు చామకూర అప్పరాజుచరిత్రము.

సీ॥ నీడఁ ద్రొక్కెడువేళ ॥♦॥ నెరిసద్ధికభిమతం బిప్పించెచేమకూ ♦ రప్పరాజు॥

శ్రీకృష్ణ రాయలవారిదేశమునందుండు నొకతాణాదారుఁ డీయననేయువ్యవహారంబునం గలసర్వాదాయంబును యాచకాధీనంబు సేయుచు ననేకపసపద్యంబుల కృతులం[illegible]డు వించుకేనియు నధిపుపాలికిం బంపక స్వతంత్రంబుగా నుండ నాసంగతి తమ్మద్వారా రాయలవారును పరస్పరంబు నాలించి యీర్ష్యానిమగ్నమానసులై యాతని బిలువ బంపి యాతనియొద్దిధనంబు లెక్కచూపుమన నొకలక్ష మాత్రంబు తక్కువయగుడు! పిమ్మట నీవీధనం బియ్యవేని నిర్బంధించెదమని రాజమంత్రులిరువురుస్వాభాగంబున విహరించుచు నెదుట దిట్టంబగు శిలాకుట్టిమంబున నీడను ద్రొక్కుకొను నట్టిసమయంబున నిలువరించి ఖడ్గహస్తులగు భటులచేఁ బరివారితుం జేసి యిప్పుడు నీని నడిగిన నేమిచ్చెదవో యని యనుకొని వందితులుండగు లోభట్టు హనుమంతరాజను నా

కభట్టుం బనిచి యేరీతినైన తిట్టి పద్యంబు నుడివి రమ్మని నియమించిన నాభట్టు వచ్చి కైవారం బొనర్చిన నయ్యప్పలరాజు నీవిట వచ్చినపని యేమని యడుగ నాయింట వివాహంబు గాన దానికిం బదివేలవరాలు గావలయు నన నే నెట్లిప్పు డొసంగఁజాలుదు నన నియ్యకుండినం దిట్టెద ననియె నందు కతఁడు నాయలవారు తన కధికారం బిచ్చినప్పుడు స్వకంఠంబున నుండి పైకిఁ దివిచి యతని కొసంగిన యిరువదివేల వరహాల మూల్యంబుగలయొకరత్నహారంబు కంఠంబున నుండ పయికిఁ దీసి యిది రాజసత్త్వంబు దీని నితరులకిచ్చిన నాగ్రహంబు రెట్టించును కాలిన నౌర తెలియఁగనుండ నీపదివేలవరాలను గొనుము నేను వెనుక వదలించుకొనియెద నన వాఁడట్లొని రాజుకడకుం జని యంతయుఁ జెప్ప నాశ్చర్యంబు నొంది యాయప్పలరాజు రప్పించి యనేకబహుమానంబులు గావించినయపు డాభట్టు చెప్పినపద్యములు.

క॥ అనుదినము నిడఁ బ్రోకగాఁ, గొనరఁగ సురభూజ మీయఁ • గోరికగా నైనన్
దినదినము సుకవి జనులకు, ననయము శ్రీచేమకూర • యప్పన యిచ్చున్॥

సీ॥ దాతలౌ నర్థుల • తారతమ్యము దెల్పి యొప్పింప నేర్చుఁ దా • నీయ నేర్చు
నవరసాలంకార • నయకవిత్వప్రౌఢిఁ దెలియ నేర్చు రసికులకుఁ • దెలుప నేర్చు
భట్టువాగ్ధిట్టను • ఘట్టి కవిత్వంబు చదువఁగా విన నేర్చు • చదువ నేర్చు
మానవాధిపులైన • మహితలాధీశుల మెప్పింప నేర్చుఁ దా • మెచ్చ నేర్చు
దాత కవి భట్టు రాజును • తాన యగుచు
మహిమ నతికెక్కె ధారుణీ • మండలమున
వీరరిపుదంతిమథనకం • ఠీరవుండు
రమ్య శ్రీచేమకూరప్ప • రాజుమంత్రి॥

అని నుతించిన మరియు విశేషబహుమానంబు లొసరించె నపుడు రాజతనిం గారవించి పునరధికారం బొసంగి సంతోషపఱిచె నిది యిరువదిమూఁడవమంత్రియగు చేమకూరప్ప రాజుచరిత్రము.

ఇరువది నాలుగవమంత్రియగు విఠ్ఠల వెజ్జుమంత్రిచరిత్రము.

సీ॥ ఘనసప్తసంతతు • లొనరించి సత్కీర్తి వెలయించె విఠ్ఠల • వెజ్జుమంత్రి॥

ఈయన తంగెళ్ళమాచిరెడ్డియను కొండపల్లిదుర్గాధీశ్వరుని మంత్రి. విశేషధనాపే

క్షచే నాఁజనేయోపాసనం బొనర్చి ప్రత్యక్షముం బడసి యేమి గావలయు నని యడిగిన నాకుసప్తసంతానంబు లొనరింపవలె ననువాంఛ గలదు గాన నట్టివరంబు దయ సేయుము మన నట్లగాక యని యవ్వేల్పు కన్మొరంగిన వెనుక నతనిభట్టు గుండభట్టునారాయణ రాజునుతించినపద్యములు.

క॥ తన పేరు తల్లి పేరును, తనుఁగాంచినతండ్రిపేరు • దైవము పేరున్
తావయున్నయూరు పేరును, వినుకరిగాబ్రతుకవలయు • విఠ్ఠలవెజ్జా॥

ఉ॥ శ్రీగలవేళనాశ్రితుల • శిష్టజనంబులభూసురాళిన
భాగ్యగతుల్ కవీశ్వరుల • బాంధవులన్ దగ నాదరించి మే
ల్యాగము సేయు సర్వధన • ధర్మవిధిజ్ఞులఁ జెందుకీర్తిబ
ల్లాగ్రకుయుక్తిమంత్రులకు • రాదుగదా యిలవెట్టిధీమణీ॥

అని స్తుతించిన నాకవి కనేక ధనకనకాంబరాదు లొసంగి కీర్తిమహించి సుఖంబున నుండె. యిది యిరువదినాలుగవమంత్రియగు విఠ్ఠలవిట్టనమంత్రిచరిత్రము.

ఇరువదియైదవమంత్రియగు గుంటుపల్లి ముత్తరాజుచరిత్రము.

సీ॥ అమితశత్రుల గెల్చి • యవనిపాలనఁ జేసె రహిగుంటుపలిముత్త • రాజమంత్రి॥

ఈయన శ్రీశైల మేలెడు నసమల బొమ్మరెడ్డికడ మంత్రిత్వము సేయుచు నొకనాడుగోలకొండనవాబు ఖచేరీకిజమాబందీ కైయేగియానవాబుం గాంచికతిపయరాజకార్యంబు లొనర్చునెడ నందుండెడునవాబు మేనల్లుండొకఁడీ ముత్తరాజతిబలపరాక్రమ శాలియనియు సాహసవితరణాలంకారుఁడనియు జేతాళునకుద్దియై మల్ల యుద్ధంబుల ననేకులగు జగజెట్టిల గెల్చి వారిబిరుదు లన్నియుం బుచ్చుకొని జగదేక శౌర్యప్రతాప సంపన్నాగ్రేసరుండై లోకైక వీరుండను ప్రసిద్ధినొందినవృత్తాంతం బంతయు పరిజనులచే వినినవాఁడు గావున నీతనితోఁ బట్టుపట్టవలె నని తలంచి నీతో నాకు మల్లయుద్ధంబు నొసంగు మనిన నతఁడొల్లకుండ ననేకవిధంబుల వాదించునెడ నానవాబును నంగీకరించి పట్టుం దన పట్టి జయించె నవ్వాడైదువేల సైన్యంబులకు నధికారం బిచ్చి వైరులశిరంబులు ఖండింపుమన నానేవచే ననేకరాజుల జయించుచు నశ్వలగాఁ జేసికొనుచు శౌర్యదాన ధురంధరుండై ప్రతాపకీర్తుల్ప్రకాశింపఁ జేయుచు ననేకకవియాచకానీకంబులఁ బోషింపుచు కారెంపూడియను ప్రసిద్ధవీర క్షేత్రంబున శిల

ము బ్రిహ్మ నాయఁడు బాలఁడు నలగామరాజు నరసింగరాజు నాయకు రాయలు మొదలగు వారితో యుద్ధముఁ జేసి యారాజధానుల దరినదీ తీరంబుల నతనిజయాంకబులనిల్పి యధికారముఁ జేయుచుండు నట్టి యెడ ప్రబంధాంక వంశోద్భవుండును రామరాజభూషణుండు భట్టుమూర్తియనను నామద్వయంబుగల కవిగంగాయాత్రకై చనుచుండి యామార్గంబున వచ్చుచుండ నావార్తచారులచే విని యామంత్రి పరమేశ్వరుం డెదురుగాఁ జని తోడ్తెచ్చి యనేకసత్కారంబులు ప్రభువునకుం బోలె నొనర్చిన సంతసిల్లుచుండు సుకవిం గని మూర్తి వార్త లని యడిగిన రాయలవారి గాథలం దెలిపి చెప్పిన పద్యము.

ఉ॥ వార్తలు శత్రురాజుల న • వశ్యము గెల్చె నటన్న మేటి స
ద్వార్తలు బ్రహ్మచారుల వి • వాహము సేయుచు నున్న వార్తలుం
స్ఫూర్తిగ నగ్రహారములు • భూసురకోటి కొసంగు వార్తలుం
కీర్తివిభూష గుంటుపలి • కేలన వీరయ మంత్రి ముత్త నీ
వార్త లెకాని యున్న వింక • వార్తలు లేవు ధరాతలంబునన్.

అనిన విని మంత్రివరుఁడు మఱియు వార్తలనిన వెండియుఁ జెప్పినపద్యము.

ఉ॥ సంతతమారగించు నెడ • సజ్జనకోటులఁ బూజసేయు శ్రీ
మంతుఁడు గుంటుపల్లికుల • మంత్రిశిఖామణి ముత్తమంత్రి మే
ల్బంతి యొబంతి గాకకడు • పంచగుణాముల బంతు లెల్ల నూ
ల్బంతులు దక్కె గడ్డమెడ • బంతులు విప్రవినోదిగాఁ డడీ
బంతులు దొంగవాండ్రములు • బంతులు సుమ్ము ధరాతలంబునన్॥

అని భట్టుమూర్తి చెప్పిన గుంటుపల్లిముత్తరాజు తనవిదీరక మరల వార్తలని యడిగిన జెప్పిన పద్యము॥

సీ॥ దుమ్ము ధూళిగఁజేసి • తూర్పారఁబట్టఁడే, కోపాగ్ని చేబొమ్మ • లాపురంబు
నుగ్గునూచంబుగా • నూర్చుడి సేయఁడే, ధాటిమీఱఁగ నెత్తి • పాటికోట
ఖండతుండెములుగా • చెండిచెక్కాడఁడే, దండిబోయల పేట • జండికోట
కటిల వైరుల ద్రుంచి • కొల్లఁబట్టింపఁడే, శ్రీలుమీఱఁగ బోర • లోలకోట
పాదుపాద త్రిఘనరాజ్య • పదవి యూఢిఁ,
జెంద బెళ్లిగుంటుపల్లికుల • శేఖరుండ
టందు నీ వైరిమంత్రులి • ట్లందు రనిన
మంత్రికుల హేళిముత్తయా • మాత్యమౌళి॥

అనిన నతికుతూహలంబున లేచి కవుంగలించుకొనియనర్ఘ్య మణిభూషణాదులొసంగి భోజనంబునకు వేళమించెనని లేచి భోజనాదు లుచితరీతి నిర్వర్తించి రాత్రిమరియును వార్తలనంజెప్పినపద్యము.

ఉ॥ అద్దిరవీరముత్త(డభి)యూలిహరుండుక ఠోరశాత్రవో
ద్యద్దళవతప్రచండ కరుఁ • డాజి భయంకరుఁడబ్బ! వానితో
నద్దువిరోధమెంత బలవంతులకైనను నిన్నుఁ బంపడే
గద్దరి వైరిరాచ తల • కాయలునాలుగు గోలకొండకున్॥

అనిన విని వినూత్నరత్నమయంగు తురాసరీఫేషు షాదుషా వారొసంగె నది నీవొక్కకిరీటధారివగుట నీకిరీటంబున నుంచుమని యలంకరించి యనేక బహుమానంబు లొసంగి తిరిగియుమ్మదంబున వార్త మూర్తి యననుడివినపద్యము.

మ॥ అని నీవైరులమంత్రులిట్లనినని • న్నాద్యర్యుల న్షేల్పండితుల్
ఘనదానంబున మేఘునింశిబిఘునుం • గంధీశ్వరుంగర్ణునిం
జనులెల్లన్ వినుతింపగెల్చెనని వి • శ్వాసంబుగాఁ బల్కెరా
మునునీచేయుతపంబు గుంటుపలి శ్రీ • ముత్తప్రధానాగ్రణీ॥

అనిచెప్పిన మంత్రిబహుమానంబు లిచ్చి విచ్చేయుమనిన భట్టుమూర్తి లేచి సాగనంపలేదని భావగర్భముగజెప్పిన పద్యము.

క॥ పదివేల మాడలిచ్చిన, నిదిగొమ్మని యగ్రహార • మిచ్చినగాని
తుదపిత్రయుము చెప్పకుండిన, ముదుగు, సుమీగుంటుపల్లి • ముత్తయమంత్రీ॥

అనిన ముత్తరాజు లేచివచ్చి కేలుకేలం గీలించి తోడ కొంతసవ్వరిగె యుంచుకకాలంబుండి కాశీయాత్ర పరికరంబు తాననన్నాహాపరచి బహుమానించి తానేగెన నన్నతిరుగభట్టుమూర్తి చెప్పినపద్యము.

మ. అనఘప్రాభవ గుంటుపల్లి సచివేం • ద్రా ముత్తయామాత్య నీ
ఘనహస్తాబ్జనవీనవాసన మదం • గవ్యాప్తమైనప్పుడే
కనుగొంటిన్ జతురంతయానపదము • న్నైకొంటి మేల్వస్తువుల్
గనకస్నానములబ్బెమాకు నెలవా • కర్ణాటకక్ష్మోణికిన్॥

అనిచెప్పి సంతోషించి వెళ్లినపిదప నీమంత్రి తనయశంబు దిశలనిగుల నెసంగఁ జేయుచు సంతసంబున నుండె నిది యిరువదియొదవమంత్రి యగు గుంటుపల్లి ముత్యామాత్యునిచరిత్రము.

ఇరువదియాఱవమంత్రియగు గుంటుపల్లి నరసింగమంత్రికథ.

సీ॥ తన్నెఱుఁగు నృపతి చే • తనమేటి కృతి గాంచె, శ్రీగుంటుపల్లి నర • సింగమంత్రి॥

ఈయన సాళువనృసింహరాజను నొకమహీకాంతునిచేత మంత్రియై నిఖిలజన గేయదానవిధానంబయి యుండునెడ నారాజును నొకపండితకులుం డేతెంచి యాతనిం గాంచిన రాజదర్శనార్థంబు తోడ్కొని చన నాకవి రాజుసమక్షంబున మంత్రికే కైవారంబొనర్ప మంత్రి సైగచేసిననునీకేమాని నేసితరులకుఁ గైవారంబు సేయుననరాజాగ్రహించి యాకరుఁడ మంత్రిమాత్రుండుండట్టి నావలన నీకేమికార్యమగు ననవిని వివాహమునకై నాలుగువేలవరాలు కావలయు ననన నప్పుడాతని తోడం దెప్పించిన రాజసన్నిధ్యంబు కిచ్చినట్టుటమాని నాలుగువేలవరా లొసంగి కమిగుల సంతసించి యాసుకవి రచించిన పద్యము॥

మ॥ వరగంభీరత సింధురాజు, కళల • న్వారాశిపుత్రుండు, సుం
దరభావంబున మన్మథుండు, కరుణ • దాక్షిణ్యధర్మాత్మజుం, డౌర్యస
ద్గురువి స్రావపదానకర్ణుఁ, డఖిల • క్షోణీస్థలి న్మంత్రిశే
ఖరుఁ డీశ్రీకరగుంటుపల్లినరసిం • గామాత్యుఁ డెన్నందగున్॥

అనిన రాజు కోపంబువచ్చి నీవీ నాలుగు వేలవరాల నిప్పుడియ్యకపలను గాదన నింటికి వార్తపంప నాయనభార్య తననగలు తాకుదువయుంచి తక్షణంబ యాఘనంబగు ధనంబు పంప భూవల్లభుండు విస్మితుండై యతనింగని వినుతించి యింటికిం దెంచియా మొక్కుమొక్కియా నగల మిగుల మోదమ్ముగ నిమ్ముడిగా నిచ్చి నరసింగామాత్యునిం గాంచి చెప్పిన పద్యము.

క॥ యాచకసంరక్షణకై, భూచక్రంబునకు వేగ • పొమ్మని నిన్నా
వాచస్పతిపంపెగదా, నాచక్కని గుంటుపల్లి • నరసింగన్నా॥

అనికొనియాడి ఘనంబులగు బహుమానంబు లొసంగి నరనుఁడిఁగ నాగరికాగ్రగణ్యుం డనూనమునం బున నుండె. ఇది యిరువదియాఱవమంత్రియగు గుంటుపల్లినరసింగామాత్యుని చరిత్రము.

ఇరువదియేడవమంత్రియగు నందితిమ్మకవికథ.

సీ॥ ఘనబట్టుసుకవికి • మణికుండలము సంగి, నందితిమ్మకవీంద్రుఁ • డందెకృపుల॥

ఈకవిశిఖామణి కృష్ణదేవరాయలవారి యాస్థానంబునంగల యష్టదిగ్గజంబులలో

శ్లోకమహాకవి. ఇతఁడు కృష్ణరాయలకు పారిజాతాపహరణంబను నొకపరకు ప్రబంధంబు కృతినర్పించి యారాయలచే నగణితమణిగణసువర్ణాంబరంబులును గజతురంగాందోళికాదియానంబులు ననూనాగ్రహారంబులును మణిఖచితంబగు బంగరుతూగుటుయ్యేలయును గరుడపచ్చలచే నిర్మితంబులగు కుండలంబులును బహుమానంబునంది నిజనివాసంబునకరిగి సుఖాసీనుండై యున్న యెడ నొకపండితుండగు ముగతాటి సీతారామరాజను కవియాసంతతితిమ్మకవిదర్శనంబొనర్చి కైవారంబొనర్ప గారవించిన నయ్యా దేవర వారికై యొకకృతి నొనర్చితినని విన్నవించి వినయంబున పఠించినపద్యము.

క॥ మాకొలది జానపదులకు, నీకవనపు రీతి యబ్బు ♦ నేకూపనటత్
భేకములకు గగనధునీ శీకరముల చెమ్మనంది ♦ సింగయతిమ్మా॥

అనిపఠియించిన విని రాజొసంగిన యనర్ఘమణికుండలంబులలో నొకటియొసంగి యుచితసత్కారంబాచరించి వీడ్కొలిపి తాను మరునాఁ డుదయసమయంబున రాజాస్థానంబునకు నొకకుండలంబె ధరించనివ రాజదివీక్షించి తిమ్మకవి నీరెండవ కుండలంబేది యనియడిగిన గగనధునీయనుకవి కొసంగితినని విన్నవించిన నాభట్టు కవిం బిలిచి యాపద్యంబేదీపఠింపుమనననతఁడు చదువ విని రాజతిముదంబంది గగనధునీయనుస్థలంబున నేనొకశబ్దంబు ప్రయోగించెదనని వారియనుమతిపడసి నాకధునీయని రచించిన నాకశబ్దయమకంబునకు భట్టు సంతసిల్లి రాయలవారింగాంచి యయ్యా నాకవిత్వంబునకు మీరురచించినశబ్దంబత్యంతాలంకారంబయ్యె మీరలభినవభోజులని నుతించి తిమ్మకవియొసంగిన మణికుండలంబు రాయలకర్పించిన నదిగాంచి తిమ్మకవీంద్రుండును మీరలురచించిన శబ్దంబుచే నీకృతి మిగుల శోభించెనని తనచెవినున్న రెండవకుండలంబుం గూడ రాజున కర్పింప నారాజేంద్రుండు వారిసరసత్వంబునకు మిగుల నానందించియాకుండలంబులిరువదివేల వరాలు మూల్యంబుగలవగుటచేఁ దద్ద్రవ్యంబాకవుల కిరువురకొసంగి మరలమిగులనానందించె. తిమ్మకవీంద్రుండును మరల భట్టుకవికి సత్కారంబొనర్చి యఖండసత్కీర్తి వహించె. రాయలవారిచే వచింపబడిన శబ్దంబుతోఁ గూడ పద్యము.

క॥ మాకొలది జానపదులకు, మీకవనపు రీతియబ్బు ♦ నేకూపనటత్
భేకములకు నాకధునీ శీకరములచెమ్మనంది ♦ సింగయతిమ్మా॥

ఇదియిరువదియేడవమంత్రియగు నందితిమ్మకవి చరిత్రము.

ఇరువదియెనిమిదవమంత్రియగు కూరగాయల రామన్న కథ.

సీ॥ కవులకర్థము సంగి • ఘనకీర్తి నివహించె, రహి కూరగాయల • రామమంత్రి॥

ఈమంత్రివరుఁడు రాయలదివాణంబులో సువారము మీఁది యధికారియగుటచే నొకనాఁడు రాయలవారానతిని బిలిపించి విప్రవరులకు ననేకశాక సూపాపూపాదికంబులచే సంతర్పణము గావింపు మనిన నామంత్రి జగంబునఁగల శాకంబుల నన్నిటిని సమకూర్చి షడ్రసోపేతంబు లగు భక్ష్యభోజ్యలేహ్యచోష్యపానీయాదికంబులచే బ్రాహ్మణాగ్రగణ్యులం దనుప నా బ్రాహ్మణగణంబు లతిసంతసంబుతో కోలాహలముగా దీవింపుచు రాజసౌధనికటంబున కరిగి యిట్టిసమారాధనంబు దివాణంబులోనం గూడ నెప్పుడుం జరుగలేదని నుతింప రాయలామంత్రివర్యుం బిలిపించి నీవిట్టిసత్కీర్తి ఘటింపఁ జేసితివి నీవంటిమంత్రిసత్తముం డెందునుం గలఁడే. సన్మంత్రి గలుగుటచే రాజునకు ననూనసౌఖ్యైశ్వర్యసత్కీర్తులు ఘటిల్లుంగదా యని గారవించి యీసమారాధనంబున కెంతధనంబయ్యె నని యడుగ నొకలక్షరూప్యఖండంబు లయ్యె నన తక్షణంబ యాద్రవ్యం బొసంగి మరల నొకరూప్యఖండంబుతో ననేక బహుమానంబు లొసంగినఁ గైకొని చను నెడ వందిమాగధబృందంబులు కైవారంబు లొనర్చి తద్ద్రవ్యంబులు వారల కొసంగుచుఁ జనుతఱి నందొక వందికుఁడగు నృసింహా రామమంత్రీంద్రుం గని కైవారం బొనర్చినపద్యములు.

క॥ చేరఁబడి నశికెడువానికి, నరివరుఁ డొకత్రాణము దాత • యగు నాతనికిన్
వరహాలు చింతగింజలు, కరుణారససాధామ ! కూర • గాయలరామా॥

అని మరియుం బహువిధంబుల నుతించిన రామమంత్రీంద్రుం డాకవికి నేఁబదివేల రూప్యఖండంబు లాదిగాఁగల బహుమానంబు లాచరించి సత్కీర్తికిం బాత్రుఁడయి సుఖంబున నుండె. ఇది యిరువదియెనిమిదవ మంత్రి యగు కూరగాయల రామన్న కథ.

ఇరువదితొమ్మిదవ మంత్రియగు వాఁకిటితిమ్మన్న కథ.

సీ॥ వాఁకిటికావలి • జోకతో నొనరించి దివ్యకీర్తి వహించె • తిమ్మమంత్రి॥

ఈమంత్రికంఠీరవుండు రాయల సేనానాయకుం డితఁ డొకనాఁడు సేనాపరివృతుండై విరోధిరాజానం గెలిచి యారాజశేఖరేంద్రున [illegible] యారాజచంద్రుండు అనర్ఘ్యంబును రత్నఖచిత [illegible] బహుమానంబు లొసంగి గారవింప నామటునాఁ డుదయకాలంబున నతఁడు [illegible] కొని సింహద్వారంబున నతఁడు కొలువుదీర్చి యుండె నవ్వేళ మహారాజదర్శనా

ముగా నల్లసాని పెద్దన్న యనుమహాకవీంద్రుండును, భట్టుమూర్తి యనుకవిరాయండు
ను గూడి వీరు నలువురు సింహద్వారంబునకుం జని యచట మెచ్చందగు నమూల్యంబు
యిన పచ్చడంబు గప్పుకొని కూర్చున్న తిమ్మయామాత్యునిం గని తిమ్మమంత్రి యీ
యమూల్యమణిమయాంబరం బెవ్వరిచ్చి రెచ్చటనుండి దెప్పించితి వని యడుగ నా
మంత్రివరుండు లేచి వారల నుచితప్రకారంబుగా నాదరించి యయ్యా యిన్న కలబరిగ
సంస్థానంబు జయించి నే నేతెంచిన మెచ్చి రాజదేవేంద్రుం డొసంగె నని విన్నవిం
ప కవివరు లతివిస్మితులై చనునెడ పెద్దన యనుకవి తిమ్మమంత్రిని వీక్షించి నీ వత్యం
త లక్ష్మీకటాక్షపాత్రుండ వయితి వని పద్యపూర్వకంబుగా నొకచరణం బిట్లుపలికె.

క॥ వాకిటి కావలితిమ్మా, అనిపలికె పెద్దన్న దివాణంబులోనికిం జనిరి. పిద
ప నంది తిమ్మకవియు నిట్లు పలికె.

ప్రాకటముగ సుకవివరుల ♦ పాలిటిసొమ్మా॥ అని పలికె తిమ్మకవియుం జనిరి.
పిదప భట్టుమూర్తియు నిట్లు వచించె.

నీకిదపద్యము గొమ్మా, అని యతండును జనియె. పిదప రామలింగకవి ఇట్లువచించె

నా కీపచ్చడము చాల ♦ నయముగ నిమ్మా॥ అనిన విని యామంత్రివరుం డటు
లి నిచ్చగం బుచ్చుకొని యేగునెడ రామలింగనిం గని కడమయా ముగ్గురు కవీంద్రు లీప
చ్చడంబున మాకును భాగంబు గల దనిన వారిం గాంచి మీయభిప్రాయంబు లాప
ద్యంబున మీరలె వివరించితి రడిగిన నంత డిచ్చె నింతయకాని మీకెట్లు భాగం బిం
దుం గలదని నిరాకరించిన రాజుకడ కేగి వారలా వృత్తాంతం బెఱింగించిన నతనిం బిలి
పించి యీవస్త్రం బున్నదని వినియును కనియు నెఱుంగ వేనఖండ భూమండలాధ్య
క్షుండ నగుటం జేసి నీకొసంగితి నిది నీ వెట్లు లిచ్చితి వెన్ని జన్మంబుల కైన నిట్టివస్త్రం
బు నీకు లభ్యం బగునే యనిన నామంత్రివరుండు రాయలం గని మహారాజేంద్రా ఈ
నలువురు కవీంద్రులు నెట్టిమహారాజు నైనను లక్ష్యంబుగా వీక్షింపరు కృతులొసంగ
రని వేఱె చెప్ప నేల దేవరవారిపై పద్యంబులు రచింపమనిరి నాయందలి నిర్హేతుకకా
రుణ్యాయమానం బగు కటాక్షంబుచే ప్రార్థింపకుండ నొకపద్యంబు హృద్యంబుగా నీనలువురు
రచించిరి పద్య మెన్ని జన్మముల కెత్తినను సంపాదింప నోప నిట్టివస్త్రంబు లెన్ని
యైనను శ్రీదేవీయకటాక్షంబున లభ్యంబు లగుననిన దానిస్మేరాననుండై కృష్ణరాయ లతని
సాహసవాక్యంబుల కతిముదం బొంది అతని కనేకసత్కారంబు లొసంగి రత్నమ
యంబగు వస్త్రం బిచ్చి వేలవరాలకుం దెప్పించితి మని దాసివెల నాయుష్పూర్తి కొసంగి
యాపద్యం బేదీ నుడువు మనిన రామలింగకవి యిట్లు వచించె.

క॥ వాకిటికావలితిమ్మా; ప్రాకటముగ సుకవివరుల ♦ పాలిటిసొమ్మా

నీకిదె పద్యము గొమ్ము; నాకీపచ్చడము చాల • నయము నిమ్ము॥

అని పఠించిన రాజును తత్సభికులు విని సంతసిల్లిరి. రాజు తిమ్మనామాత్యుని మిగుల గారవించు వతని కధిక దానం బొనర్చుచు సుఖంబున నుండె. ఇది యిరువదితొమ్మిదవ మంత్రియగు వాకిటికావలి తిమ్మమంత్రి చరిత్రము.

ముప్పదవమంత్రియగు కటికి కామన్న మంత్రి కథ.

సీ॥ రిపు గెల్వ నృపుడిచ్చు • విపులార్థముల నర్థికర్పించె కటికి కా • మన్నమంత్రి॥

ఈయన రాయలవారి యాస్థానంబున నొకదండనాథుం డీమంత్రి బహుశౌర్య దానసంపత్సంపన్నుం డితని నాఁడు భట్టు సింగరాజను నొకకవి యేతెంచి రాజదర్శనంబు కలుగానియ్యరు. రిపుల నాశ్రయింప నని రాజబంధు వగుసాళువతిమ్మరాజు నాశ్రయించి రాజదర్శనం బారా జొనర్పకుండుటచే గ్రాసవాసస్సులకు జరగకుండె. దానంజేసి యతిప్రయాసంబు నొందుచు విసివి వేసారి తుదకు నిర సోత్సుకుండై యొక నాఁడు సింహద్వారంబునకుం జని యచ్చట నుండెడుసభికుల నీక్షించి తనవృత్తాంతం బంతయు నెఱింగించి తానాశ్రయించిన సాళువతిమ్మరాజును రాజునుంగూడ నపయశోదూషితులం జేసెద నన వారలెల్లరు రాజు నిమంగవఁడయ్యె. నీవృత్తాంతం బించుకేనియు నెఱుంగఁ డామహారాజు నేలకిట్లైతవు. ఇట్టిద నేమిలాభంబు గలదని యేమహాత్ముపలననైన దర్శనం బొనర్చి సత్కారం బందెదవందు కొకయుపాయంబు చెప్పెద మాకర్ణింపు మెట్లనిన కటిక కామన్న యను నొకమంత్రివరుండు గలం డాతనిపై రాయల కత్యంతానుగ్రహంబు గలుగుటచే నాతనిమాట జవదాటక నడుపుచుండు నామంత్రీంద్రుండును పరోపకారరతుండు వితరణాత్యంతదీక్షుండు గాన నీవతని నాశ్రయించుమాత్రంబున నీకార్యం బనుకూలంబు గావించు ననిన విని యామంత్రి యెచ్చట నుండునని యడిగిన వారచటికిప్పుడే తెంతు రని చెప్పుచున్న సమయంబున నాసచివావతంసం బశ్వారూఢుండై రాజద్వారంబున కేతేర నీతఁడే యమ్మహానుభావుం డని వారలెఱింగించిన కవి కైవారం బొనర్ప నీవెవ్వరవని యాతఁ డడుగ నతని వృత్తాంతంబు సాంతంబుగాఁ దెలిపిన విని నీవు శాంతంబు వహింపు మేను నీకార్యంబు సఫలంబు గావించెద నని నూరువరాలొసంగి యొకవిడిదె యేర్పఱచి యచట నుండుమని నియోగించె. అటులుండ నొకనాఁ డొకదుష్కరుండును, ముష్కరుండును, నిష్కరుణుండును నగు తురుష్కునిం జయించి రమ్మని రాయ లంపిన సేనాసమేతుండై వాని నవలీలం దునిమి జయరమాసమాకలితుండై చనుదెంచిన రాజపుంగవుం డతికృపాతరంగితాపాంగుడై గారవించి నీకేమి గావలయు నన నీకటాక్షంబున నాక

ఖిలవైభవంబులుం గలవు. నాకేమియుం గొరంత లేదు. నేనొక విన్నపం బొనర్చెద నడిగొద్ది యంటివేని యీభట్టుకవి వృత్తాంతం బిట్టిదని తనతో నున్న కవిం గాన్పించి వానికొసగఁదలంచిన బహుమానం బీతని కొసంగిన మిగుల సంతసించెద ననియె. అందుల కారాయలవారు వానిపరోపకార కారుణికత్వ దాతృత్వాదికంబుల కత్యద్భుతంబు నొంది యతని యిచ్ఛాప్రకారంబుగా కవి నాదరించి సత్కరింప నతఁడు సంతుష్టాంతరంగుఁడై రాజునకు కైవారంబొనర్చి కామన్నను భూషించి పూర్వము తన్నాశ్రయించిన సాళువతిమ్మరాజుం గని చెప్పిన పద్యము.

క॥ తనయుడ వడిగలదినముల, గని మనవలె నరుడు కటికి • కామనవలె నే
తనువులు ధనములు రాజుల, చనువులు నెన్నాళ్ళు నమ్మ • సాళువతిమ్మా॥

అని నిన్నాశ్రయించిన నీకార్యం బొనర్పవైతివి. కటికికామమంత్రి మహారాజు సత్కీర్తియు నీమానప్రాణంబులును గాపాడెఁ గాని, గానినాఁడు దిక్కుండదు నే యనిన సాళువతిమ్మరాజును బహుమానంబు లొసంగి గారవింప యథేచ్ఛం జనియె. ఈమంత్రిశేఖరుం డఖండైశ్వర్య సత్కీర్తిధురీణుండై కొమూపాలంబున నర్థుల నేలుచుండె. ఇది ముప్పదవమంత్రియగు కటికకామరాజుమంత్రి చరిత్రము.

ముప్పదియొకటవమంత్రి మోటుపల్లి శరభరాజుమంత్రి చరిత్రము.

సీ॥ కవి బుధావళి కేలి • ఘనకీర్తి వహియించె, వరమోటుపల్లిశ్రీ • శరభమంత్రి॥

ఈమంత్రి యలవేమారెడ్డివద్ద కోశాగారంబుపై నధికారి. ఇతఁడు తనయధికారంబులో నుండ నొకకవీంద్రుండు రాజదర్శనార్థంబై వచ్చుచుండి యనేకకాలం బచట నుండి రాజు వాహ్యాళి కేగుచో కైవారం బొనర్చిన నారాజు సభకుం జనుదెంచి పిలిపించెద నని సెలవిచ్చి మరల గృహంబున కేతెంచి యంతఃపురగతుండై కనినమాట మఱచిన నాకవి యాగ్రహించి దూషింపంబూనిన నీశరభమంత్రి మారాజు నీవు కోరిన ధనం బిమ్మని నాకాజ్ఞాపించి యంతఃపురంబునకుం జనియె. నీ కభీష్టధనం బొసంగ మిచ్చెద ననఁగా నాతఁడు సంతసిల్లి రాజుం గొనియాడె. రాజా వృత్తాంతం బచటివారలవలన విని వారిరువురఁ బిలిపించి మంత్రిం గొనియాడి కవిని మఱియును బహుమానించె నందున కాభట్టు మంత్రీంద్రుపైఁ జెప్పిన పద్యములు.

గీ॥ నీతిదానహీను • ని నియోగి నెవ్వరు, కరణ మనరు వాని • కరుణ మనరు
దాన మోటుపల్లి • శరభన్న నందఱు, కరణ మనిరి వాని • కరుణ మనిరి॥

ఇటుల నుతియించి కవి చనియె. మంత్రియు స్థిరకీర్తిశాలియై సకలసుఖంబుల ననుభవించె. ఇది ముప్పదియొకటవమంత్రియగు మోటుపల్లి శరభరాజుమంత్రి చరిత్రము.

ముప్పదిరెండవమంత్రి బందాపరదేశమంత్రి కథ.

సీ॥ నిరతాన్న దాతయై • నిత్యకీర్తివహించె, కాశి బందాపర • దేశమంత్రి॥

ఈమంత్రి నిరతాన్నదానదీక్షాధురంధరుండై యమరావతి సంస్థానంబులోఁ జేరిన యొక యారికరణంబై కృష్ణాతీరంబున నుండె. ఇట్లుండ నయ్యమరావతి పురాధీశ్వరుండును భూలోకదేవేంద్రవిఖ్యాతి సంపన్నుండును నగు వాసిరెడ్డి వెంకటాద్రినాయుం డనురాజు సకలధర్మాచరణతత్పరుండై తనరాజ్యంబునఁ గలవజ్రంబుల నిధివలన గలుగులాభంబుచే నఖిలైశ్వర్యంబుల ననుభవింపఁదగిన ఫలంబు లిచ్చుపుణ్యవ్రతంబు లాచరించుచు నన్నివ్రతంబులును గంగాస్నానతుల్యంబులు గావని తలంచి సకలపరివారసన్నాహసమేతుండై మహోన్నతవైభవంబుతో కాశీకాపురంబునకుం జని యొకదివ్య సౌధాంతరంబున కృతావాసుండై నిత్యంబు గజాధిరూఢుండై స్నానంబున కేగుచు మరల వచ్చుచునుండి సకలమండల భూమండలాధీశ్వరుండును బ్రహ్మ[illegible]లమండనంబును రాజాధిరాజేంద్రుఁడును నపరపరశురామావతారుండును నగుశ్రీమంతుని సందర్శింపవలయునని తత్రత్యులగు ననేకపండితవరుల కనేకవజ్రఖచితాలంకారాదులతోఁ గూ-చంబులుగా నొసంగుచు ప్రియక్షేమంబు గావింపుచుండ నొకనాఁ డరుణోదయంబున శ్రీమంతుఁడు సుదూరవిసర్జితపరిజనుండై యొక్కరుండ యొకగంగాఘట్టంబున స్నానసంధ్యాదికృత్యంబు లాచరించుకొనుచుండ నీవెంకటాద్రినాయుఁడు గజారూఢుండై స్నానంబున కరుగుచో ముందుగ చను వేత్రహస్తులు మొదలగు ననేకపరివారజనంబులు గంగాతీరంబునం డిగి శ్రీమంతుని, ధీమంతులు గారు గావున సామంతునిగా నెఱుఁగక రాజదేవేంద్రు డరుదెంచుచున్నాఁడె లెమ్ము లెమ్మని దూరసరిల్లఁ జేసిన నాశ్రీమంతుండు గంగాతీరంబు వదలి నిజపరివార సమీపంబునకుం జని యాగజారూఢుండగువాని సపరివారంబుగా కారాగారంబునం బడవేయుండని నియమించి స్వగృహంబునకుం జనిరెను. ఇటు నితనిపరివారంబున కీతనికి, నొక్కొకనికి పనువురు చొప్పున తదీయభటులు తెరలించి శృంఖలాబద్ధులం జేసి కారాగారంబునఁ బడవైవ నేమియుం జేయఁజాలక తత్రత్యులగుభటుల నమూల్యవజ్రదానంబుల లోఁబఱుచుకొని పూర్వంబు తనచే వజ్రసత్కృతులగు పండితులపాలికి వార్తలం బంపించుకొని వారివలన శ్రీమంతుని కరుణగలుగునటుల గావించుకొని విముక్తశృంఖలుండై తద్దర్శనంబునకు పరిమితపరివారంబుతోఁ జేరి నవరత్నఖచితసింహాసనాసీనుండై యనేకసమ్రాట్పండితమండలీ పరివృతుండై దేవతాసేవ్యమానుండగు విశ్వేశ్వరునిచందంబున నున్న శ్రీమంతునిం గాంచి సుదూరకృతసాష్టాంగదండప్రణాముండై లేచి తత్పాదపీఠసమీపంబున కరిగి వజ్రమయంబగు వారి

వాణంబును పంచపాత్రయుం గానుకగా సమర్పించిన నాత్రమంతుండు బందాపుర రాజమంత్రి నివసించు గ్రామసమీపంబున నుండు పల్లెలు కొన్ని పాళెగాండవారు యు పరిశంసించి కొంతతడవునకు సెలవొసంగిన మఱలజన కేతెంచి కొంతకాలంబునకు నిజ రాజధానిం జేరి వారాజ్యంబున నొకగ్రామంబున కరిణీకంబుం జేసికొనువాండొకండు కీర్తి శాలిశుగుణసేయుని నిరపేక్షంబగు కరిణీకంబు తొలంగింపంజేసిన నత్యాతిథ్యయుండు గృహస్థితంబులకు ధనభూషాంబరధాన్యాదికంబులచే నన్నదానంబు గావించుచుండ క్రమంబున నన్నియును నామావశేషంబులైన నింకేమియుం గృహంబున లేకుండు టం జేసి భుజ్యేలమ్మిన యూరనే కష్టపడనెట్టు దుస్తరంబని తలంచి యన్నపూర్ణాకారి యగు భార్యయును విశ్వేశ్వరాకారుండగు తానును నొకనాటి సాయంకాలంబున కాశికిం బోదమని తలంచుకొని యప్పుడ బయలువెడలి క్రోశమాత్రదూరంబున నొకపల్లె గాంచి నడువంజాలక యొకరచ్చసావడిం గాంచి యందు శయనించి యుండ మూడుదినంబు లనుండి యన్నంబు లేక యాకటనుండన్న పదుమండి పరదేశులు అచ్చటికి కేతెంచి వారిలో వారు బందాపురదేశమంత్రి యనుగ్రామంబిచ్చటికి క్రోశమాత్రమున నుం డు. రాత్రియామద్వయంబున కేనియు నచటికేగిన మేమన్నపానసంతుష్టు లయ్యెద మని యనుకొనుమాట లాసంపతు లాలించి యహో యిట్టి శిష్టులు గా నయ్యె నని చింతించుచుండ నాతనియిల్లాలు భర్తం గని వీరు మాయూరంగ జేరను నుపు మనమే చేరంగల శక్తిగలవారమై యున్నారము. మనగృహంబున నిత్యపూజ యొనర్చు రుబ్బుకొను గొప్పచాపతాతి రుబ్బురోలొకటి గలదు. దాని నెవ్వరికేని విక్రయించి వీరిం దృప్తులం జేసి రేపకడ లేచి పోదమనిన భర్తయు నియ్యకొని యిరు వురు గృహంబునకు వేగంబునం జని యారోలు యిరువురి చేతులం బట్టి పొర్లిం చునంతను దానిక్రింద కోటిసువర్ణంబులచే నిండింపంబడిన యొకగోళంబు గాన్పించిన నత్యంతసంతుష్టాంతరంగులై మనవాలిటి పరమేశ్వరుండిట్లొసంగె నని యనుకొనుచు నుండునంత వారలేతెంచిన వారికి సగసాన్న పానంబులం దనియించి వారి కందఱికిని సం బుబు మోయంగలన్ని యొసంగిన నంతొక కవి రచించిన పద్యము.

క॥ బృందారకలోకంబున, మందారంబుండువెలిచి ♦ మహికి తెచ్చెకా
బందాపురదేశయు నా, నందముగా నర్థికోటి ♦ కాధారంబై॥

ఇట్లు నుతించి వారలరిగిన పిమ్మట ననేక దేవాలయారామ కూప వాపీ తటాకాది ప్రతిష్ఠలం జేసి స్థిరకీర్తిపవిత్రకుండై ప్రసిద్ధి నొందె. ఇది యిరువదిరెండవ మంత్రియగు బందాపురదేశరాజ మంత్రి చరిత్రము.

సంపూర్ణము.